/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
బుధవారం
04-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 245
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

భాద్రపద మాసం, బుధవారం, తిథి : షష్ఠి తె.05.33 వరకు, నక్షత్రం: రోహిణి, సా:06.29 వరకు, వర్జ్యం: ఉ.12.21-02.02 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.41-12.28 వరకు, రాహుకాలం: మ.12.04-01.33 వరకు



## తెలంగాణ బీఆర్ఎస్ జాగీరు కాదు

### ఒక్క అవకాశమివ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

మేం శంకుస్థాపనలే కాదు.. పూర్తి కూడా చేస్తాం..
ఇదే మా వర్క్ కల్చర్ : మోదీ

కేంద్ర నిధులను బీఆర్ఎస్ సర్కార్ లూటీ చేస్తోంది : మోదీ

మనోహరాబాద్-సిద్దిపేట రైల్వేలైన్, సిద్దిపేట-సికింద్రాబాద్ రైలుకు పచ్చ జెండా : ప్రధాని

ఎన్టీపీసీ విద్యుత్ ప్రాజెక్టు జాతికి అంకితం

కేసీఆర్ ఫ్యామిలీ అవినీతి మొత్తాన్ని కక్కిస్తా : ప్రధాని మోడీ

బీజేపీకి అధికారమిచ్చి.. కుటుంబ పాలనకు స్వస్తి పలకండి..

ఎన్డీయేలో చేరేందుకు కేసీఆర్ ఆరాటపడ్డారు.. మేమే తిరస్కరించాం

కేటీఆర్‌ను సిఎం చేస్తానన్నారు..

ఇది రాజరికపు పాలన కాదని పక్కన బెట్టాం

కర్ణాటక ఎన్నికల్లో బీఆర్ఎస్ నిజ స్వరూపం బయటపడింది

ఆ అక్కసుతోనే బీజేపీపై బురద జల్లుతున్నారు

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండు ఒకటే.. : ప్రధాని మోడీ





పూర్తి వివరాలు.. 11లో



## పసుపు బోర్డు ఇవ్వగానే ఓటెయ్యొద్దు

ఎన్నికల్లో ఆగం కావొద్దు.. మనస్సుకు నచ్చినట్టు ఓటు వేయండి

అభివృద్ధి అంటేనే బిఆర్ఎస్.. కేసీఆర్

అదో మతపిచ్చి పార్టీ.. దాన్ని నమ్మొద్దు

ప్రజలకు మంత్రి కేటీఆర్ హెచ్చరిక



## 24 గంటలు కరెంటు సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరందిస్తున్నాం

మంత్రి కల్వకుంట్ల తారక రామారావు

3,722 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూంలు పంపిణీ చేసిన కేటీఆర్

పూర్తి వివరాలు.. 2లో

## దేశానికే ఆదర్శం తెలంగాణ పోలీస్



## కెనడాకు భారత్ అల్టిమేటం

ఈ నెల10లోగా దౌత్య సిబ్బందిని తగ్గించుకోవాలని డెడ్‌లైన్

భారత్-కెనడాల మధ్య వివాదంపై భారత్ కఠిన నిర్ణయం

దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవాలని కెనడాకు భారత్ హెచ్చరిక!

వివరాలు.. 11లో



## నేపాల్‌లో తీవ్ర భూకంపం

అరగంట వ్యవధిలో రెండు సార్లు కంపించిన భూమి రిక్టర్ స్కేలుపై 5.3, 6.3 తీవ్రతగా నమోదు

ఆ తర్వాత వరస ప్రకంపనలు

ఢిల్లీసహా ఉత్తరాదిలోనూ ప్రకంపనలు

భయంతో ఇళ్లలోంచి బైటికి పరుగులు తీసిన ప్రజలు

### మంచిమాట

సమయం వచ్చినప్పుడు
మనసులోని మాట
చెప్పక పోతే అది
చెప్పాలనుకున్నప్పుడు
సమయం ఉండకపోవచ్చు
కొన్నిసార్లు మనమే
ఉండకపోవచ్చు.

శుభోదయం



## నిజమైన సుదీర్ఘ స్వప్నం

### సిద్దిపేటకు రైలు రావడం గొప్ప వరం

కేసీఆర్ సీఎం కావడంతోనే నిజమైన కల

ఒకనాడు రైలు ఎన్నికల నినాదం

33శాతం వాటా కట్టినా సీఎం ఫోటో పెట్టరా?

రైలు కోసం కష్టపడ్డది మేము.. డబ్బులిచ్చింది మేము

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, అక్టోబర్ 3, (మనం ప్రతినిధి):** సిద్దిపేట ప్రజల దశాబ్దాల స్వప్నం నేడు సాకారం కావడం సంతోషంగా ఉందని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కావడం, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండడం మూలంగానే సిద్దిపేటకు రైలొచ్చిందన్నారు. మంగళవారం నాడు సిద్దిపేట రైల్వే స్టేషన్ నుండి సికింద్రాబాద్‌కు ప్రధాని మోదీ వర్చువల్ పద్ధతిలో రైలును ప్రారంభించగా మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌లతో కలిసి జెండా ఊపి రైలును ప్రారంభించారు. రైలులోనే కొండపాక వరకు ప్రయాణం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు ఒకనాడు సిద్దిపేట కలలుగన్న గోదావరి జలాలు, ప్రత్యేక జిల్లా ఏర్పాటు, రైల్వే కల సాకారమైందని, దీంతో ఎన్నికల హామీలుగానే మిగిలిన మూడు మాటలు నేడు నిజమయ్యాయన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా సిదిపేటకు రైలొస్తుందని అబద్ధాలు

..మిగతా 2లో

## నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తాం

### పసుపు బోర్డుతో నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది : ఎంపీ అర్వింద్

పసుపు రైతుల కోరిక నెరవేర్చిన మోదీకి ధన్యవాదాలు

పాలమూరు, కాళేశ్వరం జాతీయ హోదా అడిగే హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదు

ఎంపీ అర్వింద్



**నిజామాబాద్, అక్టోబర్ 3 (మనం న్యూస్):** ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ ఉన్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ అని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్

..మిగతా 2లో

## కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడుతాం



2

పసుపు బోర్డు తీసుకురావాలని గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ఆలోచించలేదు

రాబోయే రెండు నెలల్లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి

ప్రజలందరూ సాలు కేసీఆర్.. సెలవు కేసీఆర్ అనే ఆలోచనతో ఉన్నారు

కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి

## కేసీఆర్‌ను చూస్తే నిజాం గుర్తుకు వస్తుండు

పాలమూరు, ఇందూర్‌లో సభలు సక్సెస్ అయ్యాయి

మోదీ నిధుల వరదజల్లుతో కల్వకుంట్ల ఫ్యామిలీకి పిచ్చి లేస్తోంది

తెలంగాణ ప్రజలు దేశ ప్రధానిని మర్చిపోరు: బండి సంజయ్

2





02

## 21న యూకెలో బతుకమ్మ వేడుకలు

పోస్టర్‌ను ఆవిష్కరించిన కవిత

## రాష్ట్రంలో మరో మూడు మండలాలు

నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, అక్టోబర్ 3 (మనం న్యూస్):** తెలంగాణలో మరో కొత్త మూడు మండలాలు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం ప్రైమరీ నోటిఫికేషన్ జారీ చేసింది. పదిహేను రోజుల పాటు

..మిగతా 2లో

## ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ

ముసుగు తొలగింది.. నిజం తేలింది

మోదీ నోట.. చీకటి మిత్రుడి మాట

నిజం నిప్పులాంటిది ఎప్పటికైనా బయటపడక తప్పదు : రేవంత్



2

## బీసీ కులగణన చేయండి

కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ప్రకటిస్తుంది

సీఎం కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి లేఖ

**హైదరాబాద్, అక్టోబర్ 3 (మనం న్యూస్) :** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో రోజురోజుకి రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి లేఖ రాశారు. రాష్ట్రంలో బీసీల కుల గణన చేపట్టాలని లేఖలో పేర్కొన్నారు. బీసీల కుల గణన చేపట్టాలని సుదీర్ఘ కాలంగా డిమాండ్ ఉందని.. ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ప్రకటించిందని తెలిపారు. అలాగే కుల గణన కోసం బీసీ సంఘాలు చేపట్టిన నిరసన, ఉద్యమాలకు కాంగ్రెస్ అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన

..మిగతా 2లో



# దేశానికే ఆదర్శం తెలంగాణ పోలీస్

## జిల్లా పోలీస్ కార్యాలయ ప్రారంభం
## పాల్గొన్న మంత్రి కేటీఆర్, మహమూద్ అలీ

జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 3 (మనం న్యూస్): శాంతి భద్రతల సంరక్షణలో దేశానికే ఆదర్శవంతంగా తెలంగాణ పోలీసింగ్ నిలుస్తుందని, సాంకేతికతను వినియోగించుకోవడంలో, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో తెలంగాణ పోలీసులు ముందంజలో ఉన్నారని మంత్రి కేటీఆర్ అన్నారు.అదే విధంగా పోలీసు సంక్షేమ చర్యలో భాగంగా దేశానికి ఆదర్శవంతంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి కేటీఆర్ అన్నారు.మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీఆర్ , హోమ్ మంత్రి మహమూద్ అలీ, జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్ , స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో ఘనంగా ప్రారంభించారు. అందులో భాగంగా మొదట పోలీస్ వందనం స్వీకరించిన మహమూద్ అలీ అనంతరం శిలాఫలకంను ప్రారంభించి, రిబ్బన్ కట్ చేసి అత్యాధునికంగా నూతన సాంకేతికతతో నిర్మించిన నూతన జిల్లా పోలీస్ కార్యాలయం ను వేద మంత్రాల మధ్య ప్రారంభోత్సవం చేశారు. గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న ఎస్పీ ఛాంబర్ ను సందర్శించి జిల్లా ఎస్పీ శ్రీ ఎగ్గడి భాస్కర్ ను చైర్ లో కూర్చో బెట్టి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మంత్రి కేటీఆర్ మరియు హోమ్ మంత్రి మహమూద్ అలీ, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, ఎంపి వెంకటేశ నేత, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు లను పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి శాలువ, మెమెంటోతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన భద్రత వ్యవస్థను రాష్ట్రంలో నెలకొల్పడం జరుగుతుందని, తెలంగాణ పోలీసులకు ఆధునిక భవనాలు, మంచి వాహనాలు సాంకేతికతను వినియోగించుకునే విధంగా అవసరమైన అన్ని పరికరాలను అందించామని అన్నారు. రాష్ట్ర రాజధానికి 210 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతంలో సైతం ఆధునిక హంగులతో కూడిన భవనాలు ఏర్పాటు చేసుకున్నామని మంత్రి కెటిఆర్ తెలిపారు.రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడే అంశంలో మనుషులు శాశ్వతం కాదని, వ్యవస్థలు మాత్రం శాశ్వతంగా నిలిచిపోతాయని, ప్రజలకు మేలు చేసే పాలసీలను, వ్యవస్థల ఏర్పాటులో తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, జిల్లా పోలీస్ కార్యాలయ భవనం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో మల్టీ జోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్సీలు రమణ, భాను ప్రసాద్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గారు,ఎమ్మెల్యేలు విద్యాసాగర్ రావు, సంజయ్ కుమార్, రవిశంకర్, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష , ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు ఇవ్వగానే ఓటెయ్యొద్దు

జగిత్యాల, అక్టోబర్ 3 (మనం న్యూస్): పసుపు బోర్డు ఇచ్చామని మాకు ఓటు వేయాలని బీజేపోళ్లు అంటున్నారని, పొరపాటున కూడా బీజేపీకి ఓటు వేయొద్దు అని మంత్రి కేటీఆర్ సూచించారు. అది దొంగ పార్టీ. మతపిచ్చి పార్టీ. హిందూ ముస్లిం పంచాయితీలు తప్పా.. ఇంకో పథకం, పని కొచ్చే పని చేయడం లేదు. ప్రజల కోసం, పేదల కోసం ఆలోచించడం లేదంటూ మండిపడ్డారు. మతం పేరు మీద చిచ్చుపెట్టడం.. నాలుగు ఓట్లు డబ్బాల వేసుకోవడం తప్ప మోదీ ఏం చేసిండు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిండు.. ఇప్పటి వరకు 9 ఏండ్లలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. 2 కోట్ల ఉద్యోగాలని ఊదరగొట్టి అధికారంలోకి వచ్చి యువతను మోసం చేశాడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీకి, బీఆర్ఎస్‌కు సంబంధం ఉందని ఇవాళ చాలా మంది అంటున్నారు.. ఇవాళ మోదీని కేసీఆర్ విమర్శించినంతా, బండకేసికొట్టినట్టుగా ఈ దేశంలో ఏ పార్టీ వ్యక్తి అయినా మాట్లాడిండా? ఒక్కసారి ఆలోచించండి అని కేటీఆర్ సూచించారు. మోదీ ఏం చేసిండని ఆయనతో అంటకాగేందుకు. 2014లో ఎన్నికల ముందు రోజు ఆయన ఏం చెప్పిండు. జన్‌ధన్ ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తానని చెప్పిండు.. ఎవరి ఖాతాలోనైనా పడ్డాయా? అని కేటీఆర్ ప్రశ్నించారు. అందుకే బీజేపీకి ఒక్క ఓటు కూడా పడకూడదు. గుండుసున్నా పడాలి. ఆ పార్టీకి సిగ్గుశరం ఉందా? మోదీ దేవుడని బండి సంజయ్ చెబుతుండు. సిలిండర్ ధర, పెట్రోల్, నిత్యావసరాలు పెంచినందుకా మోదీ దేవుడా? అని మంత్రి ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీలపై మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు. గాంధీని పూజిస్తావా..? గాడ్సేని పూజిస్తావా..? దమ్ముంటే నిజామాబాద్‌లో చెప్పాలని ప్రధాని మోదీకి మంత్రి కేటీఆర్ సవాల్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన సభలో మంత్రి కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. జాతిపిత మహాత్మాగాంధీని చంపిన మొట్టమొదటి టెర్రరిస్టు భారతదేశంలో నాథూరామ్ గాడ్సే అనే ఒక వెధవ అని కేటీఆర్ మండిపడ్డారు. వాడిని ఆరాధించే దిక్కుమాలిన పార్టీ ఇవాళ మన దేశానికి అవసరమా? అని అడుగుతున్నాను. ఇలాంటి దుర్మార్గులతో పొత్తు పెట్టుకునే ఖర్మ మాకు లేనే లేదు. ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వ్యక్తిని, ఓటుకు నోటు దొంగను ఇవాళ పార్టీ ప్రెసిడెంట్‌గా పెట్టుకున్న నక్కజిత్తుల కాంగ్రెసోళ్లు ఎన్ని మాటలు మాట్లాడినా నమ్మొద్దు. సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి.. పట్టణాన్ని, నియోజకవర్గాన్ని బాగు చేసుకుందాం. జగిత్యాలను రాష్ట్రంలోనే ఉన్నతంగా తీర్చిదిద్దుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# 24 గంటలు కరెంటు సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ



జగిత్యాల, అక్టోబర్ 3 (మనం ప్రతినిధి): దేశవ్యాప్తంగా వ్యవసాయానికి 24 గంటలు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావు అన్నారు. మంగళవారం జగిత్యాలలోని నూతనంగా 38.4 కోట్లతో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన మంత్రి, మల్యాల మండలంలోని నూకపల్లి గ్రామంలో 280 కోట్ల వ్యయంతో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో మొదటి దశలో పట్టణంలోని 3వేల722 మంది నిరుపేద లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ సమీపంలో 4.50 కోట్లతో నిర్మించిన సమీకృత వెజ్, నాన్ వేజ్ మార్కెట్‌లను హోమ్ మినిస్టర్ మహమూద్ అలీ, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌లతో కలిసి కెటిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కెటిఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కరెంటు కష్టాలు ఎక్కువగా ఉండేవని, రైతులు పంటలను పండించడానికి ఇబ్బంది పడుతుండేవారన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు కరెంటు కష్టాలతో పాటు నీటి కష్టాలు కూడా తొలగించేందుకు వెయ్యి కోట్లు ఖర్చు పెట్టి రివర్స్ పంపింగ్ ద్వారా సాగుజలాలను అందించేందుకు కృషి చేసిన ఏకైక నాయకులు కెసిఆర్ అని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలకు తాగు నీటి సమస్యలను తొలగించడానికి మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టిన కెసిఆర్ ఇంటింటికి తాగు నీరు అందిస్తున్నారని తెలిపారు. జిల్లా ఏర్పాటు తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఇతర జిల్లాలకు వెళ్లి ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులందరూ ఒకే దగ్గర ఉండే విధంగా సమీకృత అధికారుల భవనాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదే విధంగా పోలీసు అధికారులందరిని ఒకే దగ్గర ఉండి విధంగా సమీకృత పోలీస్ అధికారుల భవనాన్ని ప్రారంభించుకున్నామని మంత్రి తెలిపారు. రైతు పడే సమస్యలు ఒక రైతు బిడ్డగా మన రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలుసని, రైతు బాధపడకుండా ఉండటానికి కెసిఆర్ ప్రతి నిత్యం కృషి చేస్తారని తెలిపారు. రైతుకు కష్టం వస్తే రైతు భీమా, రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. నాలుగు లక్షల 25 వేల మంది బీడి కార్మికులకు నెలకు 2 వేల రూపాయల పెన్షన్ అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. హోం శాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ అన్ని వర్గాలతో పాటు ముస్లిం వర్గాలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నారన్నారు. షాదీ ముబారక్, రెండు పడుక గదుల ఇండ్లు అందిస్తున్నారని తెలిపారు. మైనారిటి పిల్లలకు విద్యాభ్యాసానికి రెసిడెన్షియల్ పాఠశాలకు, కళాశాలను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి పాటుపడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, విద్యాసాగర్ రావు, సుంకే రవి శంకర్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేత, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, ఎల్.రమణ, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, ఎస్పీ ఎగ్గడి భాస్కర్, జెడ్పి చైర్‌పర్సన్ దావా వసంత, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశం గౌడ్, అదనపు కలెక్టర్లు బిఎస్.లత, దివారక, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన సుదీర్ఘ స్వప్నం

(మొదటిపేజీ తరువాయి)

చెబుతూ అధికారంలోకి వచ్చారే తప్పితే రైలు కల నిజం చేయలే దన్నారు. 2006లో సిద్దిపేటకు రైల్వే లైన్ మంజూరు అయినప్పటికీ 33 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వ వాటాగా చెల్లించాలని చెప్పినప్పటికీ ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రులు మారినా రాష్ట్ర వాటాను చెల్లించ కపోవడం మూలంగా రైలు కల కలగానే మిగిలిపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఫలితం, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు, ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రి కావడంతో రైల్వే పనులు మళ్లీ చకచకా మొదలయ్యాయన్నారు. నాడు కేంద్ర మంత్రిగా సిద్దిపేటకు రైలు కోసం అనుమతులు తీసుకువచ్చిన కేసీఆరే నేడు ముఖ్యమంత్రి హోదాలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున చెల్లించాల్సిన 33 శాతం వాటాను చెల్లించడం మూలంగానే రైల్వే పనులు శరవేగంగా జరిగాయన్నారు. సిద్దిపేట, మెదక్, కరీంనగర్‌లపై నాటి ప్రభుత్వాలు రైలు రాకుండా కక్షకట్టాయని, ఇప్పుడు చిత్తశుద్ధితో కేసీఆర్ నేతృత్వంలో రైలుకల సాకారమైతే మావల్లే రైలొచ్చిందంటూ బీజేపి వాళ్లు చెప్తుండడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా అయిన 33 శాతంలో భాగంగా 2508 ఎకరాల భూ సేకరణ కోసం రూ. 310 కోట్లు తెలంగాణ ప్రభుత్వం చెల్లించినా కూడా ప్రారంభోత్సవ సమయంలో కనీసం ముఖ్యమంత్రి ఫోటో పెట్టకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరు చూస్తుంటే సొమ్మొకడిది, సోకొకడిది అన్న చందంగా కనిపిస్తుందని, కష్టపడ్డది రాష్ట్ర ప్రభుత్వమైతే నిధులు వెచ్చించింది రాష్ట్ర ప్రభుత్వమైతే కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో, ప్రారంభోత్సవం రోజు ఆర్భాటం ఎందుకు చేసిందో అర్థం కావడం లేదన్నారు. సిద్దిపేట రైలు కోసం నాడు కష్టపడ్డది కేసీఆర్, నేడు రాష్ట్ర ప్రభుత్వ వాటాను ముఖ్యమంత్రి హోదాలో చెల్లించింది కేసీఆర్ అని, కేసీఆర్ లేకుంటే సిద్దిపేటకు రైల్వే లైనే లేదన్నారు. ఒకప్పుడు పాలించిన కాంగ్రెస్ అబద్ధాలతో మోసం చేస్తూ అడ్రస్ లేకుండా పోయిందని, ఇప్పుడు బీజేపి కూడా అదే దారిలో పయనిస్తుందన్నారు.



## నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తాం : ఎంపీ అర్వింద్

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ప్రపంచంలోనే అత్యంత ముందు చూపు ఉన్న ఏకైక ప్రధాని మోదీయే అని చెప్పారు. పసుపు రైతుల కోరిక నెరవేర్చిన మోదీకి ధన్యవాదాలు తెలిపారు. పసుపు బోర్డుతో తన పని ఇంతటితో అయిపోయిందని అనుకోవట్లేదని, తన ప్రయాణం ఇప్పుడే మొదలైందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ముసళ్ల పండగ ముందుందన్నారు. మంత్రి కేటీఆర్ దిక్కుమాలిన వ్యక్తి అని కామెంట్స్ చేశారు ఎంపీ అర్వింద్. కేటీఆర్ మత్తులో మునిగి తెలుతున్నారని ఆరోపించారు. 2017 నుండి ఇప్పటి వరకు కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ ఇంకా కేంద్రానికి ఇవ్వలేదన్నారు. పాలమూరు, కాళేశ్వరం జాతీయ హోదా అడిగే హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. ఇందూరు వేదికగా ప్రధాని మోదీ వేల కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నారని చెప్పారు. గల్ఫ్ కార్మికుల సమస్యలను బీజేపీ పార్టీనే పరిష్కరిస్తుందన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని బీజేపీ తెరిపిస్తుందన్నారు. జక్రాన్ పల్లిలో ఎయిర్ పోర్టును కేటాయిస్తే గాలికొదిలేశారని ఆరోపించారు.

## 21న యూకెలో బతుకమ్మ వేడుకలు

హైదరాబాద్, అక్టోబర్ 3 (మనం న్యూస్): భారత్ జాగృతి ఆధ్వర్యంలో ఈనెల 21న యూకేలో బతుకమ్మ వేడుకలను నిర్వహించబోతున్నట్లు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. ఈమేరకు పోస్టర్‌ను మంగళవారం వేడుకల పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. గత అనేక సంవత్సరాలుగా భారత్ జాగృతి ఆధ్వర్యంలో వివిధ దేశాల్లో బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. అందులో భాగంగా ప్రతి ఏటా భారత్ జాగృతి యూకే విభాగం ఆ దేశంలో మెగా బతుకమ్మ పేరిట వేడుకలు నిర్వహిస్తున్నది. ఈ నెల 21న నిర్వహించబోయే వేడుకలకు పెద్ద ఎత్తున తెలంగాణ వారితోపాటు, ప్రవాసీ భారతీయులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. బతుకమ్మకు అంతర్జాతీయంగా గుర్తింపు తేవడంలో విదేశాల్లో ఉన్నటువంటి భారత్ జాగృతి కార్యకర్తలు విశేషంగా కృషి చేశారని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు పండగలకు వివిధ దేశాల్లో ప్రాచుర్యం కలగడం సంతోషంగా ఉందని తెలిపారు. బతుకమ్మ వేడుకలకు హాజరయ్యే మహిళలకు ఉచితంగా చేనేత చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించిన భారత జాగృతి యూకే విభాగాన్ని కల్వకుంట్ల కవిత అభినందించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జాగృతి యూకే అధ్యక్షుడు బల్మూరి సుమన్, టీ ఎస్ ఫుడ్స్ చైర్మన్ అండ్ భారత్ జాగృతి వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ సాగర, భారత్ జాగృతి జనరల్ సెక్రెటరీ నవీన్ ఆచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ

హైదరాబాద్, అక్టోబర్ 3 (మనం న్యూస్): ప్రధాని మోదీ నోటి నుంచి చీకటి మిత్రుడి మాట బయటకొచ్చిందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. 'ముసుగు తొలగింది.. నిజం తేలింది' అని ఆయన వ్యాఖ్యానించారు. నిజామాబాద్ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ప్రధాని మోదీ చేసిన ఘాటు వ్యాఖ్యలపై రేవంత్ స్పందించారు. మోదీ– కేసీఆర్ది విడగొట్టలేని బంధమంటూ కాంగ్రెస్ చెప్పిన మాట వాస్తవమేనని తేలిందన్నారు. నిజామాబాద్ సాక్షిగా మరోసారి వారిద్దరి బంధాన్ని మోదీ బయటపెట్టారన్నారు. వారిద్దరూ చీకటి మిత్రులు. ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ అని మేం చెబుతూనే ఉన్నాం. అదే నిజమైంది. కేసీఆర్ ఎన్డీయేలో చేరాలని ప్రయత్నించింది నిజమే. వారిద్దరూ చీకటి మిత్రులేనన్నది పచ్చి నిజం. నిజం నిప్పులాంటిది ఎప్పటికైనా బయటపడక తప్పదు అని రేవంత్ అన్నారు.

## బీసీ కులగణన చేయండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లును ఆమోదించిన సమయంలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా ఈ అంశాన్ని ప్రస్తావించారని గుర్తు చేశారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు చేసినా కూడా బిహార్ రాష్ట్రంలో జేడీయూ పార్టీ కుల జనగణనను విజయవంతంగా చేపట్టిందని.. అలాగే వాటి వివరాలు కూడా విడుదల చేసిందని అన్నారు.అలాగే బీసీ కులగణనతోనే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని రేవంత్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. ఈ బీసీ కుల గణన జరిగినట్లైతే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15,16 ప్రకారం విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు కల్పించినటువంటి రిజర్వేషన్ మరింత కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ జనగణన డిమాండ్‌ను పట్టించుకోవడం లేదని.. బీసీనని చెప్పుకొని అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ కూడా బీసీల న్యాయమైన డిమాండ్?ను నెరవేర్చడం లేదని ఆరోపించారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా బీసీ సంక్షేమాన్ని గాలికొదిలేసిందని అన్నారు. బీసీలకు ఎంతో చేస్తున్నామని చెప్పుకోవడమే తప్ప చేసింది శూన్యమని.. బీసీ సంక్షేమం కోసం ప్రత్యేక పాలసీ తెస్తామన్నా మాట ఉత్త ముచ్చటగానే మిగిలిపోయిందంటూ పేర్కొన్నారు. తక్షణమే బీసీ కుల గణనతో పాటు సమగ్ర కుటుంబ సర్వే వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఇలా జరిగినప్పుడే సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో బీసీలకు న్యాయంగా దక్కాల్సిన వాటా దక్కుతుందంటూ లేఖలో రాసుకొచ్చారు రేవంత్ రెడ్డి.

# కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడుతాం

నిజామాబాద్, అక్టోబర్ 3 (మనం న్యూస్): రైతుల సంక్షేమం, మేలు కోసం కేంద్ర ప్రభుత్వం పసుపుబోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు కేంద్రమంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి. పసుపు బోర్డు తీసుకురావాలని గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ఆలోచించలేదని, పట్టించుకోలేదని అన్నారు. రైతులందరి తరపున ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. రాబోయే రెండు నెలల్లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నో పోరాటాలు, మరెన్నో త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఒక కుటుంబం పాలైందన్నారు. ప్రజలందరూ సాలు కేసీఆర్.. సెలవు కేసీఆర్ అనే ఆలోచనతో ఉన్నారని చెప్పారు కిషన్ రెడ్డి. తెలంగాణలో మోదీ నాయకత్వంలో కాషాయ జెండాఎగరాలని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని, బీఆర్ఎస్ పార్టీని, సోనియాగాంధీ కుటుంబాన్ని, కేసీఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజలు కోరుకోవడం లేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే బీజేపీ పార్టీని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. మోదీ నాయకత్వంలో గోల్కొండ కోటలో కాషాయ జెండాఎగరాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు బీజేపీపై ఎన్ని ఆరోపణలు చేసినా రాష్ట్ర ప్రజలు తమకు మద్దతుగా ఉన్నారని చెప్పారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ కు ఓట్లు వేస్తే బీఆర్ఎస్ కు సీట్లు అవుతాయన్నారు. రాష్ట్రంలో బీజేపీని ప్రత్యామ్నాయ శక్తిగా నిలుపుతుంటే... తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలందరూ బీజేపీని బలపర్చాలని, ప్రధాని మోదీ నాయకత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడుతామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవినీతి పార్టీలు, కుటుంబ పార్టీలు అని ఆరోపించారు. రెండు పార్టీలకు ప్రజలందరూ బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

# కేసీఆర్‌ను చూస్తే నిజాం గుర్తుకు వస్తుండు

నిజామాబాద్, అక్టోబర్ 3 (మనం న్యూస్): పాలమూరు, ఇందూర్‌లో బీజేపీ నిర్వహించిన బహిరంగ సభలు సక్సెస్ అయ్యాయని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రధానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. రూ.20 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారన్నారు. తెలంగాణ ప్రజలు దేశ ప్రధానిని మర్చిపోరన్నారు. మోదీ నిధుల వరదజల్లుతో కల్వకుంట్ల ఫ్యామిలీకి పిచ్చి లేస్తోందన్నారు. ట్విట్టర్ టిల్లు ఆదేశాలతో బీఆర్ఎస్ నేతలు బీజేపీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్ ది అసలు ఏ కూటమో చెప్పాలని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఎంపీ బండి సంజయ్ మాట్లాడారు. ప్రధాని మోదీ మీకు కౌంట్‌డౌన్ స్టార్ట్ చేశాడన్నారు. పొలిటికల్ కామెంట్స్ చేయాలి గానీ.. వ్యక్తి గత ఆరోపణలు చేయొద్దన్నారు. బీసీలను, దళితులను ఎందుకు సీఎం చేస్తాలేరని ప్రశ్నించారు. మోదీని విమర్శించే స్థాయి మీది కాదన్నారు. ముడతల షర్టు.. కలర్ పోయిన చెప్పులు... కేటీఆర్ వి అని కామెంట్స్ చేశారు. కర్ణాటక ఎన్నికల్లో కేసీఆర్ డబ్బులు పంచింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. కర్ణాటక ఎన్నికల్లో పంచిన డబ్బుల సంగతి ఏంటి..? అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను చూస్తే నిజాం గుర్తుకు వస్తుండన్నారు. తన ఆరోగ్యం బాగో లేదని, తన కుమారుడు (కేటీఆర్)ను సీఎం చేస్తానని చెప్పింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. తడి బట్టలతో కేసీఆర్ భాగ్యలక్ష్మి గుడికి రావాలని సవాల్ విసిరారు. కేసీఆర్ కుమారుడు కేటీఆర్ భాషా చూసి తెలంగాణ సమాజం ఛీ అంటోందన్నారు. కేసీఆర్ కుటుంబానికి ఇన్ని వేల కోట్ల ఆస్తులు ఎక్క డివని ప్రశ్నించారు. 15 రోజుల నుంచి కుమారుడు పెట్టె ఇబ్బందులు భరించలేక కేసీఆర్ బయటకు రావడం లేదన్నారు. ఫ్రస్టేషన్, డిప్రెషన్‌లోకి బీఆర్ఎస్ నేతలు వెళ్లారన్నారు. ప్రధానిపై హద్దు మీరి మాట్లా డవద్దని హెచ్చరించారు. గాంధీని తాము పూజిస్తామన్నారు. గాంధీ జయంతికి కేసీఆర్ ఎందుకు హాజరుకాలేదన్నారు. గాడ్సే జయంతికి వెళ్తారా..? కేసీఆర్ ఎవరి జయంతికి వెళ్తారో చెప్పాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అన్నారు. దూప దీప నైవేద్యం లేని దేవాల యాలకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వేములవాడ ఆలయం కోసం తాను మాట్లాడితే అధికారులను బదిలీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో మరో మూడు మండలాలు

(మొదటిపేజీ తరువాయి)

అభ్యంతరాలను స్వీకరించి.. ఆ తర్వాత తుది నోటిఫికేషన్ జారీ చేయనున్నది. కొత్త మండలాలు నిర్మల్ జిల్లాలో రెండు ఏర్పాటు చేయబోతుండగా.. వనపర్తి జిల్లాలో ఒకటి ఏర్పాటు చేయబోతున్నది. వనపర్తి జిల్లా ఏదుల మండలాన్ని ఎనిమిది గ్రామాలతో ప్రతిపాదించింది. ఇందులో చిన్నారం, చీరకపల్లి, ఏదుల, సింగాయిపల్లి, తుర్కదిన్నె, మాచుపల్లి, ముత్తిరెడ్డిపల్లి, రేకుపల్లి గ్రామాలను కలుపుతూ మండలంగా ఏర్పాటు చేయనున్నది. నిర్మల్ జిల్లాలో ప్రభుత్వం మాలెగావ్, బెల్తారోడాను మండలాలుగా ఏర్పాటు చేయనున్నది. ఈ మేరకు ప్రైమరీ నోటిఫికేషన్ జారీ చేసింది. సన్వాలి, వాయి, లింగి, సౌనా, హంపోలి(బి), మోలా, అంతర్ని, పంగ్రా, గొడ్సెర, సొనారి, నిఘ్వా, మాలేగావ్, గోదాపూర్, కుప్టి, వర్ని గ్రామాలను కలుపుతూ మాలేగావ్ మండలాన్ని ప్రతిపాదించింది. ఇక బెల్తాడోరా మండలాన్ని 12 గ్రామాలను కలుపుతూ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించింది. ఇందులో ఝరి (కే), వాజ్జరి, బోల్తారోడా, భోసి, మహాలింగి, బమిని, బండోరత్, బోస్లా, ఝరి (బుజుర్గ్), ఉమ్రి (ఖుర్ద్), బోరేగావ్ (ఖుర్ద్), బెంబెర గ్రామాలను కలుపుతూ మండలంగా ప్రతిపాదించింది.

## పిఆర్‌సి కమిటీ ఏర్పాటు పట్ల హర్షం

- పిఆర్‌టియు తొగుట మండల శాఖ అధ్యక్షులు రామచంద్రారెడ్డి



తొగుట, అక్టోబర్ 03, (మనం న్యూస్): ఎంతో కాలంగా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఎదురుచూస్తున్న పిఆర్‌సి కమిటీని ప్రభుత్వం నియమించడం హర్షనీయమని పిఆర్‌టియు తొగుట మండల శాఖ అధ్యక్షులు పి. రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్. కనకారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యంతర భృతిని కేవలం 5 శాతం ప్రకటించడం శోచనీయమని, కనీసం 15 శాతం ప్రకటిస్తారని ఉపాధ్యాయులు ఆశగా ఎదురు చూస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ 5 శాతం ఐఆర్ ప్రకటిస్తూ ఉత్తర్వులు విడుదల చేయడంతో ఉపాధ్యాయులు తీవ్ర నిరాశకు లోనయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరాలోచన చేసి 15 శాతానికి తగ్గకుండా మధ్యంతర భృతిని ప్రకటించేలా కృషి చేయాలని ఎమ్మెల్సీని, పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు తొగుట మండల పిఆర్‌టియు శాఖ తరుపున విజ్ఞప్తి చేశారు.

## 7న ఛలో ఆలంపూర్‌ను విజయవంతం చేయాలి



సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 03, (మనం న్యూస్): వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న ఆలంపూర్ నుండి హైదరాబాద్ వరకు మందకృష్ణ మాదిగ చేస్తున్న మాదిగల విశ్వరూప మహాపాదయాత్రను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జ్ మల్లిగారి యాదగిరి మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ మాదిగ కోరారు. మహాపాదయాత్ర గోడ పత్రికను సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం మొదటి నుండి ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మద్దతు తెలిపి తీరా అధికారంఓలకి వచ్చాక 9 ఏళ్లవుతున్నా బిల్లు పెట్టకపోవడం మాదిగలను మోసం చేయడమే అవుతుందన్నారు. ఇప్పటికైనా బీజేపి మాదగిలకు ఇచ్చిన మాట ప్రకారం బిల్లు పెట్టాలని, లేనిపక్షంఓ వచ్చ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జ్ మల్లిగారి యాదగిరి, ఎంఆర్‌పిఎస్‌జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ మాదిగ, మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా ఇంచార్జ్ సామ్రాట్ ప్రకాష్, ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కపల్లి రాజు, మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పెర్క పర్శరామలునాయ్, కొలిమె మల్లేష్, సుంచు రమేష్, బింగి పవన్‌క ళ్యాణ్, ఆంజనేయులు, లింగం, శంకర్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఛలో హైదరాబాద్ ధర్నాను జయప్రదం చేయాలి

- అంగన్‌వాడి యూనియన్ జిల్లా కోశాధికారి పద్మ



తొగుట, అక్టోబర్ 03, (మనం న్యూస్): అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై డిమాండ్ చేస్తూ నేడు హైదరాబాద్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని అంగన్‌వాడి యూనియన్ జిల్లా కోశాదికారి జి. పద్మ విజ్ఞప్తి చేశారు. తొగుట మండల కేంద్రంలో అంగన్‌వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మె మంగళవారం 23వ రోజుకు చేరుకోగా అంగన్‌వాడి యూనియన్ జిల్లా కోశాధికారి జి. పద్మ సమ్మెకు మద్దతు పలికి మాట్లాడారు. ఉద్యోగులనుపర్మినెంట్ చేసి కనీస వేతనాలు రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 23 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరైన పద్ధతి కాదన్నా. సరిహద్దు తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో ంగన్‌వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో అంగన్‌వాడి ఉద్యోగులకు హెల్త్‌కార్డులు మంజూరు చేసి కర్ణాటక రాష్ట్రంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినంట్ చేసి వారి న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా నేడు నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ ధర్నాను అంగన్‌వాడి ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి ఉద్యోగులు అనిత, మాధవి, వసంత, వీణ, జ్యోతి, శ్యామల, స్వప్న, కనకలక్ష్మి, కవిత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మంత్రి

- ఇండ్ల పట్టాల గురించి ప్రశ్నిస్తే ఓట్లేసిన వారినే అడగమనడం అవివేకం
- మరోమారు బిఆర్ఎస్‌కు దుబ్బాకలో భంగపాటు తప్పదు
- బీజేపి విజయం తథ్యం
- మంత్రిపై దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆగ్రహం



దుబ్బాక టౌన్, అక్టోబర్ 03, (మనం న్యూస్) :దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తుంటే మంత్రి హరీష్‌రావు అబద్ధపు మాటలతో దుబ్బాక ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడడం సరికాదని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు ఇటీవల దుబ్బాక పర్యటనలో భాగంగా రఘునందన్‌రావు దుబ్బాకకు చేసిందేమీ లేదని మాట్లాడడం సరికాదన్నారు. దుబ్బాకలో 2018లో పూర్తయిన డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇవ్వకుండా పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే గెలిచిన సంవత్సరం లోపలే పేద ప్రజలకు ఇళ్లను తానే పంపిణీ చేశానన్నారు. పంపిణీ చేసిన ఇండ్లకు ఇంత వరకు కూడా పట్టాలు అందించకపోవడం బాధాకరమని, ఇదే విషయమై డబుల్ బెడ్‌రూమ్ ప్రజలు మంత్రిని ప్రశ్నిస్తే మీరు ఎవరికి ఓట్లేసారో వారినే అడగండి అని అడగడం మంత్రి అవివేకానికి నిదర్శనమన్నారు. పదేళ్లలో జరిగిన దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. దుబ్బాక నియోజకవర్గానికి ఏమీ చేయలేనన్న మంత్రి గతంలో మంత్రి హరీష్‌రావు, సీఎం కేసీఆర్ చేయని దుబ్బాక ముస్తాబాద్ రోడ్లకు సెంట్రల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు తీసుకువచ్చి మంత్రిచేత శంకుస్థాపన చేయించింది నిజం కాదా అని ప్రశ్నించారు. పేదల పెన్నిది సోలిపేట రామలింగారెడ్డి అన గొప్పలు చెప్పిన మంత్రి ఉద్యమ కుటుంబానికి ఎందుకు టికెట్ ఇవ్వలేదని ప్రశ్నించారు. కేవలం డబ్బుల కోసమే దుబ్బాక టికెట్‌ను కొత్త ప్రభాకర్‌రెడ్డికి అమ్ముకున్నారన్నారు. సిద్దిపేట కోమటి చెరువు మీద పెట్టిన నిధులు, దుబ్బాక నియోజకవర్గంపై ఈ పదేళ్లలో కూడా పెట్టలేదని, కావాలంటే సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కూడా చర్చకు సిద్దంగా ఉన్నానన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం సిడిఎఫ్ కింద నిధులు విడుదల చేస్తే వాటిని కూడా దారిమళ్లించిన ఘనత మంత్రి హరీష్‌రావుకే దక్కుతుందన్నారు. ఈ ప్రాంత ఆత్మగౌరవాన్ని కించపరిస్తే ఊరుకునేది లేదన్నారు. ఆనాడు రామలింగారెడ్డి చేపట్టిన పనులకే కొబ్బరికాయ కొడుతున్నానని మంత్రి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. సిద్దిపేట ప్రాంతానికి మరో రింగ్ రోడ్డు వేయించుకున్న హరీష్‌రావు ఆ నిధులు కేంద్ర ప్రభుత్వ నిధులు కావా అని ప్రశ్నించారు. గతంలో రామలింగారెడ్డి హయాంలో హబ్సిపూర్ నుండి దుబ్బాక అంబేద్కర్ విగ్రహం వరకు ఫోర్ లేన్ రోడ్డు రూ.7 కోట్లతో మంజూరు చేశారని, కానీ ఇంత వరకు ఎందుకు పనులు ప్రారంభించలేదో చెప్పాలన్నారు. సిద్దిపేట ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేర్చేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం రైల్వేను మంజూరు చేసిందని, ప్రోటోకాల్ ప్రకారం తనను ఆహ్వానిస్తే తననెందుకు ఆహ్వానిస్తున్నారని మంత్రి ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే రూ. 500 కోట్లతో అభివృద్ధి చేపట్టేవారమని మంత్రి అనడం బాధాకరమని, భారత రాజ్యాంగం ప్రకారం ఏ ప్రాంతం మీద కూడా వివక్ష చూపడం సరికాదన్నారు. ఎవరెన్నిజిమ్మిక్కులు చేసినా ప్రజలెవరూ నమ్మబోరని, ఉప ఎన్నికల్లో ఎన్నో ప్రొసీడింగ్ కాపీలుక ఉల సంఘాలకు ఇచ్చారని, ఎన్ని భవనాలు నిర్మించారో ఈ ప్రాంత ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎంతమంది కలిసి వచ్చిన మరోసారి దుబ్బాకలో మరోసారి బిఆర్ఎస్ పార్టీకి భంగపాటు తప్పదని, బిజెపి జెండా ఎగురడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్‌గౌడ్, మెదక్ పార్లమెంట్ కో కన్వీనర్ చింత సంతోష్‌కుమార్, మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ దూలం వెంకట్ గౌడ్, నాయకులు మచ్చ శ్రీను, పుట్ట షాదుల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన అత్యాధునిక వైద్యం

- బాలున్ని వికలాంగుడిగా కాకుండా చేసిన శస్త్రచికిత్స
- వివరాలు వెల్లడించిన డా. మనీష్‌కుమార్ జైన్



సిద్దిపేట, అక్టోబర్ 03, (మనం న్యూస్ ప్రతినిధి): సైకిల్ ప్రమాదంలో గాయపడి చేయికి రక్త ప్రసరణను అందించే నరాలు ఒత్తిడికి గురై రక్త ప్రసరణ అందక ఇక వికలాంగత్వం తప్పదని అందరూ భావించిన సమయంలో హ్యాండ్ మైక్రో వాస్కులార్ సర్జరీ పద్ధతి ద్వారా అరుదైన శస్త్ర చికిత్స చేసి బాలుడిని వికలాంగుడు కాకుండా కాపాడగలిగామని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి హ్యాండ్ మైక్రో సర్జన్ డా. మనీష్‌కుమార్ జైన్ తెలిపారు. చిన్నగుండవెల్లి గ్రామానికి చెందిన ఉడుత రాంచరణ్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతూ ఆగస్టు 30వ తేదీన ఇంటికి వెళ్తున్న క్రమంలో సైకిల్‌పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయ. చికిత్స నిమిత్తం సిద్దిపేటలోని న్యూరో సర్జన్ శ్రీనివాస్ దగ్గరికి తీసుకువెళ్లగా బాలుడి పరిస్థితిని పరిశీలించిన వైద్యులు రక్త ప్రసరణ నిలిచిపోయిందని, ప్రత్యేకమైన సర్జరీ అవసరమని తమ వద్దకు పంపించగా వెనువెంటనే స్పందించి అవసరమైన వైద్యం చేయగా బాలుడు పూర్తి స్థాయిలో కోలుకున్నాడన్నారు. బాలుడికి ఎముక విరగడంతోపాటు రక్త ప్రసరణను అందించే నాళాన్ని పునరుద్ధరించేందుకు గానుఅత్యంత సంక్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారంనాడు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించి ఆపరేషన్ విధానాన్ని వివరించారు. చేయి విరగడం అత్యంత సహజమని, కానీ రక్తప్రసరణ ఆగిపోవడం అత్యంత అరుదుగా జరుగుతుందని, ఇలాంటి సందర్భంలో సరైన సమయానికి రక్తప్రసరణ నిలిచిపోయిందన్న విషయాన్ని గమనించి డా. సముద్రాల శ్రీనివాస్ మా వద్దకు పంపించగా రెండు గంటల పాటు తనతోపాటు ఆర్థోపెడిక్ విభాగ డాక్టర్ డా. పూర్ణచంద్ర తేజస్వితోపాటు మరికొందరు రిడక్షన్ కెవైర్ ఫిక్సేషన్, బ్రేక్స్ ఏ లాడరీ రిపేర్ పద్ధతుల ద్వారా శస్త్రచికిత్స చేయడంతో రక్త ప్రసరణ పునరుద్ధరణ అయిందన్నారు. సకాలంలో సరైన సమయంలో స్థానిక వైద్యుడు రక్తప్రసరణ అందడం లేదన్న విషయాన్ని గమనించి తమ వద్దకు రిఫర్ చేయడం మూలంగానే బాలుడికి ఆపరేషన్‌ను విజయవంతంగా చేయలిగామన్నారు. శస్త్రచికిత్స నిమిత్తం ఎంతో డబ్బు అవసరమవుతుందని, వారి పేద పరిస్థితి గమనించి బాలుడిని వికలాంగుడితత్వం నుండి కాపాడాలనే ఉద్దేశంతో వెనువెంటనే ఆపరేషన్ చేసి తక్కువ ఖర్చుతోనే వైద్యం అందించామన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి ప్రతినిధులు రాజిరెడ్డి నరేందర్, చికిత్స పొందిన బాలుడు రాంచరణ్, స్థానిక వైద్యులు సముద్రాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పథకం పేదలకు వరం

- మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి



పాపన్నపేట, అక్టోబర్ 03, (మనం న్యూస్): పేద ప్రజల కష్టాలను తెలుసుకున్న సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని ప్రారంభించారని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బాచారం గ్రామంలో నిర్మించిన 48 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం బాచారం గ్రామ సర్పంచ్ వెంకటరాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకం పేద ప్రజలకు వరం అన్నారు. బాచారం గ్రామస్తుల సంవత్సరాల కల గుండువాగు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాధ్యమైందన్నారు. బాచారం గ్రామంలో 24 మందికి రైతుబీమా, 33 మందికి దళిత బంధు ఇస్తున్నామని, గత ప్రభుత్వాల హయాంలో బాచారం గ్రామం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. బాచారం గ్రామస్తుల కోరిక మేరకు త్వరలో గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల భవన నిర్మాణం చేపడుతామని, త్వరలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు రాని వారు గృహలక్ష్మి పథకంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉద్యమ కాలంలో 14 సంవత్సరాల కాలంపాటు ఊరూరు తిరిగిన కేసీఆర్ పేద ప్రజల కష్టాలను తెలుసుకొని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు సమస్య విపరీతంగా ఉండేదని, కరెంటు కోసం రాస్తారోకోలు, ధార్నాలు, అధికారులను బంధించడం వంటివి చేసేవారని తెలంగాణ రాష్ట్రం వచ్చాక కరెంటు కష్టాలు పోయాయని, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తుల కోసం ఇల్లు వదిలి మూడు నాలుగు రోజులు గడిపే రోజులు పోయాయన్నారు. అన్ని కులాల వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ వివిధ పథకాల ద్వారా అందరికీ లబ్ధి చేకూర్చుతున్నారన్నారు. రానున్న కాలంలో మెదక్ మరింత అభివృద్ధి చెందుతుందని, గాంధీ ఆసుపత్రి తరహాలో మెదక్‌లో కొత్తగా నిర్మించే ఆసుపత్రికి 5వ తేదీన శంకుస్థాపన చేయనున్నామని, వైద్య ఆరోగ్య రంగంలో సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి పోచన్నోల్ల నాగమణి, ఏడుపాయల దేవస్థానం ఛైర్మన్ బాలా గౌడ్, ఏఎంసి ఛైర్మన్ వెంకట్‌ఎరడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి పవిత్ర దుర్గయ్య, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలు సంబరం రసాభాస

- మేమంటే మేము తెచ్చాం
- బిఆర్ఎస్, బీజేపి పార్టీల మధ్య లొల్లి
- ఒక దశలో బాహాబాహీ
- పలువురికి గాయాలు

సిద్దిపేట, అక్టోబర్ 03, (మనం న్యూస్ ప్రతినిధి) :దశాబ్దాల రైలు స్వప్నం సాకారమయ్యే సందర్భం అత్యంత ఆనందోత్సాహాల మధ్య పండుగ వాతావరణంలో జరుగుతుందనుకుంటే చివరకు కార్యక్రమం కాస్తా రసాబసగా మారింది. సిద్దిపేటకు రైలు మా ఘనత అంటే మా ఘనత అంటూ బీజేపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నినాదాలతో సిద్దిపేట రైల్వే స్టేషన్ హోరెత్తింది. కొత్తగా రైలు సిద్దిపేట నుండి సికింద్రాబాద్‌కు వెళ్తున్న అరుదైన ఘట్టాన్ని ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో నిజామాబాద్ నుండి ప్రారంభించదలచారు. ఈ కార్యక్రమంలో స్థానిక మంత్రి హరీష్‌రావు పాల్గొని జెండా ఊపి జాతికి అంకిత చేసే కార్యక్రమం కన్నుల పండుగగా జరగాల్సి ఉండేది. కానీ సిద్దిపేటకు రైలు తీసుకురావడం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి, హరీష్‌రావుతపనే కారణమంటూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముమ్మాటికీ రైలు కోసం అన్ని విధాలా సహకరించి నిధులు సమకూర్చింది బీజేపి సర్కారేనంటూ, ఇది ముమ్మాటికి మోడీ విజయమేనంటూ బీజేపి నాయకులు కార్యకర్తల నినాదాలతో రైల్వే స్టేషన్ మారుమోగిపోయింది. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, స్థానిక పోలీసులు ఇరు వర్గాలను వారించేందుకు సజావుగా కార్యక్రమాన్ని నడిపించేందుకు ఎంత ప్రయత్నించినా లాభం లేకుండా పోయింది. వర్చువల్ విధానంలో రైలు ప్రారంభించే సమయానికే పెద్ద సంఖ్యలో ఇరు పార్టీల నాయకులు జెండాలు, ఫ్లకార్డులు చేతబట్టి పోటాపోటీగా నినాదాలు చేయడంతో ఒక దశలో ఏం చేయాలో అర్థం కాక పోలీసులు నెత్తి పట్టుకున్నారు. ఈ క్రమంలో ఏసిపి సురేందర్‌రెడ్డి కల్పించుకొని ఇరు వర్గాలను శాంతింపజేసే ప్రయత్నం చేసినప్పటికీ కాసేపు సజావుగా నడిచేందుకు ఇరువురు సహకరించినప్పటికీ మరోమారు కొంతమంది కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేయడంతో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పింది. మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌లు రైలును ప్రారంభించేందుకు రాగా అప్పటికే రైల్వే స్టేషన్‌కు దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్‌రావు చేరుకోవడంతో పరిస్థితిని ముందే గమనించిన స్థానిక పోలీసులు రఘునందన్‌రావును విఐపి లాంజ్‌లోకి తీసుకెళ్లారు. రైలును ప్రారంభించేందుకు హరీష్‌రావు వస్తున్న మార్గాన్ని క్లియర్ చేసినట్టుగా రోప్ పార్టీ బృందంతో ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలను పోలీసులు ఆపినప్పటికీ, మరో మార్గం గుండా హరీష్‌రావు రావడం, రైలును ప్రారంభించడం చకచకా జరిగిపోయాయి. సిద్దిపేటకు రైలు వచ్చేందుకు అవసరమైన రాష్ట్ర వాటా 33 శాతాన్ని సుమారు రూ. 330 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుంటే రైలొచ్చేదా ఇది ముమ్మాటికీ కేసీఆర్ ఘనతే అని, ఇలాంటి సందర్భాన్ని విస్మరించి కనీసం ఫ్లెక్సీల్లో సీఎం ఫోటో కూడా వేయరా అంటూ మంత్రి హరీష్‌రావు సంబంధిత రైల్వే అధికారులపై అసహనం వ్యక్తం చేయడంతో మరోమారు రసాభస కొనసాగింది. ఈ క్రమంలోనే సీఎం కేసీఆర్‌లేని ఫ్లెక్సీ వద్దంటూ కొంతమంది కార్యకర్తలు మోదీ ఫ్లెక్సీలు చింపడంతో బీజేపి నాయకులు, కార్యకర్తలు రెచ్చిపోయారు. ఇరువురి బాహాబాహీ మధ్య కుర్చీలు, పూలకుండీలు పూర్తిగా ధ్వంసం కాగా ఓ పోలీస్ అధికారికి, ఇరు పార్టీల నాయకులకు చిన్న చిన్న గాయాలు అయ్యాయి. ఏదేమైనా అత్యంత సంబరంగా జరగాల్సిన రైలు ప్రారంభ కార్యక్రమం చివరకు రసాభసగా మారింది.

## ఫోటో వీడియో గ్రాఫర్ మండల నూతన అధ్యక్షులుగా భాస్కర్‌రెడ్డి



సిద్దిపేట, అక్టోబర్ 03, (మనం న్యూస్ ప్రతినిధి): సిద్దిపేట ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ మండల నూతన అధ్యక్షులుగా మహిమల భాస్కర్‌రెడ్డి ఎన్నికయ్యారు. మంగళవారం రోజున సిద్దిపేట జిల్లా ఫోటో భవన్‌లో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నూతన అధ్యక్షునిగా మహిమల భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అరగొండ గణేష్, క్యాషియర్‌గా లగిశెట్టి నవీన్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లకు అన్ని వేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తూ ఫోటోగ్రాఫర్ల ఎదుగుదలకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, ఫోటో గ్రాఫర్ల సంక్షేమానికి ఎల్లప్పుడూ పాటు పడుతానన్నారు.

## ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- వైస్ ఎంపిపి బాసిరెడ్డిగారి శ్రీకాంత్‌రెడ్డి



తొగుట, అక్టోబర్ 03, (మనం న్యూస్): తొగుట మండలం కాన్గల్ గ్రామంలో మల్లారెడ్డి మెడికల్ కళాశాల, నారాయణ హృదయాలయ ఆసుపత్రి యాజమాన్యం అందిస్తున్న ఉచిత వైద్య శిభిరాన్ని కాన్గల్ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపిపి బాసిరెడ్డిగారి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో అన్ని రకాల వైద్య సమస్యలు ఉన్నవారు మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రజలు వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాన్గల్ గ్రామ సర్పంచ్ ప్రేమల చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ మాచారం మల్లయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ చింతమడక శ్రీధర్, కొండల్‌రెడ్డి,తిరుపతిరెడ్డి,చింతమడకరవి,వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## భవనంపై నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



మిరుదొడ్డి, అక్టోబర్ 03, (మనం న్యూస్): కస్తూర్బా బాలికల విద్యాలయం భవనంపై అంతస్తు నుండి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మిరుదొడ్డి మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. పాఠశాల ప్రత్యేకఅధికారి తెలిపిన వివారల ప్రకారం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రక్షిత గత కొంత కాలంగా మానసిక స్థితి బాగాలేక ఇబ్బంది పడుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల రేషన్ కార్డు ఈ కేవైసి నిమిత్తం ఇంటింటికి వెళ్లి రెండు రోజుల క్రితం పాఠ శాలకు తిరిగి వచ్చింది. మంగళవారం తరగతి నిర్వహణ సమయంలో వ్యక్తిగత అవసరాల నిమిత్త హాస్టల్‌కు వెళ్లింది. వసతిగృహంలో ఎవరూలేని సమయంలోపై అంతస్తుకు వెళ్లి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇది గమనించిన సిబ్బంది 108లో చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విద్యార్థిని తల్లిదండ్రులకు చరవాణి ద్వారా సమాచారం అందించినట్లు వారు తెలిపారు.

## కోస్గిలో మంత్రి హరీష్ రావు పర్యటన షెడ్యూల్ ఖరారు



కోస్గి. అక్టోబర్, 03. (మనం న్యూస్): వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈ నెల 4న కోస్గి పట్టణంలోని పర్యటనకు సంబందించిన షెడ్యూల్ ఖరారైంది. ఉదయం 8:30 గంటలకు బస్సు డిపో పక్కన హె లి ప్యాడ్ నుండి శివాజీ చౌరస్తా వరకు బారి ర్యాలీ, 9 గంటల నుండి 10 గంటల వరకు అంబేద్కర్ భవనం,ముదిరాజ్ భవనం,యాదవ భవనం, 50 పడకల ఆసుపత్రి భవనం వివిధ అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. అనంతరం 10 గంటలకు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో క్రీడా మైదానంలో బహిరంగ సభలో పాల్గొననున్నారు.

## పలు అభివృద్ధి పనుల పరిశీలన

- బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి (రాజు పటేల్)



బషీరాబాద్, అక్టోబర్ 03, (మనం న్యూస్) : తాండూర్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా వీధి స్తంభాలు ఏర్పాటు పనులను పరిశీలించిన బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల్) తాండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆదేశానుసారంతో ఈరోజు పట్టణంలో జరుగుతున్న విధి స్తంభాల ఏర్పాటు పనులను పరిశీలించిన నర్సిరెడ్డి (రాజు పటేల్) అలాగేఎలక్ట్రికల్ సిబ్బంది వారికి తగు సూచనలను ఇవ్వడం జరిగింది.

## బషీరాబాద్ మండలంలో పలు గ్రామాల్లో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీలు



బషీరాబాద్, అక్టోబర్ 03, (మనం న్యూస్) : టిపిసిసి ఉపాధ్యక్షుడు ఎం. రమేష్ మహారాజ్ ఆదేశాల మేరకు బషీరాబాద్ మండల అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్ ఆధ్వర్యంలో బషీరాబాద్ మండలంలో మంగళవారం రోజు ఇస్మాల్పూర్, నీళ్లపల్లి, మర్పల్లి, పర్వత్ పల్లి, బాబు నాయక్ తాండ, పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు వేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, సూర్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న నాతోరా నేనున్నాను అంటూ భరోసా!

- బిఆర్ఎస్ పార్టీ నేతలతో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పలకరింపు



తాండూర్ అక్టోబర్ 03, (మనం న్యూస్) :తాండూర్ పట్టణం సాయిపూర్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బంటు మల్లప్ప నివాసానికి మంగళవారం నాడు తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిని మనస్ఫూర్తిగా స్వాగతం పలికారు.తదుపరి పలువురు పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ. మల్లన్న నీకోసం నేనున్నాను నాతోరా కలిసి పనిచేద్దామని భరోసా కల్పించారు. కాసేపు పార్టీ కోసం ముచ్చటించిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కార్యకర్తల భవిష్యత్తు ప్రణాళికపై పలు సూచనలు చేశారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు ఉంటుందని చెప్పారు, గతం గురించి మరిచిపోయి పార్టీ కోసం గెలుపు కోసం శ్రమిద్దామని మల్లన్నకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకుడు పట్లోళ్ళ నర్సింలు, శ్రీనివాస చారి తదితరులు ఉన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలన్నీ చేరువ కావాలి

- ప్రజలకు మరింత చేరువయ్యేలా కృషి చేయాలి
- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ అక్టోబర్ 03, (మనం న్యూస్) :వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,మంగళవారం వారం నాడు వికారాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన, మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్ రెడ్డి వర్గం నేతల ఇంటికి రోహిత్ రెడ్డి..!

- పార్టీ నేతలతో ముచ్చటించిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి
- మూడోసారి కెసిఆర్ సీఎం కావడానికి కలిసి పని చేద్దామని పిలుపు
- తాండూరులో ఉత్సాహంగా పైలెట్ ఆత్మీయ పలకరింపు









తాండూరు, అక్టోబర్ 03. (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా తాండూరులో మంత్రి పట్నం మహేందర్ రెడ్డి వర్గీయుల ఇంటికి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వెళ్లారు. ఇన్నాళ్ళ వర్గాలను పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేద్దామని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెలెట్ ఆత్మీయ పలకరింపు కార్యక్రమం తాండూరు పట్టణంలో చేపట్టారు.మంగళవారం తాండూరు పట్టణంలో పైలెట్ ఆత్మీయ పలకరింపు ఉత్సాహంగా కొనసాగింది. తాండూరు పట్టణంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మంత్రి మహేందర్ రెడ్డి వర్గీయులతో పలకరింపు ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల సాయిపూర్ బాల్ రెడ్డి, సీనియర్ కౌన్సిలర్ పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి, బంటు మల్లప్ప, మాజీ కౌన్సిలర్లు పరిమళ, అనురాధ, జుబేర్‌లాల, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అగ్గనూర్ జగదీశ్వర్, తంబాకు చంద్రశేఖర్, తదితర ప్రముఖులతో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆత్మీయ పలకరింపు ద్వారా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరులో మంత్రి, తాను కలిసి పార్టీ. కోసం పనిచేయడం జరుగుతుందన్నారు. ఇప్పుడు అందరం కలిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. నేతలు, కార్యకర్తలందరికీ సమన్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. కావున నేతలు, కార్యకర్తలు కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలన్నారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పు(నయూం), సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, తదితరులు ఉన్నారు.

## మండల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతా

- అధికారుల నిర్లక్ష్యం సాహితుకం కాదు కలెక్టర్ ఫిర్యాదు చేస్తా
- ఎంపీపీ బాలేశ్వర గుప్తా




యాలాల్, అక్టోబర్ 03, (మనం న్యూస్) ; మండల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ మండల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళతానని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా యాలాల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీడీవో పుష్పలీలతో కలిసి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ వీణ హాజరయ్యారు. అనంతరం ఎంపీటీసీలు, సర్పంచులు, తమ గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని సభ ద్వారా తెలిపారు. తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ వీణ మాట్లాడుతూ... సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేస్తూ ముందుకు వెళ్లినప్పుడే ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు వారి దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించినప్పుడే ప్రజలకు అధికారుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయన్నారు. అనంతరం ఎంపీపీ బాలేశ్వర గుప్త మాట్లాడుతూ... మండల అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన సమీక్ష సమావేశాలలో కొంతమంది అధికారులు పాల్గొనకపోవడం తనను ఆవేదనకు గురి చేసిందన్నారు. సమీక్షలకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లిఖితపూర్వకంగా తెలుపడం జరిగిందన్నారు. మళ్లీ కూడా కలెక్టర్ దృష్టికి అధికారుల పనితీరుపై ఫిర్యాదు చేయనున్న మన్నారు. ఎంపీటీసీలు సర్పంచులు అధికారుల దృష్టికి తెచ్చిన సమస్యలను తాను కూడా వ్రాసుకున్నానన్నారు. వాటి పరిష్కారానికి అధికారులతో చర్చించి త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ఎలక్షన్ షెడ్యూల్ వచ్చేలోపల పెండింగ్ పనులను పూర్తి చేసుకుంటే బాగుంటుందని అధికారులకు సూచించారు. ఎలక్షన్ షెడ్యూల్ వచ్చిన తర్వాత పనులను ముందుకు తీసుకు పోవడం కష్టకరంగా మారుతుందన్నారు. అనంతరం వివిధ గ్రామాల్లో నెలకొల్పిన క్రీడా ప్రాంగణాలకు సంబంధించిన క్రీడా మెటీరియల్‌ను సర్పంచులకు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మణ్ నాయక్, ఎంపీఓ యాదయ్య, ఏపీఎం ఏపీవో మండల వైద్య అధికారి, మండల పశువైద్యాధికారి, ఎంఈఓ, వివిధ శాఖలకు చెందిన అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో దేశంలోని నంబర్ వన్

- భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి



తాండూర్ అక్టోబర్ 03, (మనం న్యూస్) : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కొడంగల్ మండల పరిధిలోని రుద్రారం, పాటుమీదిపల్లి, అన్నారం, నాగారం గ్రామాలలో రూ. 7.60 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో కలిసి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు గావించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సిద్ధించక ముందు కొడంగల్ నియోజకవర్గం చాలా వెనుకబడి ఉండేదని, తెలంగాణ రాకతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు నూతన మండలాలను, తాండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసుకుని సుపరిపాలన అందించడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.రోడ్ల సౌకర్యాలు లేని తండాలలో సైతం రోడ్ల నిర్మాణాలతో పాటు మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని మంత్రి అన్నారు.ఇంకా అభివృద్ధి చెందవలసిన గ్రామాలు తండాలకు నిధులను కేటాయిస్తూ వివిధ పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులులో వోల్టేజ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న దృష్ట్యా మెరుగైన విద్యుత్తును అందించేందుకు నూతన సబ్ స్టేషన్లను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రభుత్వంపై ఎంత భారం ఉన్నప్పటికీ రైతుల సంక్షేమ కోసం రైతు బీమా, రైతు బంధు, రుణమాఫీ కార్యక్రమాలను చేపడుతూ రైతు పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు.బస్సు సౌకర్యం లేని మారుమూల గ్రామాలకు ప్రజల సౌకర్యార్థం నడిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వ్యక్తిగతంగా కూడా నా సహాయ సహకారాలు ఉంటాయని మంత్రి తెలిపారు. ప్రజల కోరిక మేరకు తాండూరు మండల కేంద్రానికి చేరే విధంగా జుంటుపల్లి రోడ్డు నిర్మాణం చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు.కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామంలో రూ. 350లక్షలు వ్యయంతో నూతన సబ్ స్టేషన్, చర్చి నిర్మాణానికి 20 లక్షలు, కబ్రస్తాన్ కాంపౌండ్ వాల్ 05 లక్షలు మైనార్టీ కమ్యూనిటీ హాల్ 15 లక్షలతో మంత్రి శంకుస్థాపన గావించారు. అదేవిధంగా 2 కోట్ల 70 కోట్ల ఖర్చుతో పాటిమీది పల్లి నుండి రుద్రారం బీటీ రోడ్డుకు 20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామ పంచాయితీ కార్యాలయం శంకుస్థాపన గావించారు. 60 లక్షలతో నాగరం నుండి రుద్రారం బీటీ రోడ్డు,అన్నారంలో 20 లక్షలలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనమును ఎంఎల్ఏ నరేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ ప్రకాష్ సర్పంచులు వెంకటలక్ష్మి, బాలామణి, ఐ. నర్సింలు, అనిత పకీరప్ప, తాండూరు ఆర్డీవో శ్రీనివాసరావు, తాహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో పాండు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పంటి నొప్పి సమస్యలు ఉంటే జాగ్రత్తలు వహించాలి

- తాండూరు చైతన్య కాలేజీలో దంత వైద్య శిబిరం
- పరీక్షలు చేసిన శ్రీసాయి డెంటల్ కాలేజీ వైద్యులు



తాండూరు, అక్టోబర్ 03, (మనం న్యూస్) : వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో మంగళవారం రోజున చైతన్య జూనియర్ కళాశాలలో కాలేజీ యజమాన్యం, మధుకర సేవా సమితి, శ్రీ సాయి డెంటల్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులు దంతాల సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని దంత వైద్యులు అన్నారు. ఈ సందర్భంగా దంత వైద్యులు 470 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. అనంతరం దంత వైద్యులు మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువ వేడి, చల్లని పదార్థాలు తీసుకోరాదని. సూచించారు. ఉదయం, రాత్రి రెండు పూటల దంతాలను శుభ్రం చేసుకోవాలన్నారు. అదేవిధంగా కళాశాల కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి, మధుకర సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ దంతాల సంరక్షణపై విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంటి నొప్పి ఇతర సమస్యలు ఉంటే దంత వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ప్రశాంత్ కుమార్, ప్రిన్సిపల్ సోమనాథ్, మధుకర సేవా సమితి సభ్యులు సుభాష్ రెడ్డి, పురుషోత్తం, బిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన చేవెళ్ల ఎంపి గడ్డం రంజిత్ రెడ్డి



వికారాబాద్ అక్టోబర్, 03, (మనం న్యూస్) :రాష్ట్ర మున్సిపాలిటీ ఐటి శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వికారాబాద్ పర్యటన నేపథ్యంలో చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్‌తో కలిసి పట్టణంలోని పలు ప్రదేశాలను పరిశీలించారు. ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎస్పి కోటిరెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలపై అఖిలపక్ష పార్టీల భారీ ర్యాలీ

- సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి



మణుగూరు, అక్టోబర్ 03, (మనం న్యూస్) : అఖిల పక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మణుగూరు సురక్ష బస్ స్టాండు నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ, నిర్వహించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందచేశారు. ప్రజా స్వామ్యాన్ని రక్షించండి, దాహార్తిని తీర్చే కడివెడు నీళ్ళు, అక్షర జ్ఞానాన్ని అందించే ప్రాథమిక పాఠశాల, ఇంటి గడప దాటి అనువైన చోటుకు వెళ్ళడానికి అనువైన రోడ్డు, అస్వస్థతకు గురైనప్పుడు కనీస చికిత్స కోసం ఒక వైద్యశాల, ప్రశాంతంగా జీవించ డానికి ఒక ఆవాసం, ఆకలిని తీర్చడానికి పుష్టికరమైన ఆహారం, శరీరాన్ని రక్షించే వస్త్రం, ప్రతిబంధకమైన పరిస్థితులలో స్త్రీ, బాల, వృద్ధులకు పరిరక్షణ లాంటివి ఈ దేశంలో ఎంతమంది సామా స్యులు పొందగలుగుతున్నారని ప్రశ్నించారు. లోక్ సత్త జయప్రకాష్ నారాయణ్ అన్నట్లుగ స్వాతంత్ర్య ఫలాలు ఈ దేశం లో 4 వర్గాల వారికే ప్రాప్తించాయని అవి, రాజకీయ నాయకులు, ప్రభుత్వోద్యోగులు, సంపన్న వర్గాలు, వీధి గుండాలు పొందగలుగుతున్నారని నాయకులు పేర్కొన్నారు. పేదలకు ప్రభుత్వ భూములలో ఇంటి స్థలాలు వెంటనే కేటాయించాలని, తెలంగాణా ఉద్యమం లో ప్రధాన భూమికను పోషించిన విలేకర్లకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. మణుగూరు పట్టణంలో ఆక్రమణలకు గురి అవుతున్న వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను రక్షించాలి, నో ట్రేస్ బోర్డులను ఏర్పాటు చేయాలి. ఉదా సర్వే నెం. 314/115 ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసు కోవాలని కోరారు. ఆటవి హక్కుల చట్టం – 2006 ప్రకారం పోడు సాగు దారులు అందరికి హక్కు పత్రాలు ఇవ్వాలని, పోడు సాగు దారుల పై పెట్టిన అన్నిరకాల కేసులను ఎత్తివేయాలని కోరారు. ప్రభుత్వ భాగసామ్య సంస్థలైన సింగరేణి, బీటీపీఎస్ లాంటి సంస్థలలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. స్థానిక గ్రామాలను గుర్తించి అట్టి గ్రామాలకు మొదటి 'ప్రాధాన్యత ఇవ్వాలని, బీటీపీఎస్ యాష్ ట్యాంకర్ల ట్రాఫిక్ నియంత్రణలు విధించాలని, సింగరేణి, బిటిపిఎస్ కంపెనీల సిఎస్ఆర్ నిధుల వినియోగం ప్రతి సంవత్సరం శ్వేతపత్రం ప్రకటించాలని కోరారు. గొత్తి కోయలకు క్యాస్ట్ సర్టిపికెట్, ఆధార్, రేషన్, ఇన్కమ్, ఓటర్ ఐడి, లాంటి గుర్తింపు కార్డులు ఇచ్చి వారి గ్రామాలకు మౌళిక సమపాయాలు కల్పించాలన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చి రైతు బంధు, రైతు భీమా వర్తింప జేసి బ్యాంకుల నుండి వ్యవసాయ రుణాలు, ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా నాయకురాలు లాయర్ విజయలక్ష్మి, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గురజాల గోపి, బీఎస్పీ పార్టీ ఇంచార్జ్ అల్లం కోటి, జిల్లా ఇన్చార్జి నల్లగట్ల రఘు బీఎస్పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కేవీ రమణ. కన్వీనర్ కరుణాకర్ ప్రచారకర్త మల్లేష్, వైయస్సార్ టిడిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్ర సోమేశ్వర్ గౌడ్ టిడిపి పార్టీ నుండి సమితి సింగారం సర్పంచ్ బచ్చల భారతి, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి మేదరమెట్ల నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ మండల నాయకులు ఉప్పనూతల నరసింహారావు, ఆదివాసి సంఘాల జేఏసీ నాయకులు వాసం రామకృష్ణ దొర మహిళా నాయకురాళ్ళు, ఆదివాసీలు ,అన్ని పార్టీల కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హతవిధి... ఇదేం చోద్యం...?

- అనర్హులకు రెండు పడకల గదులా...?
- పేట జిల్లా కేంద్రంలో విచిత్ర పరిస్థితి
- లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలకు కారణమేంటి..?
- కళ్లులేని కబోదుల్లా అధికార యంత్రాంగం
- పలు వార్డులలో ప్రజాప్రతినిధులను నిలదిస్తున్న ఆశవాహుకులు



సూర్యాపేట, అక్టోబర్ 03, మనం ప్రతినిధి: అధికారులు అవలం భిస్తున్న విధానాలు.... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు అబాసుపాలు చేసే దుస్థితి ఏర్పడుతుంది..... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల లబ్ధిదారుల ఎంపికలో సైతం కొందరు అధికారులు అవినీతికి పాల్పడుతున్న కారణంగా అనేక పథకాలు బజారున పడుతు ప్రభుత్వ ప్రతిష్టను తుంగలో తొక్కే పరిస్థితి దాపరించింది... అక్రమార్కుల చేతులలో పడి అర్హులకు కంటతడిని మిగిలిస్తు.... అగ్రహాఆవేశాలకు గురి చేస్తున్నాయి...... డబుల్ బెడ్‌రూమ్‌ల ఎంపికలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు అటు రాష్ట్ర సర్కార్‌ను, ఇటు ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజలకు నమ్మకం లేకుండా పోతుంది...... అయిన ఉన్నత అధికారులు కిక్కురమనకపోవడం దురష్టకరం..... సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఇటీవల ఉమ్మడి నల్లగొండను పర్యటించిన నేపథ్యంలో పేట జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున డబుల్ బెడ్‌రూమ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు అమిత ఉత్సాహంతో కొనసాగించిన విషయం విధితమే...... అయితే లబ్ధిదారుల ఎంపిక విషయంలో సంబంధిత రెవెన్యూ శాఖ కు చెందిన అధికారులు వ్యవహరించిన తీరు అనేక అనుమానలకు తావిస్తుంది....... ఈ పథకం కింద అబ్ధిదారుల ఎంపికలో సిబ్బంది అనుసరించిన విధానం ఎవరికి అంతుపట్టనిదిగా మారింది...... ఈ పథకం కోసం ఎంపిక చేసిన లబ్ధిదారులలో అనేక మంది అనుర్హులకు అవకాశం కల్పించడంచూసి..... పట్టణ ప్రజలు నవ్వుకుంటున్నారు...... అంతేకాకుండా సంబంధిత వార్డు కౌన్సిలర్‌లు ప్రజా ప్రతినిధులను స్థానిక ప్రజలు నిలదిస్తున్న పరిస్థితి జిల్లా కేంద్రంలో అనేక ప్రాంతాలలో కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తుండటం గమనార్హం...... విషయంలోకి వెళితే జిల్లా కేంద్రంలో కేసారం, ఇందిరమ్మకాలనీ మూడవ విడుతలో ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు గాను మూడు చోట్ల నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లు మొత్తం 804 లబ్ధిదారులను ఎంపిక చేసి ఇవ్వడం జరిగింది. ఇక్కడే అసలు కథ మొదలైంది...... తమ సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు 7002 మంది ధరఖాస్తులు చేసుకోగా వీటిలో రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి 2529 మంది అర్హులుగా గుర్తించారు. దీంతో ప్రభుత్వం నిర్మించిన 804 రెండుపడకల గదులను కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఆధ్వర్యంలో డ్రా పద్దతిలో అర్హులను ఎంపిక చేశారు..... విషయమేటింటే అధికారులు గుర్తించిన వారిలో కొందరు అనర్హులు ఉన్నట్లు తెలుస్తుంది....... దీనికి సంబంధించి ఆయా వార్డులలో స్వంత నివాసాలు ఉండికూడా ప్రభుత్వం కేటాయించిన రెండు పడకల గదులను దక్కించుకోవడంతో, ఇక్కడ క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు ఏ ప్రాతిపాధికన వారిని ఎంపిక చేశారో అర్థం కావడంలేదు.... కొంతమంది స్థానికులు మాత్రం అధికారులు తమ చేతివాటానికి పని చెప్పి వారికి నచ్చిన వారినిలబ్ధిదారుల జాబితాలో చేర్చడం జరిగిందని, ఆ ప్రాంత వాసులు దుమ్మెత్తిపోస్తున్నారు. పట్టణంలోని ఓ ప్రధాన కూడలిలో స్వంత దుకాణ షెటర్ కలిగి ఉండి ఆర్థికంగా ఉన్న వారికి అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది....... ప్రభుత్వం అసలైన నిరుపేదలకు దక్కాల్సిన డబుల్ బెడ్ రూమ్‌లను కేటాయించాలని సూచిస్తుంటే దీనికి భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్న తీరు నవ్విపోదురుగాక నాకేమి సిగ్గు అన్నచంగా తయారైంది....... గతంలో మొదటి విడుతగా ఇచ్చిన రెండు పడకల గదుల కేటాయింపులో కూడా ఇదే తరహా అనర్హులకు లబ్ధి చేకూరిందని విమర్శలు రావడంతో అప్పటి కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని వేసి పూర్తిస్థాయిలో నివేధిక తెప్పించుకున్న సందర్భంలేకపోలేదు..... దీంతో అర్హుల నిజమైన జాబితాను గుర్తించి ఇండ్లను పంపిణి చేయడం జరిగింది...... ఇప్పుడు కూడా అదే తరహా ఆరోపణలు పలు వార్డులలో జనం నుండి బహిరంగంగానే వినిపిస్తుండటంతో లబ్ధిదారుల ఎంపిక విషయంలో మరోమారు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కమిటీ వేసి నిజమైన నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించే రెండు పడకల గదులు అందేలా చూడాలని ఉన్నతాధికారులతో పాటు పాలక ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకోవాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

## తిరుమలగిరి నుండి హైదారాబాద్‌కు బస్ సర్వీస్



తిరుమలగిరి, అక్టోబర్ 03, మనం న్యూస్: మండల కేంద్రం నుండి దేవరుప్పల, నెల్లుట్ల బైపాస్ మీదుగా ఉప్పల్ వరకు తొర్రురు డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్‌ను డిపో మేనేజర్ కే ప్రమీలా మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఐ రంజిత్‌రెడ్డి, ఎసిడిలు ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్, యాదగిరి, శ్రీనివాస్, యాకూబ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గోన్నారు.

## పాపన్న విగ్రహా ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలి



తుంగతుర్తి అక్టోబర్ 03 మనం న్యూస్: మండల కేంద్రంలో ఈ నెల 5వ తేదిన సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహా ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని గౌడ సంఘం జిల్లా నాయకులు గుండగాని రాములు, తునికి సాయిలు గౌడ్‌లు కోరారు. మంగళవారం మండల పరిధిలోని వెంపటి తూర్పుగుడెం గొట్టిపర్తి గానుగుబండ గ్రామాలలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. విగ్రహా ఆవిష్కరణకు మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, జగదీష్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్, రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, జడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపిక, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, గొపగాని వెంకటనారాయణగౌడ్‌లు హజరుకానున్నట్లు తెలిపారు. ఈ విగ్రహా ఆవిష్కరణకార్యక్రమానికి గౌడ కులస్తులు, బహుజనులు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సర్పంచ్ అబ్బగాని పద్మ, యాదగిరి, లచ్చయ్య, తదితరులు పాల్గోన్నారు.

## ప్రధాని మోడీ రైతులకిచ్చిన వాగ్ధానాలు అమలు చేయాలి



హుజూర్‌నగర్, అక్టోబర్ 3, మనం న్యూస్: ప్రధాని మోడీ గతంలో తీసుకొచ్చిన నల్ల చట్టాలు రద్దు చేయాలని కోరుతూ దేశ వ్యాప్తంగా రైతులు చేసిన పోరాటాలకు దిగి వచ్చి అనేక విషయాల్లో లిఖిత పూర్వంగా నల్లచట్టాలు రద్దు చేస్తారని హామి ఇచ్చారని వాటిని వెంటనే అమలు చేయాలని కోరుతూ సీపీఎం పార్టీ అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందేలా చట్టం, రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఎంఎస్‌సీ చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతుసంఘం నాయకులు పోషనబోయిన హుస్సేన్; శీలం శ్రీను, చింతకుంట్ల వీరయ్య, జక్కుల వెంకటేశ్వర్లు, చిన్న వీరమల్లు, పంగ వెంకన్న, వల్లపుదాసు శ్రీను, నాగేశ్వర్‌రావు, ఝాన్సీలు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర దేవాలయంలో సంకటహర చతుర్థిపూజలు



హుజూర్‌నగర్, అక్టోబర్ 3, మనం న్యూస్: పట్టణంలోని శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో మంగళవారం సంకటహర చతుర్థిపూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా విఘ్నేశ్వరున్ని ప్రత్యేకంగా పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలతో, పూలమాలలతో అలంకరించి వేధపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. సంకటహర చతుర్థి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం చేశారు.ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు పశ్య శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వర్‌రావు, కోశాధికారి తండు సైదారత్నం, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రపరికరాలు

- పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్



హుజూర్‌నగర్, అక్టోబర్ 3, మనం న్యూస్: సహకార సంఘాల ద్వారా రైతులకు సబ్సిడీపై ఇస్తున్న యంత్రపరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పట్టణంలో సహకార సంఘం ద్వారా ఇఫ్‌కో కంపెనీ వారి సౌజన్యంతో మంగళ వారం రైతులకు డ్రోన్‌స్ప్రేయర్ పనితీరును రైతులతో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వ్యవసాయ సాగులో మందులు పిచికారి చేయుటకు రైతులు వ్యవసాయ కూలీలను అధికమించేందుకు డ్రోన్‌స్ప్రేయర్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో పులిచింతల నరేందర్‌రెడ్డి, ఇఫ్‌కో ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## మేరి సంఘం నూతన సంఘం ఎంపిక



తిరుమలగిరి, అక్టోబర్ 03, మనం న్యూస్: తుంగతుర్తి నియోజకవర్గంలోని 9 మండలాలకు చెందిన మేరి సంఘం అధ్యక్షులు మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి ఆ సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ అధ్యక్షుడుగా రామగిరి సోమయ్య, ఉపాధ్యక్షుడుగా రామగిరి నగేష్, కోశాధికారి కీర్తిరాజు, కార్యదర్శి కీర్తి సీతారాములు, సభ్యులుగా ఉపేందర్, తదితతరులు ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



హుజూర్‌నగర్/గరిడేపల్లి, అక్టోబర్ 3, మనం న్యూస్: మధ్యాహ్న భోజన కార్మికుల సమ్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన కార్యక్రమం మంగళవారంకు 5వ రోజుకు చేరింది. కార్మికులు ఒంటికాలుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను మాట్లాడుతూ.... గత 30సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులు చాలిచాలని వేతనాలతో నెలనెల వేతనాలు రాకున్న దుర్భర పరిస్థితులలో విధులు నిర్వహిస్తున్నారని జీవో 8ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 18వేల వేతనం, పీఎఫ్, ఈఎఫ్, పెండింగ్ బిలులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సూరమ్మ, లక్ష్మీ, నాగమణి, మంగమ్మ, సత్యవతి, విశాలంధ్రా, వరలక్ష్మీ, పద్మ, సంరాజ్యం, వెంకటమ్మ, సావిత్రి, వీరమ్మలు పాల్గొన్నారు. గరిడేపల్లిలో. మండల కేంద్రంలో మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమ్యలు పరిష్కరించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు ఎస్‌కే. యాకూబ్, కార్మికులు నాగమణి, పద్మ, విజయ, రాజ్యం, స్వరూప, నిర్మల, మాధవిలు పాల్గొన్నారు.

## రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం



జాజిరెడ్డిగూడెం, అక్టోబర 03, (మనం న్యూస్): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్రగిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ దళితబంధు, గృహలక్ష్మి, బిసి బంద్ ఇలాంటి పథకాలతో ప్రజలను మభ్యపరుస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి మహిళకు మహాలక్ష్మి స్కిం కింద రూ. 2500/- రూ. 500/- గ్యాస్ సిలిండర్, రైతు భరోసా ప్రతి ఒక్క రైతుకు రూ. 15000/- అలాగే ప్రతి కౌలు రైతుకు రూ. 12000/- రైతు బోనస్ కింద రూ. 500/-, ఇందిరమ్మ ఇండ్లు రూ. 5లక్షలతో పాటు 6గ్యారెంటీ కార్డులను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. తుంగతుర్తిలో మాదిగలకు టికెట్‌ను కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, బ్లాక్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, జాజిరెడ్డిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు మోరపాక సత్యం, ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, శ్రీనివాస్, యాదయ్య, మధు, సత్తయ్య, సోమయ్య, అమీన్, యాదగిరి, అక్కెనపల్లి నరేష్, నవీన్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో నాపై పోటీ చేసి గెలిచే దమ్ముందా



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 03, మనం న్యూస్ః సూర్యాపేట నియోజకవర్గంలో ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై కాదు దమ్ముంటే నాపై పోటి చేసి మంత్రి జగదీష్‌రెడ్డి గెలవాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో సవాలు విసిరారు. ఈ సందర్భంగా సోమవారం జరిగిన ప్రగతి నివేదన సభలో మొక్కుబడిగా కొందరికే ఇచ్చిన దళిత బంధు చెక్కులు ఇవ్వడం కాదని నియోజకవర్గంలోని అర్హులైన దళితులకు ఇవ్వాలని అన్నారు. ఎన్నికల కోసం తాత్కాలిక తాయిలాలు ఇచ్చి పెయిడ్ ఆర్టికల్స్, పెయిడ్ స్టేట్ మెంట్‌లు రాయించుకోవడం కాదని, క్షేత్రస్థాయిలో అర్హులందరికి న్యాయం చేయాలని అన్నారు. గత ఎన్నికల్లో స్వల్ప ఓట్లతో గెలిచిన మంత్రి జగదీష్‌రెడ్డికి ఈసారి డిపాజిట్ కూడా దక్కదన్నారు. స్వరాష్ట్ర సాధనలో మంత్రి పదవిని సైతం తృణపాయంగా భావించి నిరాహారదీక్ష చేపట్టిన ఎంపి వెంకట్‌రెడ్డి విమర్శించే స్థాయి మంత్రి కేటిఆర్‌కు లేదన్నారు. మచ్చలేని నాయకుడు రేవంత్‌రెడ్డి, వెంకట్‌రెడిలను విమర్శిస్తే బీఆర్ఎస్ నాయకులను గ్రామాల్లో తిరగనీయం ఖబర్దార్ అని అన్నారు. వేల కోట్లతో సూర్యాపేటను అభివృద్ధి చేసినట్లు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి చుట్టు తిరిగే నాయకులే ఆయనకు ఓట్లు వేసే పరిస్థితిలేదని ఎద్దేవా చేశారు.

## విదేశాలలో ఉద్యోగమేళా

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 03, మనం న్యూస్: ఈ నెల 6వ తేదీన జిల్లా కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పన కార్యాలయంలో యూఎస్ఎ, కెనడా, జాపాన్, ఆస్ట్రేలియా ఉద్యోగం చేయుటకు అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎస్ మాధవరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా అర్హతలు బిఎస్సీ నర్సింగ్ వయస్సు 35 సం., డిప్లొమాలోని వెలర్, మెకానికల్, ప్లేయర్, ఫ్యాబ్రికేటర్, ఎలక్ట్రీకల్, ఇన్స్ట్రుమెంటేషన్, వయస్సు 25 నుండి 40 వరకు, బిఈ, బి టెక్ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్, స్కెఫోల్డింగ్, స్ట్రక్టరల్ హెచ్‌వివిసి డిజైన్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ 48 సం., ఐటిఐ ఫిట్టర్ అసిస్టెంట్ మెషిన్ ఆపరేటర్ వయసు 30 సం. వరకు ఉండి, ఉద్యోగం చేయాలనే ఆసక్తి ఉన్నవారు 6వ తేదీ ఉదయం 10:30 గం.లకు కార్యాలయానికి రావాలని తెలిపారు.

## వట్టే జానయ్య రేణుక యాదవ్‌ని సన్మానించిన బీఎస్పీ మండల కమిటీ



నాగారం, అక్టోబర్ 03, (మనం న్యూస్): బహుజన్ సమాజ్‌పార్టీలో చేరిన వట్టె జానయ్యరేణుకయాదవ్‌ని గాంధీనగర్‌లోని ఆమె నివాసంలో నాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో బీఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు అందజే సంజీవ్ సమక్షంలో ఆమెను సన్మానించడం జరిగింది. నియోజకవర్గ నాయకులు దాసరి శ్రావణ్ మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్ పార్టీ అక్రమాలను ప్రశ్నిస్తున్న బహుజన నాయకులను వేధించడం దుర్మార్గపు చర్యన్నారు. వచ్చే ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేసే వట్టె జానయ్యరేణుకయాదవ్‌ని గెలిపిస్తామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ మండల నాయకులు ఎర్ర యాకూబ్, బోడ బాలు, దారం నాగరాజు, తీగల వంశీ, నాతి మహేష్, చుక్క సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల నిరసన



తిరుమలగిరి, ఆక్టోబర్ 03, (మనం న్యూస్)ః ప్రభుత్వం ప్రకటించిన ఐఆర్‌ను వెంటనే సవరించాలని తిరుమలగిరి మండలశాఖ యుఎస్‌పిసి ఆధ్వర్యంలో మండలంలోని వెలిశాల జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ పరిధిలోని మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జిలతో బుధవారం ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా యుఎస్పీసి నాయకులు చల్లగుండ్ల సోమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సంఘాలతో చర్చించకుండ ఏకపక్షంగా అయ్యారు ప్రకటించిందని చెప్పారు. ఉపాధ్యాయ బదిలీలలో కోర్టులో ఉన్న కేసులను వేకెట్ చేయించి ప్రమోజన్లతో కూడిన బదిలీలను చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో యుఎస్‌పిఎస్ నాయకులు జి. మల్లయ్య, వివిఎస్ చార్యులు, శ్రావణ్‌కుమార్, నగేష్, ఉపేందర్, సంతోష్, రామాంజనేయులు, ఎస్‌కె. దస్తగిరి, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో పేర్లు సరిచూసుకోండి

సూర్యాపేట అక్టోబర్ 03 మనం ప్రతినిధిః ఓటరు కార్డులో తమ పేర్లు, ఇతర అంశాలలో తప్పులు ఉంటే సరిచూసుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు. మంగళవారం ఐడిఓసిలో చెక్ యువర్ ఓట్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జిల్లాలోని అన్ని తహసిల్దార్, ఆర్డీఓ కార్యాలయాలలో చెక్ యువర్ ఓట్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో ఓటర్ తమ పేర్లు ఉన్నాయో లేవో సరిచూసుకోవాలని, పేర్లు లేకపోతే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు.

## అనాధ విద్యార్థికి 10వేల ఆర్థిక సహాయం




మంచిర్యాల, అక్టోబర్ 03, (మనం న్యూస్): మంచిర్యాల గర్మిల్ల శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోచదువుతున్న 4వ తరగతి చదువుతున్న అనాధ విద్యార్థి చిరంజీవి సూరజ్ బాబుకు రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ చందూరి మహేందర్ మరియు శిశు మందిర్ పాఠశాల కార్యదర్శి 10వేల రూపాయల చెక్కును ,శ్రీమతి ఆధారపు దీపా పుట్టినరోజు సందర్భంగా అందజేశారు. మంగళవారం పాఠశాలలో ఈ ఆర్థిక సహాయాన్ని పాఠశాల గౌరవాధ్యక్షులు డాక్టర్ విష్ణువర్ధన్ రావు విద్యార్థికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు ఇతర ఆచార్యులు పాల్గొని వారికి ధన్యవాదాలు తెలిపారు.

## కార్మికుల జీతాల జోలికి వస్తే ఊరుకునేది లేదు

- ఎచ్ ,ఎం.ఎస్. రాష్ట అధ్యక్షులు రియాజ్ హైమద్



మంచిర్యాల, అక్టోబర్ 3, (మనం న్యూస్): కార్మికులు కొత్త జీతాలు ఆపమని చెప్పడం అధికారులకు సరి అయినది కాదని ఎచ్, ఎం.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ హైమద్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడతూ అధికారులు ఎన్నో రాయితీలు తీసుకునా, ఎక్కువ జీతాలు తీసుకుంటున్న, ఇన్కమ్ టాక్స్ రిఎంబర్స్ మెంట్ తీసు కుంటున్న తాము ఎన్నడూ వారిని అడ్డుకోలేదని అన్నారు.కానీ కార్మికుల జీతాల జోలికి వస్తే ఊరుకునేది లేదని అన్నారు .తక్షణమే వారు జబల్ పూర్‌లో పెట్టిన కేసును విత్‌డ్రా చేసుకోవాలని,కార్మికుల జీతాల జోలికి రావద్దని ఆయన డిమాండ్ చేశారు.సింగరేణి యాజమాన్యం కూడా అక్కడి పరిస్థితులను అడ్డం పెట్టుకుని ఆపే ప్రయతనం చేస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కార్మిక వర్గంతిరుగుబాటు చేస్తే ఒక్క బొగ్గు పెళ్ళ కూడా బయటికి రాదని గుర్తుపెట్టుకోవాలన్నారు. సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక సింగరేణి కార్మికులకు అండగా ఎప్పడు ఉంటుందని, ఇలాంటి ఎన్ని సమస్యలు వచ్చిన కార్మికుల ప్రయోజానాల కోసం, వారి హాక్కుల కోసం పోరాటాలు చేస్తుందని అయన తెలిపారు.

## నేతాజీ సేవా రత్న పురస్కార్ అందుకున్న మోతే రాజలింగు



రామకృష్ణాపూర్, అక్టోబర్ 3, (మనం న్యూస్): నేతాజీ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో చేపట్టిన నేతాజీ సేవా రత్న పురస్కార్ కు అడ్వకేట్ రాజలింగు మోతె ఎంపికయ్యారు.సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాను చేపడుతున్న వివిధ సామాజిక కార్యక్రమాలకుగాను ఈ పురస్కారానికి ఎంపిక అయినట్లు ఆయన తెలిపారు. మంగళవారం రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన వివిధ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు రాజలింగును అభినందించారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని రాజలింగు అన్నారు.నేతాజీ వరల్ రికారడ్స్ వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో యువ సబర్మతి ఆర్గనైజేషన్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్,ఆల్ ఇండియా దళిత్ రైట్స్ ఫెడరేషన్ చెన్నూర్ నియోజక వర్గ అధ్యక్షులు తుంగ వెంకటేష్,టిఆర్ఎస్ యువ నాయకులు కలవల సతీష్ కుమార్,తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి పాల్గొన్నారు.

## మంత్రి గంగుల ఇంటి ముందు ఆశా కార్యకర్తల ధర్నా



కరీంనగర్, అక్టోబర్ 3, (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించ డంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నిరసిస్తూ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పౌరసరఫరాలు, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఇంటి ముందు మంగళవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఆశాలు హాజరవడంతో మంత్రి నివాసం వద్ద ఉద్రిక్తతకు దారి తీసింది. మంత్రి నివాసంలో ఉన్న సమయంలోనే ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి గేటు ముందు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు.

# సింగరేణిలో కానరాని ఎన్నికల హడావుడి

- భారీగా తగ్గిన కార్మికుల సంఖ్య
- సింగరేణి యాజమాన్యం అభ్యర్థన

ఎవరికి లాభం...? ఎవరికి నష్టం...?



మంచిర్యాల, అక్టోబర్ 3, (మనం న్యూస్): కార్మిక క్షేత్రం ఉమ్మడి నాలుగు జిల్లాలైన ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలోని 11 ఏరియాలకు కలిపి సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసినప్పటికీ ఎన్నికల సమయంలో ఉండాల్సిన హడావుడి, హంగామా మచ్చుకైన కనిపించడం లేదు. సింగరేణిలో ఎన్నికలంటేనే మినీ అసెంబ్లీ ఎన్నికలను గుర్తు చేస్తాయి. ఈ ప్రాంతాల్లో జనరల్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే వివిధ పార్టీల తలరాతలను తలకిందులు చేసే శక్తి సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల చేతుల్లో ఉన్నది అనేది అక్షర సత్యం. మరి అలాంటి గుర్తింపు సంఘం ఎన్నికలు గత ఎన్నికలకు భిన్నంగా మారిపోయాయి. ఎన్నికల వైపు ఎఐటియుసి, బిఎంఎస్ సంఘాలు నిలబడగా, మిగిలిన సంఘాలు ఆ ఎన్నికలు ఎందుకులే అంటూ తేలికగా తీసుకుంటున్నాయి. గత నెల 28న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటికీ మంగళవారం వరకు కూడా అదే పంథాను కొనసాగించడం విశేషం. ఎలాగూ సింగరేణి యాజమాన్యం ప్రస్తుతమున్న గుర్తింపు సంఘంతో సమానంగా సమానా హోదా ఇచ్చింది, ఎన్నికలు జరిగితే తమకు ఒరిగేదేముంది, ఎన్నికలు అవసరమే లేదని కొన్ని సంఘాల నాయకులు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు. సమానా హోదాతో కార్మికుల దగ్గర భయం భయం గా కాకుండా అధికారికంగా చందాలు వసూలు చేసుకోవచ్చు.. కార్మికుల ప్రతి అంశం, ప్రతి సమస్యపై యాజమాన్యంతో చర్చించవచ్చని, అలాంటపుడు ఎన్నికలు దండగ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

### గణ నీయంగా తగ్గిన కార్మికుల సంఖ్య

ఎన్నికల షెడ్యూల్ ప్రకారం గత నెల సెప్టెంబర్ 30న కార్మికుల ఓటర్ లిస్టులు అన్ని సంఘాలకు ఇవ్వవలసి ఉన్నా యాజమాన్యం ఇవ్వలేదు. ఇక మిగిలింది అక్టోబర్ 6, 7 తేదీలలో అసలైన నామినేషన్స్‌ల పర్వం ఉంది. మరి ఎన్ని సంఘాలు నామినేషన్స్ వేస్తాయో..? ఎన్ని ఎన్నికలకు దూరంగా ఉంటాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా సింగరేణి సంస్థలో కార్మిక ఓటర్ల సంఖ్య గతంతో పోలిస్తే భారీగా తగ్గింది. 1998లో జరిగిన తొలి సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో లక్షా ఎనిమిది వేల 212 ఓటర్లు ఉండగా, 2001 లో రెండవసారి ఎన్నికల్లో 1,03,904, మూడవసారి 2003 మే నెల ఎన్నికల్లో 93,470 మంది, నాలుగవ సారి 2007, మే నెలలో జరిగిన ఎన్నికల్లో 75వేల376, 2012 జూన్‌లో ఐదవ సారి జరిగిన ఎన్నికల్లో 63వేల827 మంది ఓటర్లు మాత్రమే పాల్గొన్నారు. అదేవిధంగా ఆరవసారి 2017 అక్టోబర్‌లో నిర్వహించిన ఎన్నికల సందర్భంగా 52వేల217 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సారి జరుగనున్న ఎన్నికల సందర్భంగా కార్మిక ఓటర్ల సంఖ్య 39వేల6వందలకే పరిమితమైంది.

### చిత్ర ,విచిత్ర పరిస్థితులను కార్మికులు గమనిస్తున్నారు

అయితే సింగరేణిలో ఏర్పడిన ఎన్నడు లేని చిత్ర, విచిత్ర పరిస్థితులను కార్మికులు గమనిస్తున్నారనే విషయాన్ని మర్చిపోకూడదు. ఎక్కువగా యువకార్మికులు సంస్థలో ఇటీవల కారుణ్య నియామకంతో ఎక్కువ మంది పెరిగారు. పెద్ద పెద్ద చదువులు చదివినవారు, ఆలోచన శక్తి ఉన్న యువ కార్మికులు ప్రతి అంశంపై ఫోకస్ పెట్టారన్నది నూటికి నూరు పాళ్ళు నిజం. బదిలీ వర్కర్, బదిలీ ఫిల్లర్ గా కంపెనీలో నియామకమైన తర్వాత 190 అండర్ గ్రౌండ్, 240 సర్ఫేస్‌లో మస్టర్లు పూర్తి చేయగానే జనరల్ మజ్దూర్‌గా ప్రమోషన్‌లు పొందుతున్నారు. మిగిలిన ఇంటర్నల్‌లో ఏర్పడే ఖాళీల పోస్టులకు అర్హులై టింబరింగ్, కోల్ కట్టర్, ట్రామర్, హాలర్, ఫ్యాన్ ఆపరేటర్, సర్వే తదితర అంతర్గత పోస్టుల్లో ప్రమోషన్లు పొందుతున్నారు. గత 10 నుంచి 15 ఏళ్ల కిందటి పరిస్థితి ఇప్పటి పరిస్థితులకు భిన్నంగా ఉండేవి. బదిలీ వర్కర్, బదిలీ ఫిల్లెర్ గా నియామకం అయిన వారికి అంతర్గత పోస్టుల్లో ప్రమోషన్‌లు రావాలంటే 15 నుంచి 30 ఏళ్ళు పట్టేది. కొందరికైతే కాదు చాలా మందికి కేవలం కోల్ ఫిల్లర్ వరకు మాత్రమే వచ్చి వేల సంఖ్యలో రిటైర్డ్ అయినవారున్నారు. మరి వీరు ఎన్నికలు జరిగితే ఎవరి వైపు అనేది చెప్పడం కష్టం.

### కోర్ట్ ద్వారా సింగరేణి యాజమాన్యం అభ్యర్థన.???

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు కార్మిక క్షేత్రంలో ఎత్తులు, పై ఎత్తులుగా మారుతున్న అంశంగా మారింది. ఒకవైపు సింగరేణిలో ఉన్న మెజారిటీ సంఘాలు పోటీకి నై అంటున్నాయి. మరోవైపు గుర్తింపు సంఘం ఎన్నికలపై ఫుల్ బెంచ్‌లో కోర్ట్ ద్వారా సింగరేణి యాజమాన్యం వెళ్లనున్నట్లు తెలుస్తోంది. మెజారిటీ సంఘాలు పోటీకి నై అని దూరంగా ఉంటున్న వ్యవహారం, రాబోయే జనరల్ ఎన్నికల అంశం, భద్రతా ఏర్పాట్లు, ఇలా పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే సంఘాలకు ఓటర్ లిస్టులు గత నెలలోనే ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు అందించకపోవడం అందుకు సాక్ష్యంగా చెప్పాలి. ఓటర్ లిస్టులు ఇవ్వకపోవడం పెద్ద విషయం కాకపోయినా, పోటీకి సై అంటున్న సంఘాలు ఈనెల అక్టోబర్ 6, 7 తేదీల్లో నామినేషన్లు వేసి ఎన్నికల సమరంలోకి అడుగుపెడితే ఏర్పడే పరిస్థితి ఏమిటన్నది ట్విస్ట్ గా మారింది. ఏది ఎలా ఉన్నా సింగరేణిలో అసలు ఎన్నికలు జరుగుతాయా, లేదా అనేదే ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులకు 20శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి

- 370 జీవోతో ఉద్యోగులకు అన్యాయం
- ఓపిఎస్ పునరుద్ధరణలో మీనమేషాలు
- ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



కరీంనగర్ కలెక్టరేట్, అక్టోబర్ 3, (మనం న్యూస్): ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 20 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని సీనియర్ కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గులాబీ నేతలు తమ పార్టీ పేరునే కాకుండా, ఉద్యమ ఆకాంక్షలను విస్మరించారని ఆరోపించారు. ఏ ఆకాంక్షలు, లక్ష్యాల కోసం తెలంగాణ సాధించుకున్నామో, వాటన్నింటినీ నిర్వీర్యం చేశారని విమర్శించారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతన సవరణ కోసం కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం, ఆ కమిటీ నివేదిక వచ్చేంత వరకు ఐదు శాతం రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతన సవరణ కోసం కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం, ఆ కమిటీ నివేదిక వచ్చేంత వరకు ఐదు శాతం మధ్యంతర భృతి ప్రకటించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2008లో 22 శాతం, 2013లో 27శాతం మధ్యంతర భృతి ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపుధోరణి అవలంభిస్తోందని విమర్శించారు.

## ప్రజా సంక్షేమం కోసం అంకిత భావంతో పని చేస్తున్నాం




- మంత్రి కెటిఆర్

సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 3, (మనం న్యూస్): కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తోందని ఐటి, పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు తెలిపారు. ఈ నేపథ్యంలోనే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించి ఆదుకుంటోందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంగళవారం డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలే కేంద్ర బిందువుగా , ప్రజా సమస్యల పరిష్కారమే ఇతివృత్తంగా తెలంగాణలో పాలన సాగుతోందన్నారు. రాష్ట్రంలోనే గుడిసె లేని నియోజవర్గంగా సిరిసిల్లను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నిలువ నీడ లేని వారందరికీ డబుల్ బెడ్ రూంలు అందిస్తామని ఆయన హామీనిచ్చారు. సిరిసిల్ల పట్టణంలో 2,800 మంది డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించేందుక అర్హులుగా తేల్చినట్లు, వీరిలో 1260 మందికి మండేపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను ఇప్పటికే కేటాయించామని తెలిపారు. మరో 577 మంది లబ్ధిదారులకు పెద్దూరు, రగుడు లలో డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించి పట్టాలను అందజేస్తామని కెటిఆర్ చెప్పారు. ప్రతి పథకం ఫలాలు చివరి గడపకూ పారదర్శకంగా చేరేందుకు అకింత భావంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ ప్రజలకు కల్పతరువు ప్యాకేజీ-9తో ఇప్పటికే మల్కపేట రిజర్వాయర్ పూర్తి చేశామని గుర్తు చేశారు.



సమైక్య రాష్ట్రంలో, స్వరాష్ట్రంలో సిరిసిల్ల ఎట్లుందో, ఎంత తెలివైందో తీరిగ్గా ఆలోచించాలని ప్రజలకు సూచించారు. సాగు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం రంగాలలో వచ్చిన సానుకూల మార్పులు అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే బాల్క సుమన్, జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి చలిమెడ లక్ష్మి నరసింహరావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాల శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో విగ్రహాల ఆపహరణ

జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 03, (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామంలో శ్రీవేణుగోపాల స్వామి దేవాలయంలో విగ్రహాలను దొంగలు ఎత్తుకెళ్లారని ఆలయ అర్చకులు దరూరి జగన్నాదాచార్యులు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయంలో ఉన్న పాత గరుడ వాహనం అంజనేయవిహారం, నాగశేషవాహరలను దొంగలు తీసుకెళ్లారని ఆయన తెలిపారు. గ్రామస్తులు, ఆలయ అర్చకుడు అర్వపల్లి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు.

## నేడు అర్వపల్లిలో సర్వసభ్య సమావేశం



జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 03, (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు (బుధవారం) సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జాజిరెడ్డిగూడెం ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్ అన్నారు. అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలులు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని సూచించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత





జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 03, (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు మద్రి వీరస్వామి ఆకాల మరణం చెందారు. వారి కుటుంబాన్ని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జి కడియం రామచంద్రయ్య పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. నివాళులర్పించిన వారిలో మండల అధ్యక్షులు పగిళ్ల శంకర్, కూర శంకర్, వేముల సత్తయ్య, నాగరాజు, మోహన్, ప్రసాద్, వేల్పుల బంగారు రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంపచెట్ల తొలగింపు



జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 03, (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో గల చౌటచెరువు కట్టపై దట్టంగా అల్లుకున్న కంపచెట్లను జేసీబీ సహాయంతో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సోమవారం తొలగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు కట్టపై నుండి సుమారు 100మంది రైతులు నిత్యం వ్యవసాయ పొలాలకు వెళ్లివస్తారని దట్టంగా పెరిగిన చెట్లతో ఇబ్బందులు పడుతున్నారని అదే విధంగా కోతుల బెడద విపరీతంగా పెరిగిందని అందుకే కట్టపై ఉన్న కంపచెట్లను తొలగించామని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు మంగదుడ్ల లింగయ్య, నున్న యాదగిరి, కొమ్మాల ఎంపీటీసీ బిక్కు, సూర్యానాయక్ బీఆర్ఎస్ నాయకులు లూనవత్ రవీందర్‌నాయక్, సంజీవనాయక్, మాండ్ర వెంకన్న, తొడ్సు వీరమల్లు, లింగయ్య, సైయ్యద్, రాములు, పరమేష్, నున్న సురేష్, నున్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- డబ్బు రాజకీయాలను పెంచిందే పొంగులేటి
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య



నేలకొండపల్లి, అక్టోబర్ 03, (మనం న్యూస్) : పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిపై మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం స్థానిక బిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టు పనులను వృత్తిగా చేసుకుంటూ అక్రమ సంపాదనతో రాజకీయాలలోకి వచ్చి డబ్బు ప్రాధాన్యతను పెంచినది డబ్బుతో ప్రజలను ప్రలోభాలకు గురి చేసినది పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. రాఘవ కన్స్ట్రక్షన్స్ పేరుతో అన్ని రాష్ట్రాలలో కాంట్రాక్టు పనులు చేస్తూ అనతి కాలంలోనే వేల కోట్ల రూపాయలను అక్రమంగా సంపాదించిన అవినీతి పరుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిజాయితీగా తనకున్న దాంట్లోనే పేదలకు సేవ చేస్తూ ప్రజల మనసులను గెలుచుకుంటున్న కందాలను చూసి ఓర్వలేకనే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తనకు ఎమ్మెల్యే టికెట్ ఎక్కడ వస్తుందో తెలియక మతిభ్రమించి వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నారన్నారు. ఒక దశలో బిఆర్ఎస్ పార్టీ తనను బయటకు పంపించడంతో దిక్కుతోచక కాంగ్రెస్ నా బిజెపి నా అంటూ ఎటూ తేల్చుకోలేక పిచ్చి లేచిన వాడిలా కాలం వెళ్లదీశారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయనకు నేటికీ టిక్కెట్టు ఎక్కడ వస్తుందో కూడా తెలియని గందరగోళ పరిస్థితుల్లో ఎవరితో ఏం మాట్లాడుతున్నారో ఏం చేస్తున్నారో కూడా అర్థంకానీ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పాలేరులో తన సొంత ఖర్చులతో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి పేదలకు సేవ చేస్తున్న మహనీయుడు కందాలన్నారు. అటువంటి నాయకుడిని విమర్శించే హక్కు అర్హత పొంగులేటికి లేదన్నారు. పాలేరు నియోజకవర్గంలో కందాలను ఎదుర్కొనే దమ్ము ధైర్యం ఎవరికీ లేదన్నారు. ఇకపై ఎమ్మెల్యేపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలా ప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, పార్టీ మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, ఎంపిటిసి శీలం వెంకటలక్ష్మి, గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, భూక్య సుధాకర్, గొలుసు రవి, వంగవీటి నాగేశ్వరరావు, ఎండి వాజిద్ పాల్గొన్నారు.

## కారుణ్య నియామక ఉత్తర్వులు అందించిన జిఎం జాన్ ఆనంద్



ఇల్లందు, అక్టోబర్ 03, (మనం న్యూస్): ఇల్లందు సింగరేణి ఏరియా నుండి కారుణ్య నియామకాల్లో భాగంగా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలవల్ల మెడికల్ అన్ఫిట్ అయినా వారసులకు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల వారసులకు మంగళవారం జియం కార్యాలయం లో ఏరియా జియం జాన్ ఆనంద్ ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణి లో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. అలాగే భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందని, పనిప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. సంబంధిత అధికారులు తెలిపిన, రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని ఉన్నతస్తానాలకు ఎదగాలన్నారు. సింగరేణిలో ఉద్యోగాలు వారసత్వంగా అందిం చిన తల్లిదండ్రులను మరియు కుటుంబాన్ని పోషించాలని అన్నారు. ఇందులో ఒకరికి ఇల్లందు ఏరియా లోనే క్లారికల్ గ్రేడ్ -3 ట్రినిగా, మరొకరికి రామగుండం-2 ఏరియా భూగర్భ గనిలో పనిచేయుటకు నియామక ఉత్తర్వు అందజేశామని రామగుండం ఏరియా-2 జి.యం.కు రిపోర్ట్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ ఓటుజిఎం మల్లారం మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, డిజిఎం పర్సనల్ జి.వి.మోహన్ రావు, ఎస్టేట్ అధికారి శివ కుమార్, సినియర్ అసిస్టెంట్ జి.రవి తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ దంతాలపల్లి మండల అధ్యక్షులుగా ఎర్పుల పవన్

- బిఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు

దంతాలపల్లి, అక్టోబర్ 03, (మనం న్యూస్): బహుజన్ సమాజ్ పార్టీ దంతాలపల్లి మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన ఎర్పుల పవన్ ని నియమించినట్లు బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు తెలిపారు. ఈ సందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో భాగంగా దంతాలపల్లి మండల అధ్యక్షులుగా ఎర్పుల పవన్ను నియమించినట్లు తెలిపారు. ఈసందర్భంగా బిఎస్పీ నూతన మండల అధ్యక్షులు ఎర్పుల పవన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను బిఎస్పీ దంతాలపల్లి మండల అధ్యక్షులుగా నియమించినందుకు నా నియమానికి సహాయ,సహకారాలు అందించిన పార్టీ జిల్లా నియోజకవర్గ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు నేను అందరికీ అందుబాటులో ఉంటూ పార్టీ నిర్మాణంకోసం నా వంతు కృషి చేస్తానని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లక్ష్యాలను ప్రజలకు చేరవేసేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలిపారు.

## పాలేరు బీఎస్పీ అభ్యర్థిగా అల్లిక వెంకటేశ్వరరావు యాదవ్



తిరుమలాయపాలెం, అక్టోబర్ 03, (మనం న్యూస్): పాలేరు నియోజకవర్గ బీఎస్పీ (బహుజన సమాజ్ పార్టీ) ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు యాదవ్ ఖరారయ్యారు. హైదరాబాదులోని లకిడికపూల్ పార్టీ ఆఫీస్ లో ఏడు రాష్ట్రాల కో- ఆర్డినేటర్ ఎంపీ గౌతమ్ రాంజీ, రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 20 మందితో తొలి జాబి తాను విడుదల చేశారు. అందులో డాక్టర్ అల్లిక వెంకటేశ్వర రావు యాదవ్ పేరును ప్రకటించడంపై పార్టీ శ్రేణులు, అభి మానులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తప్ప కుండా పాలేరులో బీఎస్పీ జెండా ఎగర వేసేందుకు సైనికు ల్లా కృషి చేస్తామని పేర్కొంటున్నారు.

## భారీ మెజార్టీతో రెడ్యానాయక్ గెలుపు ఖాయం

- 3వ సారి వచ్చేది కూడా బిఆర్యస్ ప్రభుత్వమే
- దంతాలపల్లి ఎంపీపీ వొలాద్రి ఉమా మల్లారెడ్డి



దంతాలపల్లి, అక్టోబర్ 03, (మనం న్యూస్) : రాబోవు ఎన్నికల్లో 3వ సారి కూడా బిఆర్యస్ భారీ మెజారిటీతో గెలువ బోతుందని దంతాలపల్లి మండల ఎంపీపీ వొలాద్రి ఉమా మల్లా రెడ్డి అన్నారు. దంతాలపల్లిలో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్యస్ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు దళిత బంధు, బీసీ బంధు,మైనారిటీ బంధు,రైతు బంధు రైతు బీమా, రైతు రుణమాఫీ, 24 గంటల విద్యుత్ అనేక సంక్షేమ పతకాలు బిఆర్యస్ను, కెసిఆర్ను 3వ సారి భారీ మెజార్టీతో గెలుపిస్తాయిని అన్నారు,- డోర్నకల్ లో రెడ్యానాయక్ గెలుపుకు దంతాలపల్లి మండలం భారీ మెజార్టీ ఇవ్వాలి. డోర్నకల్ నియోజకవర్గంలో డియస్ రెడ్యానాయక్ గెలుపుకు తిరుగులేదని అన్నారు, ఆయన చేసిన అభివృద్ధి పనులు ప్రతి గ్రామ గ్రామన తారు రోడ్లు,అంతర్గత రోడ్లు,సిసి రోడ్లు,త్రాగునీరు సాగునీరు ఎన్నో అబివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు,ఎన్ని పార్టీలు ఎన్ని మాయ మాటలు చెప్పినా ప్రజలు ఏకాభిప్రాయంతో డి యస్ రెడ్యానాయక్ గెలిపించడం ఖాయం అని అన్నారు, ఆయన అధిక మెజార్టీ తో గెలిపుకు మరిపెడ సభ సాక్ష్యం అని అన్నారు, ఈ సారా జరిగే ఎన్నికల్లో దంతాలపల్లి మండల ప్రజలు రెడ్యాకు భారీ మెజార్టీ ఇవకాబోతున్నారని తెలియజేసారు, మన శాసన సభ్యులు ఎవరికి ఏ ఆపద వచ్చినా తన సొంత గ్రామంలో ఉంటు ప్రజలకు సేవలు అందించే గొప్ప నాయకుడు రెడ్యానాయక్ అని అన్నారు, ప్రజలు గ్రామ గ్రామన ఆయనకు బ్రహమ్మ రధం పడుతున్నారని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, బిఆర్యస్ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, నాయకులు సోమేశ్, ఉమేష్, సురేష్, నాగేష్, పాల్గొన్నారు.

## కర్ణాటకలో అమలు చేస్తున్నాం... తెలంగాణలోనూ నిలబెట్టుకుంటాం...!

- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి లో కాంగ్రెస్ మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం



నేలకొండపల్లి, అక్టోబర్ 03, (మనం న్యూస్) : ప్రజలకు ఏం కావాలో వాళ్లు ఏం కోరుకుంటున్నారో కాంగ్రెస్ పార్టీకి బాగా తెలుసు వారి ఆకాంక్షలకనుగుణంగానే హామీలిస్తాం. వాటిని అధికారంలోకి వచ్చాక చేసి చూపుతాం. కర్ణాటక ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకున్నాం. తెలంగాణలోనూ అధికారం వచ్చాక ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలంలోని సీతారామఫంక్షన్ హాల్లో జరిగిన మండల పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత మండల పర్యటనకు విచ్చేసిన పొంగులేటికి బైక్ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అనేక హామీలిచ్చామని ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు. ఇళ్లు లేని ఎంతోమంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. ఇప్పుడు కూడా ఆరు గ్యారంటీలు ఇచ్చామని అధికారమొచ్చాక వాటిని అమలు చేసి చూపుతామని పేర్కొన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని పార్టీలోని ప్రతి నాయకుడికి, కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇంకో ఆరవై రోజులు కష్టపడి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకువస్తే తమతో పాటు తమను నమ్ముకున్న ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందని సూచించారు. సోనియమ్మ ప్రకటించిన ఆరుగ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్క కార్యకర్తపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో పొంగులేటితో పాటు పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, సర్పంచ్లు బచ్చలకూర జ్యోతి, కోండ్రు విజయలక్ష్మి, రామకృష్ణ, మాగి పుల్లయ్య, ఈపూరి సుజాత, ఎంపీటీసీలు ఉసిరికాయల లక్ష్మయ్య, కట్టికోల సుధాకర్, మాజీ జెడ్పీటీసీలు మీసా ముత్తయ్య, కుక్కల హనుమంతరావు, సీనియర్ నాయకులు చాగంటి నారాయణ, ఆరెకట్ల గురవయ్య, దండా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ లక్కం ఏడుకొండలు, వార్డు మెంబర్లు బుజ్జిమళ్ల హైమవతి, నిమ్మగడ్డ గౌరీ, పి. నాగిరెడ్డి, వాకా బేబి, చిదుముల మానస, చిలకల సీతారావమ్మ, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, చెర్వు స్వర్ణ, వాకా శ్రీనాథ్, మామిడి వెంకన్న, జాన్ రెడ్డి, రాయపూడి నారాయణ రావు, శ్రీను, ముక్కంటి, కన్నయ్య, రామరావు, మోహన్ రెడ్డి, లక్ష్మినారాయణ, శ్రీనివాసరావు, సైదులు, వాసు, కన్నా రెడ్డి, ఖాజా తదితరులు ఉన్నారు.

## గృహలక్ష్మీ మంజూరైన పత్రాలను పంపిణీ చేసిన జడ్పీ చైర్మన్

- పాల్గొన్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు



ఎర్రుపాలెం, అక్టోబర్ 03, ( మనం న్యూస్): సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని, పేదల కల సాకారం చేసే ఆపద్బాంధవుడని జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు అన్నారు. ఎర్రుపాలెం మండల లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారుల అర్హత పత్రాలను ఎర్రుపాలెం రైతువేదికలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కమల్ రాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాల్లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్గా నిలిచిందన్నారు.ఎన్నో ఏండ్ల నాటి పేదల కలలను సీఎం కేసీఆర్ సాకారం చేశారని, పేదలకు స్థలాలు క్రమబద్ధీకరణ చేయడం గొప్ప విషయమని చెప్పారు.పేదలకు పట్టాలు ఇవ్వడంతో వారిలో ధైర్యం పెరిగిందన్నారు. దీంతో పాటు సొంత జాగా ఉన్న పేదలకు గృహలక్ష్మి పథకంతో పేద, మధ్యతరగతి ప్రజలకు సొంత ఇంటి కలను సీఎం కేసీఆర్ నెరవేర్చారు చెప్పారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణ చేసుకుని ఇళ్లు నిర్మించుకున్న పేదలకు ఆ స్థలం వారికే చెందే విధంగా ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు.వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వంను కాపాడుకొని మధిర నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాల నుండి జాతీయ స్థాయికి ఎదుగుదల

- విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేసిన ఎస్ఐ



కారేపల్లి, అక్టోబర్ 03, (మన న్యూస్): విద్యార్థులు పాఠశాల స్థాయిలో చూపే ప్రతిభతోనే జాతీయ స్థాయికి ఎదుగుతారని కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీ కవిత ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఎన్నారై దుర్గా రాజ్ కుమార్ సహకారంతో 25 వేల రూపాయల క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు మానసిక వికాసానికి, శారీరక దారుఢ్యం పెంపొందించడానికి తోడ్పడతాయని అన్నారు. ఈ క్రీడా సామాగ్రిని ఎన్నారై దుర్గా రాజ్ కుమార్ సహకారంతో గురుకుల పాఠశాల విద్యార్థులకు అందజేసినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా క్రీడల్లో రజిత పథకం సాధించిన విద్యార్థిని గురుకుల పాఠశాలకు చెందినవారే అని అన్న విడా సామాగ్రిని సద్వినియోగం చేసుకొని జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచే విధంగా కృషి చేయాలన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించి, పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికలు రూపొందించుకొని ఉన్నత చదువులు చదివి రాణించాలన్నారు. చదువు జీవితంలో మనిషి ఉన్నత స్థితికి చేరుస్తుందని,తమ తల్లిదండ్రులు కన్న కలలను విద్యార్థులు సహకారం చేయాలని సూచించారు. కష్టపడి లక్ష్యసాధన చేదించాలన్నారు.తమకు క్రీడా సామాగ్రిని అందజేయటంలో కీలక పాత్ర పోషించిన ఎస్సు రామారావుకి పలువురు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లిల్లీ, ఉప ప్రధానోపాధ్యాయురాలు మేరీ, ఉపాధ్యాయులు పద్మజ, కవిత, కల్పన, నసీమా, ఆసియా పర్వీన్, భవాని, సుమలత, క్రీడా ఉపాధ్యాయులు ఊర్మిళ, సారిక తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రధానోపాధ్యాయులకు స్వాగతం పలికిన పిఆర్టీయు సభ్యులు



పెద్దవంగర, అక్టోబర్ 03, (మనం న్యూస్): ఎన్నో రోజులుగా ఖాళీగా ఉన్న పాఠశాల ప్రధానోపాధ్యాయుల స్థానంలో నూతనంగా మండలానికి విచ్చేసిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు పిఆర్టీయు మండల అధ్యక్షులు గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. మంగళవారం రోజున మండలంలోని ఖాళీగా ఉన్న పెద్దవంగర జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా భూదారపు శ్రీనివాస్, అవుతాపురం జెడ్ పి హెచ్ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా పినగాని. కళాధర్, వడ్డేకొత్తపల్లి జెడ్ పి హెచ్ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా శేషవల్లి, బొమ్మకల్లు జెడ్ పి హెచ్ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా లీలా శోభారాణి, చిట్యాల జెడ్ పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులుగా ఎర్రోజు విజయ్ కుమార్ నియమితులైన సందర్భంగా వారందరినీ వారి వారి పాఠశాలలో పచ్చ పెన్నును చేతికి అందించి శాలువాతో పిఆర్టీయు తరపున సత్కరించి స్వాగతం తెలిపారు, ఈ సందర్భంగా పిఆర్టీయు మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై పిఆర్టీయు చేసిన నిర్విరామ పోరాట ఫలితమే బదిలీలు, పదోన్నతులను చేపట్టారని, ఎనలేని కృషి పిఆర్టీయు చేసిందని, మునుముందు కూడా పలు సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి రమేష్ కుమార్, రాష్ట్ర బాధ్యులు ప్రభాకర్ రెడ్డి, సోమయ్య, జిల్లా బాధ్యులు సురేష్ కుమార్, అంజయ్య, యాకూబ్ పాషా, ఎన్నికల బాధ్యులు రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యానాయక్ తోనే నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి



కురవి, అక్టోబర్ 03, (మనం న్యూస్): ఎమ్మెల్యే రెడ్యానాయక్ తోనే నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని,ప్రతి ఊరికి, తండాకు సీసీ రోడ్లు వేసిన ఘనత రెడ్యానాయక్ ది అని కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ అన్నారు. కురవి మండలం నేరడ గ్రామపంచాయతీ. ఎస్సి కాలనీలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో ఎస్డిఎఫ్ నిధుల నుండి మంజూరు అయిన 10 లక్షల సీసీ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు మల్లెపాక మధు,మండల నాయకులు నీలం నాగరాజు, వార్డ్ మెంబర్స్ మట్టి ఉపేందర్,కోలా మల్లేష్,మదురి యాకన్న, మాజీ సర్పంచ్ చొక్కయ్య, మాజీ ఉప సర్పంచ్ ఇద్దమ్మ,గ్రామ యూత్ అధ్యక్షుడు జక్కుల రమేష్, నాయకులు ఉప్పలయ్య, నరేష్, మహేష్, సాగర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటనను విజయవంతం చేయాలి



కురవి, అక్టోబర్ 03, (మనం న్యూస్): ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటనను విజయవంతం చేయాలని నేడు అన్ని గ్రామాల్లో కార్యకర్తలను సన్నద్ధం బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య కోరారు. కురవి మండలం జగ్యాతండాలో కార్యకర్తలతో కలిసి బి టి రోడ్డు శంకుస్థాపన ఏర్పాట్లపై పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, ఆలయ మాజీ చైర్మన్ బాదావత్ రామునాయక్, మాజీ ఎంపీపీ గుడిబోయిన రాంచంద్రయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు వెంకట్యా నాయక్, నాయకులు శంకర్, రవి, వీరభద్రం, హామ్య, సురేష్, భావుసింగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ గృహ లక్ష్మి పథకం వర్తింపజేయాలి

- ఇల్లందు తహశీల్దార్కి మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వినతి

ఇల్లందు అక్టోబర్ 03, (మనం న్యూస్): అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని ఇల్లందు తహశీల్దార్కి ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి ఆధీనంలో ఉన్న భూమిని ఇటీవలే క్రమబద్ధీకరణ చేసుకోవడానికి అవకాశం ఇచ్చినప్పటికీ అసలైన నిరుపేదలు భూమిని క్రమబద్ధీకరణ చేసుకోడంలో లోపం జరిగిందరి, అసలైన లబ్ధిదారులు వాళ్లే కాబట్టి ఇలాంటి నిబంధనలు లేకుండా నిరుపేదలకు గృహలక్ష్మి పథకం అందింపజేయాలని కోరారు. ఈ సమస్యను ఎమ్మెల్యేకి కలెక్టర్కి మంత్రులకు తెలియజేస్తామని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో చుట్టుపక్కల లేని నిబంధనలు ఇల్లందు పట్టణంలోనే ఎందుకని ప్రశ్నించారు. అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేసేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కటకం పద్మావతి, అంకె పాక నవీన్ కుమార్. మాజీ కౌన్సిలర్ ఎలమందల వాసు, భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ నాయకులు ఎర్ర ఈశ్వర్, సూర్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన



ఖమ్మం, అక్టోబర్ 03, (మనం బ్యూరో) : ఖమ్మం నగరంలోని పలు డివిజన్‌లలో రూ. 2.48 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో 4వ డివిజన్ రాజీవ్ నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 15 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, 34వ డివిజన్ రంగనాయకుల గుట్ట వద్ద మున్సిపల్ సాధారణ నిధులు రూ. 63.99 లక్షలతో నిర్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ పార్క్ ప్రారంభోత్సవం, స్పోర్ట్స్ కిట్స్, టీ షర్ట్సలను పంపిణీ, 30వ డివిజన్ సుందరయ్య నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 30 లక్షల నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ఎస్డిఎఫ్ నిధులు రూ. 90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, 51, 52వ డివిజన్ సరిత క్లినిక్ సెంటర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 50 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ఖమ్మం నగరంలో ఇప్పటికే అన్ని రోడ్లు, కాల్వలు పూర్తి చేయడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న అరకొర పనులు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. మురికికూపంలా వున్న గోల్లపాడు చానల్‌ని సుందరంగా చేశామన్నారు. గోల్లపాడు చానల్‌లో 10 పార్కులు ఏర్పాటుచేసి, తెలంగాణ వైతాళికుల పేర్లు పెట్టామన్నారు. 11 కి.మీ. మేర గోల్లపాడు చానల్ అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. రూ. 106 కోట్ల ఖర్చుతో అండర్ డ్రైనేజి, ప్రకాష్ నగర్ దగ్గర ఎస్టిపి నిర్మించి, మురుగునీటిని ట్రీట్ చేసి, మున్నేరులో వదులుతున్నట్లు ఆయన అన్నారు. యువత ఫిట్‌గా వుండాలనే ప్రభుత్వ సంకల్పంతో పల్లెల్లో, పట్టణాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుచేశామన్నారు. క్రీడా ప్రాంగణాలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. గొంగళిపురుగులా వున్న ఖమ్మాన్ని సీతాకోకచిలుకలా మార్చామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 606 తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అర ఎకరం నుండి రెండు ఎకరాల స్థలాల్లో వసతులతో ఏర్పాటుచేసినట్లు, దీనితో ఓపెన్ స్థలాల రక్షణతో పాటు ప్రజలకు ఎంతో ఉపయోగమైన పార్కులు, క్రీడా ప్రాంగణాల ఏర్పాటు జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా ప్రాంగణాలకు కిట్ల పంపిణి జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కిట్లలో 75 టీ షర్ట్స్, క్రికెట్ పూర్తి కిట్, వాలీబాల్, నెట్స్, జిమ్పరికరాలు, స్కిప్పింగ్ తదితరాలు వున్నట్లు ఆయన అన్నారు. వార్డ్ స్థాయిలో ప్రతిభ వున్న పిల్లలను ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్‌లు దండా జ్యోతి రెడ్డి, ముక్కాల కమల, బుర్రి వెంకట్ కుమార్, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, పసుమర్తి రాం మోహన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## సొంతింటి కలను నిజం చేసిన సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు

- మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి



మధిర, అక్టోబర్ 03, ( మనం న్యూస్): రెడ్డి గార్డెన్లో మధిర పురపాలక సంఘం పరిధిలోని 22 వార్డులకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం కింద పత్రాలను పంపిణీ చేశారు. మడుపల్లి ఐదో వార్డులోని 22 మంది లబ్ధిదారులకు మధిర మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ విద్యాలత వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు శీలం వెంకట్ రెడ్డి, ఐదో వార్డ్ బిఆర్ఎస్ ఇన్చార్జి వాయు పుత్ర వెంకట్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. లబ్ధిదారులంతా మన ప్రియతమ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, మంజూరు చేయించిన లింగాల కమల్ రాజుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యేసు పోగు దేవా, కనకపుడి కొండ, కంభం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎంఎల్‌ఏ శంకుస్థాపన, ప్రారంభోత్సవం



దమ్మపేట, అక్టోబర్ 03, (మనం న్యూస్): దమ్మపేట మండలంలోని పలు గ్రామాల్లో కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు అశ్వారావుపేట ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు శంకుస్థాపనలు చేశారు. 4కోట్ల రూపాయలతో నిర్మించిన సిసి రొడ్లు ప్రారంభించారు. 9కోట్ల 6లక్షల రూపాయలతో నిర్మించనున్న తారు రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. మండలంలోని తొట్టిపంపు, గున్నేపల్లి, మొద్దులగూడెం, వడ్లగూడెం, అల్లిపల్లి, రంగువారిగూడెం, మారప్పగూడెం, మల్కారం, రాచురిపల్లి, పెద్దగొల్లగూడెం, దమ్మపేట, మందలపల్లి, ముష్టిబండ పంచాయతీల్లో సుమారు 4కోట్లతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అలాగే మొద్దులగూడెంలో 14లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానాను ప్రారంభించారు. ఐటిడిఏ శాఖ ద్వారా 9కోట్ల6లక్షలతో నిర్మించనున్న తారు రోడ్లకు శంఖుస్థాపన చేశారు. అనంతరం మొద్దులగూడెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంఎల్ఏను గజ మాలలతో నాయకులు ఘన స్వాగతం పలికారు. 50 కారులతో 250 ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

- రూ.1.36 కోట్ల విలువైన చెక్కులకు లబ్ధిదారులకు అందజేత
- లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన మంత్రి పువ్వాడ



ఖమ్మం, అక్టోబర్ 03, (మనం బ్యూరో) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబందించి చెక్కులనురాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం విడివోస్ కాలనిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మీ/షాది ముభారక్ కు సంబంధించి చెక్కులను 68 మంది లబ్దిదారులకు, బిసి లకు ఆర్థిక సహాయంకు గాను, 42 మంది లబ్దిదారులకు, మైనార్టీ లకు ఆర్థిక చేయూత క్రింద 26 మంది లబ్ధిదారులకు, మొత్తంగా రూ.1.36 కోట్ల విలువైన చెక్కులను మంత్రి స్వయంగా లబ్దిదారులకు పంపిణి చేశారు. పేద ప్రజలకురాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు ఈ క్యాంపు కార్యాలయంలో అందించడం జరిగిందన్నారు. వందల కోట్ల రూపాయలు ఈ వేదిక ద్వారా అందించడం చాలా సంతోషంగా ఉందని ఇది నాకు దేవాలయంతో సమానమని మంత్రి అన్నారు. పేద ప్రజల అభ్యున్నతిని కాంక్షించి, పేదలందరు తన కాళ్ళ మీద తాము ఎదగాలని తమకు చేతనైన వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాన్ని ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకెళ్లేందుకు అందిస్తున్న ఈ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందుకున్న వారందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఇదే క్యాంపు కార్యాలయం నుండి పేద ఇంటి ఆడపిల్లల పెళ్లి చేసిన తల్లిదండ్రులకు ఇప్పటి వరకు నియోజకవర్గ వ్యాప్తంగా 8,733 మందికి గాను రూ. 82.41 కోట్ల రూపాయలు పంపిణి చేయడం జరిగిందన్నారు. వివిధ చికిత్సలు చేసుకుని సిఎల్ఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్న 5,124 చెక్కులనుగాను రూ. 20.48 కోట్లు పంపిణి చేయడం జరిగిందన్నారు. దీనితో పాటు ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాల పంపిణికి ఇది వేదిక అయిందని ఆయన తెలిపారు. అనంతరం లబ్దిదారులకు మంత్రి ఏర్పాటు చేసిన భోజనాలను నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించి వారికి స్వయంగా వడ్డించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, రఘునాధపాలెం జెడ్పిటిసి ఎం. ప్రియాంక, నగర కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మీ పేరుతో కొత్త నాటకం

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడం చేతకాక
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్



మధిర, అక్టోబర్ 03, ( మనం న్యూస్): మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ మాట్లాడుతూకేసీఆర్ ప్రభూత్వం ఐదు సంవత్సరాల క్రితం ఎలక్షన్ల మేనిఫెస్టోలో గృహ నిర్మాణానికి మూడు లక్షల ఇస్తా అని చెప్పి ఇవ్వకుండా ఎలక్షన్ ముందు ఇవ్వడంలో మతలబు ఏంటి అని ప్రశ్నించారు. ఆర్భాటంగా ఇస్తున్నారు ఇవి వచ్చేవేనా? హౌసింగ్ డిపార్ట్మెంట్ లేకుండా చేశారు. ఈ గృహలక్ష్మి ఇళ్ల డబ్బులు ఎవరు ఇస్తారు? కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఐదు లక్షలతో ఇల్లు ఇస్తామని ప్రకటన వెలువడిన వెంటనే అది తట్టుకోలేక తూతూ మంత్రంగా గృహలక్ష్మి పేరుతో పత్రాలు మంజూరు చేశారు. అవి ఇంట్లో ఫ్రేమ్ కట్టించుకోవటానికి తప్ప దేనికి ఉపయోగపడవు, గృహలక్ష్మి ఇల్లు ఒక్కొక్క మండలానికి 3,000 మంది అప్లై చేసుకుంటే 450 ఇల్లు ఇచ్చి మమ అనిపించారు, ఇవన్నీ ఎలక్షన్ జిమ్మిక్కులే.. లేకుంటే నెలరోజుల ముందు గుర్తొచ్చిందా.. 9 సంవత్సరాలుగా పేదలకు ఇల్లు ఇవ్వకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేస్తుంది ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు. గృహలక్ష్మి పత్రాలు తీసుకున్న లబ్ధిదారులు అందరు మీకు ఆ పత్రాలు అందించిన నాయకులకు ముందు ఇల్లు కట్టుకోవటానికి పెట్టుబడి పెట్టమని చెప్పండి. తర్వాత ఆ బిల్లును వాళ్ళను తీసుకోమని చెప్పండి అప్పుడు తెలుస్తుంది వాళ్లకు గృహలక్ష్మి బిల్లు వచ్చేది రానిది.. కాంగ్రెస్ ప్రభుత్వంలో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా కొన్ని ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటే ఫైనల్ బిల్ సమయములో ఎలక్షన్ కోడ్ వస్తే ఇదే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలుగా పెండింగ్ బిల్లు ఇవ్వలేదు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడానికి చేతకాకనే గృహ లక్ష్మి పథకం అని కొత్త నాటకానికి కేసీఆర్ తెరతీశాడని, తొమ్మిది సంవత్సరాలుగా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని చెప్పి మోసంచేసి ఇప్పుడు కొత్తగా గృహలక్ష్మి పథకం అని పేదల బతుకులతో కెసిఆర్ ప్రభుత్వం ఆడుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అడిగిన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని నేటికి ఏ ఊరు వెళ్ళిన ఇందిరమ్మ ఇల్లే కనిపిస్తాయి అని అన్నారు. ఇప్పుడు ఎలక్షన్ ముందు ఆర్భాటంగా ఎలా మంజూరు పత్రాలు ఇస్తారని కాంగ్రెస్ పార్టీ తరపున ప్రశ్నించారు. ఇది కేవలం ఎలక్షన్ల కోసం కేసీఆర్ ఆడుతున్న నాటకం అని అన్నారు.ఈ సమావేశంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మండల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, బీసీ సెల్ అ ధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య, పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్, నిడమనూరి వంశీకృష్ణ, బోల్లెద్దు రాజేంద్ర, ఆదిమూలం శ్రీనివాసరావు షేక్ గౌసుద్దీన్ మొదలగువారు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ నగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ప్రారంభం

- ప్రారంభించిన రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం, అక్టోబర్ 03, (మనం బ్యూరో) : నగరంలోని 8వ డివిజన్ వైఎస్సార్ నగర్‌లో రూ. 580.80 లక్షలతో నిర్మించిన 91 డబుల్ బెడ్ రూం ఇళ్లు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలు కూడా ఆత్మగౌరవంతో బ్రతకాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, అందుకు అనుగుణంగానే రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వమే కట్టించి, పేదలకు పంపిణీ చేస్తున్నదని అన్నారు. పైసా ఖర్చు లేకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి నిరుపేదలను కొత్తింట్లోకి పంపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా ఏదో ఓ ఇంటికి ఇంత డబ్బు, మెటీరియల్ ఇచ్చి చేతులు దులుపుకోకుండా, ప్రభుత్వం పేదల ఆత్మగౌరవం పెంచే విధంగా ప్రభుత్వ స్థలంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేసి అందిస్తున్నదని అన్నారు. పూర్తి పారదర్శకంగా అర్హులైన లబ్ధదారులను ఎంపిక చేసి వారికి ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఖమ్మంలో నలు దిక్కుల అభివృద్ధి చేసుకున్నామని, కార్పొరేషన్‌లోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు కావాల్సిన అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. వైఎస్సార్ నగర్‌లోని పిల్లలకు స్కూల్ దగ్గర్లో లేనిది గుర్తించి, ఇందులోనే నూతన ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలను ఏర్పాటు చేసి ప్రారంభించు కున్నామన్నారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత నిచ్చి, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నదని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా విద్యాధికారి ఏ. సోమశేఖర శర్మ, ఆర్ అండ్ బి ఇఇ శ్యాం ప్రసాద్, ఖమ్మం అర్బన్ మండల విద్యాధికారి శ్రీనివాస రావు, సిఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి, రామకృష్ణ, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సిహెచ్. స్వామి, కార్పొరేటర్ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు క్రీడా కిట్లు పంపిణీ

- క్రీడలకు ప్రాధాన్యం : ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



మణుగూరు, అక్టోబర్ 03, (మనం న్యూస్) : మణుగూరు మండలంలోని కిన్నెర కళ్యాణమండపం నందు పినపాక నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాల్లోని గ్రామాలలో నిర్మించిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు క్రీడా కిట్లను ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ రేగా కాంతా రావు పంపిణీ చేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమావేశానికి విచ్చేసిన సందర్భంగా పలువురు అధి కారులు వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రేగా కాంతా రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దూసుకుపోతుందన్నారు. క్రీడారంగానికి కూడా ఎక్కువ ప్రా. దాన్యత ఇస్తున్నారని అన్నారు. క్రీడాకారులు మంచిగా ఆడి జాతీయ స్థాయిలో విజయం సాధించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. రాష్ట్రంలో 24వేల గ్రా మాలలో లక్ష్యంగా ఎంచుకొని 19వేల గ్రామాలలో గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ప్రభుత్వ నిర్మించిందని వివరించారు. గ్రామాలలో క్రీడా పోటీ నిర్వహణకు అనుకూలంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.

# వైరాలో మదన్‌లాల్‌ను గెలిపించాలి

- ఎటువంటి పొరపాట్లు జరగవద్దు
- ఎంపీ నామ నాగేశ్వరరావు
- మా బావను ఆశీర్వదించండి: ఎమ్మెల్యే రాములునాయక్
- కార్యకర్తలను కడుపులో పెట్టుకుంటా: మదన్ లాల్





ఏన్కూరు, అక్టోబర్ 03, (మనం న్యూస్): రానున్న ఎన్నికల్లో వైరాలో బానోత్ మదన్ లాల్‌ను గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఏన్కూరులో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జన్నారం క్రాస్ రోడ్డు నుంచి కమ్మవారి కళ్యాణ మండపం వరకు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ లోక్ సభ పక్షనేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే రాములు నాయక్‌కు మదన్ లాల్ గెలుపు బాధ్యతను అప్పగించారని అన్నారు. తెలంగాణ రాకముందు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నామని, విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నాలు, మంచినీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డు మీద ధర్నాలు, అప్పుల బాధతో రైతులు ఆత్మహత్య చేసుకునే వారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణ పచ్చబడుతుందని తెలియజేశారు. 24 గంటల ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. సాగుకు, త్రాగుటకు నీరు పుష్కలంగా ఉందన్నారు. తెలంగాణ రాక ముందు సుమారు 20 లక్షల మంది ఇతర రాష్ట్రాల దేశాలకు వెళ్లి ప్రవాసాలు వెళ్లేవారని, తెలంగాణ వచ్చిన తర్వాత ఇతర 15 రాష్ట్రాల నుంచి 25 లక్షల మంది వచ్చి కూలి చేసి బతుకుతున్నారన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందుతుందని, సంక్షేమ పథకం అందని ఇల్లు లేదన్నారు. ఈ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. ఎన్నికలకు ముందు అనేక నాయకులు పార్టీలు పుట్టుకొస్తాయని, వారంటీ లేని గ్యారంటీలను ఎవరు నమ్మొద్దని కోరారు. ప్రతి బూత్ లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా బిఆర్ఎస్ కే ఓట్లు పడేలా చూడాలని, ఎటువంటి వర్గ విభేదాలు లేకుండా సీఎం కేసీఆర్ ను చూసి ఓటు వేయాలని, కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మదన్ లాల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు బిఆర్ఎస్ వైరా అభ్యర్థి బానోత్ మదన్ లాల్ మాట్లాడుతూ.. ఎటువంటి వర్గ, వైశ్యామ్యాలు లేకుండా కార్ గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే రాములు నాయక్ నేతృత్వంలో గ్రామ గ్రామాన ఓటర్లను కలిసి సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. పట్టుదలతో పనిచేయాలని, గడచిన మూడు దఫాలు వైరాలో బిఆర్ఎస్ పార్టీ గెలవలేదని ఇప్పుడు ఆ అపవాదును తుడిచేయాలన్నారు. గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఓటర్లను కార్యముఖులుగా చేయాలన్నారు. బిఆర్ఎస్ చేసిన మేలును ప్రజలకు వివరించాలని, వైరాలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించి కేసిఆర్ కు కానుక ఇవ్వాలని కోరారు. నియోజకవర్గ పరిశీలకులుగా నామ ఆలోచనలను ఆచరిస్తానని, ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని, వారి గౌరవానికి భంగం కలగకుండా చూసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, జడ్పిటిసి సభ్యురాలు బాదావత్ బుజ్జి, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, దిశా జిల్లా కమిటీ బాదావత్ బాలాజీ, రైతుబంధు సమితి అధ్యక్షులు మేడ ధర్మారావు, ఎంపిటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, బానోత్ ప్రమీల, సర్పంచులు భూక్య శివ, గుగులోతు ప్రసాద్, భూక్య కాంతి బాలాజీ, చిర్రా రుక్మిణి, భూక్య విజయ్ కుమారి, ఆరెం సుహాసిని, ఉప సర్పంచులు నామ వెంకయ్య, వేములర మేష్ బాబు, నాయకులు యండ్రాతి మోహన్ రావు, పొన్నం హరికృష్ణ, చీటి కోటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, ఏరువ నవీన్, పఠాన్ జలాల్ ఖాన్, పిల్లలమరి రాంబాబు, పూర్ణకంటి నాగరాజు, అజ్మీరా రైలు, శంకర్, షేక్ నజీర్, కొరకొప్పుల శ్రీను, రాకేష్ పాల్గొన్నారు.

# ప్రధానివి నిరాధార ఆరోపణలు

- కెసిఆర్ ఎన్డీయేలో కలుస్తానన్నది పచ్చి అబద్ధం
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 3 (మనం న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ నిజామాబాద్ సభలో కెసిఆర్‌పై నిరాధార ఆరోపణలు చేయడం అత్యంత దుర్మార్గమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, శాసనసభ వ్యవహారాల శాఖ వేముల ప్రశాంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రధాని స్థాయి వ్యక్తి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పచ్చి అబద్ధాలు మాట్లాడడం అత్యంత హేయనీయమైందన్నారు. మంగళవారం నిజామాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ ఎన్డీయేలో కలుస్తానని చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. ఎన్డీయేలో కలవాలని బిజెపి బతిమిలాడితే, దేశాన్ని అమ్మే వారితో కలవమని కేసిఆర్ ఖరాఖండిగా చెప్పారన్నారు. నిజామాబాద్‌లో హెలికాప్టర్ దిగిన మోడీకి, కేసిఆర్ కట్టిన కలెక్టరేట్, కెటిఆర్ కట్టిన ఐటి టవర్ చూసి కన్నుకుట్టి ఇలాంటి వ్యాఖ్యలకు పాల్పడ్డారన్నారు. కెటిఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలంటే బిజెపి మద్దతు అవసరం లేదని, అసలు అసెంబ్లీలో వారి సంఖ్య ఎంత..? అని ప్రశ్నించారు. అబ్ కి బార్ కిసాన్ సర్కార్' నినాదం ప్రధాని గుండెల్లో దడపుట్టిస్తోందని, అందుకే




కేసిఆర్‌పై నిరాధార ఆరోపణలకు ఒడిగట్టారని ఎద్దేవా చేశారు. బిజెపి ఎన్ని కుట్రలు పన్నినా బిఆర్ఎస్ గెలుపు ఆపలేదని స్పష్టం చేశారు.

## ఇంజనీర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



ఆర్మూర్, సెప్టెంబర్ 3, (మనం న్యూస్): ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్‌లో ఇంజనీర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. స్థానిక కౌన్సిలర్ వరలక్ష్మి లింబాద్రిగౌడ్ అధ్యక్షతన శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఇంజనీర్ అసోసియేషన్ భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించి నిధులను మంజూరు చేశారు. స్థలం కేటాయించి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి ఇంజనీర్ అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, వైస్ చైర్మన్ మున్ను భాయ్, కమిషనర్ ప్రసాద్ చౌహన్, ఇంజనీర్లు గంగారెడ్డి, ఎం. గంగాధర్, సాయి బిల్డర్ జుగ్గే గంగా మోహన్, నర్సింగ్, శ్రీధర్, కే గంగాధర్, హజారి నగేష్, కర్తన్ ప్రకాష్, ప్రసాద్, భాస్కర్ రెడ్డి, రమేష్ రెడ్డి, దొండి ప్రణవ్ వర్మ, ప్రవనిత్, కలిముద్దీన్, రమేష్ బాబు, ప్రణయ్, ఇస్రాత్ అహమ్మద్, సూరజ్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సమాజానికి అండగా ఉంటా

- ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



ఆర్మూర్, అక్టోబర్ 3: (మనం న్యూస్)ఆర్మూర్ లోని బ్రాహ్మణ సమాజానికి తన వంతుగా సహాయ సహకారాలు అందించి అండగా ఉంటానని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో బ్రాహ్మణ సంఘం వారు ఏర్పాటుచేసిన సంఘ భవనానికి మంగళవారం ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. దేశంలోనే గర్వించే విధంగా యాదాద్రి నరసింహస్వామి క్షేత్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. పూజారులకు ప్రతినెల వేతనాలు చెల్లిస్తున్నారని చెప్పారు. తనను రెండుసార్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మరోసారి ఆశీర్వదించాలన్నారు. ఈ సంఘ భవనానికి, ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, కౌన్సిలర్ ఇనుగంటి వరలక్ష్మి లింబాద్రి గౌడ్, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రావు, సత్యం పంతులు, సంఘం అధ్యక్షులు దిగంబర రావు, గౌరవ అధ్యక్షుడు పింగళి రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి భీమ్ గల్ రాజు పంతులు, కోశాధికారి నరేందర్, కాళిదాస్ రావు, సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## సత్య సాయిబాబా సేవా భవనానికి భూమి పూజ



ఆర్మూర్, అక్టోబర్ 3: (మనం న్యూస్) ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్‌లో సత్య సాయిబాబా సేవా సమితి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి భూమి పూజ చేశారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సేవా సమితి వారికి స్థలంతో పాటు మొదటి విడతగా రూ.10 లక్షల రూపాయలను మంజూరు చేశారు. సత్య సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, మున్సిపల్ వైస్ చైర్మన్ మున్ను భాయ్, వార్డు కౌన్సిలర్ ఇనగంటి వరలక్ష్మి లింబాద్రిగౌడ్, శాల ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ లింగాగౌడ్, పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, టిఆర్ఎస్ నాయకుడు ఖాందేష్ శ్రీనివాస్, పండిత్ ప్రేమ్, సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, ఆర్మూర్ సత్యసాయి సేవాసమితి కన్వీనర్ గజానన రాజేశ్వర్, సాయి భక్తులు మహావీర్ చౌల్ గంగా మోహన్, రామ్ కిషన్, చౌల్ కుసుమ, జయశ్రీ, శ్రీదేవి, మమత, మానస, సంజన, సత్యసాయి యూత్ సభ్యులు శ్రీనివాస్, నరేష్, శ్రీధర్, శ్రీకాంత్, బాలవికాస్ విద్యార్థులు, సాయి భక్తులు పాల్గొన్నారు.

## ప్రీతి మృతి కేసులో సైఫ్‌కు ఊరట

వరంగల్, అక్టోబర్ 3 (మనం న్యూస్):అనస్థీషియా పీజీ మొదటి సంవత్సరం విద్యార్థిని ధరావత్ ప్రీతి మృతి కేసు విషయంలో నిందితుడిగా అభియోగం ఎదుర్కొంటున్న పీజీ సీనియర్ విద్యార్థి డాక్టర్ సైఫ్ సస్పెన్షన్‌ని తాత్కాలికంగా రద్దు చేసారు. ఈ మేరకు అతను తరగతులకు హాజరు కావడానికి అనుమతించినట్లు కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దివ్వెల మోహన్‌దాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 22న ప్రీతి ఆత్మహత్యాయత్నం, చికిత్స పొందుతూ తను మృతి చెందిన ఘటనలో కేఎంసీలో ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్‌దాస్ అధ్యక్షతన మార్చి 1న సుమారు మూడు గంటల పాటు 13మందితో జరిగిన యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశంలో నిందితుడిపై చర్యలకు తీర్మానిస్తూ నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ), యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)లకు నివేదిక అందజేసి, సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల పోలీసులు నిందితుడిపై కోర్టులో చార్జ్‌షీట్ సమర్పించిన సమయంలో తనను విచారించకుండానే యాంటీ ర్యాగింగ్ కమిటీ సంవత్సరకాలం పాటు సస్పెండ్ చేయడం సరైనది కాదని నిందితుడి తరుపు న్యాయవాది కోర్టుకు తెలియజేయడంతో కోర్టు కమిటీ తీర్మానాన్ని తప్పుబట్టింది.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



ఆర్మూర్, అక్టోబర్ 3, (మనం న్యూస్): నిజామాబాద్‌లో మోడీ సభ సందర్భంగా పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్‌తో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా కోలా వెంకటేష్ మాట్లాడుతూ మోడీని సంతోష పరచడం కోసం కెసిఆర్ ప్రభుత్వం కాంగ్రెస్ శ్రేణులను అక్రమంగా అరెస్టు చేయించిందన్నారు. తమ అరెస్టులతో బిజెపి, బిఆర్ఎస్‌ల దోస్తీ బహిర్గతమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇద్దరి మిత్రుల పాలనలు అంతమై, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఏర్పడుతాయని వేంకటేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## కేంద్ర మంత్రి ఆశిష్ మిశ్రాపై చర్యలు తీసుకోవాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన



కురవి, అక్టోబర్ 03, (మనం న్యూస్): లఖింపూర్ కేరిలో నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు మరణానికి కారణమైన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి ఆశిష్ కుమార్ మిశ్రాపై చట్టరిత్యా కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ కే యం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రంలోని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నల్లపు సుధాకర్ మాటాడుతూ దేశంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి రైతులకు లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, దేశంలోని రైతులను అన్ని విధాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్కె మల్సూర్, సిఐటియుమండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్, కట్ల కృష్ణయ్య, చల్లగొలి మల్లయ్య, కొండ బత్తుల వెంకన్న, బొజ్జ శ్రీను, పాశం వెంకన్న, గంధసిరి పద్మ, నిమ్మ శెట్టి యశోద, భానోత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాలేజీ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు రాష్ట్రపతిని ఆహ్వానించిన వివేక్ వెంకట స్వామి

న్యూఢిల్లీ, అక్టోబర్ 3 : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ డా.వివేక్ వెంకటస్వామి భేటీ అయ్యారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని బీఆర్ అంబేద్కర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని రాష్ట్రపతి ముర్మును వివేక్ వెంకటస్వామి ఆహ్వానించారు. అంబేద్కర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ స్థాపించి 50 ఏళ్లు పూర్తైందని రాష్ట్రపతికి వివరించారు. 1973లో అప్పటి రాష్ట్రపతి వివి గిరి ప్రారంభించారని తెలిపారు. పేద విద్యార్థులకు క్యాపిటేషన్ ఫీజు లేకుండా.. కార్పొరేట్ విద్యకు ధీటుగా నాణ్యమైన విద్య అందాలన్నదే తమ తండ్రి కాకా వెంకటస్వామి స్వప్నమని చెప్పారు. ఆయన ఆశయ సాధన దిశగా కాకా అంబేద్కర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ పయనిస్తున్నాయని వివరించారు. రెండేళ్ల క్రితం ఇంటర్మీడియట్‌లో 2,4,7,8 ర్యాంకులు, ఎల్ఎల్ఎమ్‌లలో అగ్రభాగంలో అంబేద్కర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ విద్యార్థులు నిలిచారని తెలిపారు.

## జ్వరాలతో అల్లాడుతున్న పల్లెలు

భద్రాచలం, అక్టోబర్ 3, (మనం న్యూస్): చినుకుపడితే ఏజెన్సీ గిరిజనులకు వణుకు పుడుతుంది. మన్యం పడకేస్తుంది. వైరల్ జ్వరాలతో పాటు మలేరియా, డెంగీ, విష జ్వరాలతో ఇక్కడి ప్రజలు అల్లాడి పోతుంటారు. ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడుపుతారు. వర్షాలు ప్రారంభమయ్యాయి. ఏజెన్సీ గ్రామాల్లో వందల సంఖ్యలో జనం వైరల్ జ్వరాలతో ఆసుపత్రులకు వస్తున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాల్సిన సమయం ఇది.వర్షాకాలం భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో మలేరియా, డెంగీలతో పాటు సాధారణ జ్వరాలు విజృంభిస్తున్నాయి.. ప్రతీ ఏటా వందల సంఖ్యలో మలేరియా కేసులు నమోదవు తున్నాయి. వైద్యం సకాలంలో అందకపోతే ప్రాణాలను హరించే ప్రమాదకరమైన మలేరియా, డెంగ్యూ జ్వరం కొండరెడ్డి, గిరిజనులకు శాపంగా మారింది. ఏజెన్సీలో మలేరియా మహమ్మారిపై మనం దినపత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం ..

### సీజనల్ జ్వరాలు ప్రారంభం

ఇటీవల వర్షాలకు సీజనల్ జ్వరాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం రోజుకు పదుల సంఖ్యలో సీజనల్ జ్వరాలు వస్తున్నాయి. ప్రతీ ఏడాది వర్షాలు పడ్డాక ముందుగా వైరల్ ఫీవర్లతో ప్రారంభమై ఒక్కసారిగా మలేరియా, డెంగ్యూ విజృంభిస్తోంది. గత అనుభవాలు గిరిజనులను భయపెడుతున్నాయి. ప్రధానంగా అటవీ ప్రాంతంలోని వృక్షాలను, తుప్పులను, కొండవాగులు, గ్రామాల్లోని మురికిగుంటలు, చెత్తాచెదారాల వద్ద ఈ దోమలు అధికంగా ఉంటున్నాయి. అక్కడే స్థిర నివాసాలను ఏర్పాటు చేసుకుని వృద్ధి చెందుతున్నాయి. అటవీ ప్రాంతంలోకి వెళ్లే కొండరెడ్డి, గిరిజనులకు ఈ దోమ కాటు తప్పడం లేదు. కొండ ప్రాంతాలతో పాటు పల్లెల్లో కూడా మలేరియా డెంగ్యూ జ్వరాలు బాధితులు ఎక్కువవుతున్నారు. అయితే జ్వరం వచ్చినా చిన్నపాటి నీరసంగా భావించి వారు వారివారి పనుల్లో నిమగ్నమవుతుంటారు. జ్వర తీవ్రత పెరిగి లేవలేని స్థితిలో ఆసుపత్రులకు వెళ్తుంటారు. ఇదే ప్రమాదకరంగా మారుతోంది. ఇప్పటికే చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో ప్రతి గ్రామంలో జర పీడితులు వందల్లో ఉన్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.



## ఇల్లందులో గడప గడపకూ కాంగ్రెస్

- పాల్గొన్న జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య
- గృహాలు లేని నిరుపేదలతో ప్రత్యేకంగా ముచ్చటించిన జెడ్పీ చైర్మన్
- ఇంటింటికి కాంగ్రెస్ 6 వారంటీ కార్డులు



ఇల్లందు, అక్టోబర్ 03, (మనం న్యూస్): ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామ పంచాయతీలో స్థానిక సర్పంచ్. పాయం స్వాతి, మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్. కోరం కనకయ్య పాల్గొన్నారు. బాలాజీ నగర్ గ్రామ పంచాయతీలో గడప గడపకూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి స్థలంతో పాటుగా,ఐదు లక్షల రూపాయలు కేటాయింపు చేస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ. బీమా. పథకం ద్వారా పది లక్షల రూపాయలతో మెరుగైన వైద్య సేవలందిస్తామని, చేయూత పథకం ద్వారా ఒంటరి మహిళకు ప్రతీనెలా నాలుగువేల రూపాయల పింఛన్ అందచేస్తామని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతీనెలా 2,500 రూపాయలు అందజేత, రైతు బరోసా పథకం ద్వారా రైతులతో పాటుగా కౌలు రైతులకు ప్రతియేటా 15,000 రూపాయలతో పాటుగా వరిపంటకు 500రూపాయల బోనస్ అందజేస్తామని తెలిపారు. యువవికాసం పథకం ద్వారా ప్రతీ మండలంలో విద్యా భరోసా కార్డులు ఏర్పాటుచేసి, మెరుగైన విద్య కోసం 5 లక్షల రూపాయలు సహాయం అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు,మండల ప్రధాన కార్యదర్శి ఆరెం కిరణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ .ఎదళ్ళపల్లి అనసూర్య, మండల సర్పంచులు పాయం స్వాతి, కల్తీ పద్మ, పాయం లలిత, తాటి చుక్కమ్మ, ఛాట్ల భాగ్యమ్మ, ఎంపీటీసీలు మండల రాము,పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, తాటి యశోద, ఉప సర్పంచ్ తాటి రాంబాబు, మహిళా నాయకురాళ్ళు బానోత్ శారద,స్వరూప, చెంచమ్మ,పద్మావతి, మదారమ్మ, శాంతమ్మ,నాగమ్మ, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస రావు, పాయం ఆంజనేయులు, ఊరుగొండ ధనుంజయ్, కాకటి భార్గవ్,ఆముదాల ప్రసాద్, రావూరి సతీష్,ప్రసన్న కుమార్ బాబురావు, అరకల రాజయ్య, తాటి బిక్షం, కిన్నెర నర్సయ్య, చెన్నూరి కృష్ణ, బానోత్ రాంబాబు, రావిషెట్టి పోషయ్య, బొల్లి రామారావు వెంకట నారాయణ వెంకటేశ్వర్లు పండు తోటా కుమార్ కోరం నాగేశ్వరరావు మూడు నవీన్ బుక్కా శంకర్ బండి సుధాకర్ బి ఎల్ సుధాకర్ గండూరి హుస్సేన్ వజ్రా చరణ్ భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కే మరోసారి అవకాశం ఇవ్వండి

- కేసీఆర్ ప్రభుత్వంపై ఓవైసీ ప్రశంసలు

హైదరాబాద్, అక్టోబర్ 3 (మనం న్యూస్): పాతబస్తీ.. ఒకప్పుడు ఈ పేరు వినడానికి.. ఇక్కడికి పోలీసులు రావడానికి భయపడేవారు. కానీ అలాంటి పాతబస్తీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలతో ఏకంగా ఐటీ టవర్స్ నిర్మించి.. అభివద్ధికి బాట వేసింది. పాతబస్తీలోని సమస్యలకు పరిష్కారం దిశగా.. అక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. ఇటీవల జరిగిన ఐటీ టవర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ.. రాష్ట్ర ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మధ్యకాలంలో ఎంఐఎం నేతలు ప్రతీ కార్యక్రమం లోనూ సీఎం కేసీఆర్‌ను ఆకాశానికి ఎత్తుతున్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో చేసిన అభివద్ధిని ప్రస్తావిస్తూ మరోసారి బీఆర్ఎస్ పార్టీను గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నారు. అటు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సైతం ఎక్కడికి వెళ్లినా.. ముందుగా కేసీఆర్ చేసిన అభివద్ధిని ప్రశంసిస్తూనే సభను ప్రారంభిస్తున్నారు. రాష్ట్రాన్ని ఇంతగా అభివద్ధి చేసిన బీఆర్ఎస్‌కు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఒక బ్లాక్ మెయిలర్ ఉన్నాడని, మరొకరు మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నారని, వారికి అవకాశం ఇస్తే రాష్ట్ర ప్రశాంతతకు భంగం కలుగుతుందని అసదుద్దీన్ ధ్వజమెత్తారు. ప్రజల కష్టాలు తీరుస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. పంపుసెట్ల వినియోగంలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో సీఎం కేసీఆర్ నిలబెట్టారని.. చేపలు, గొర్రెల పెంపకంలో రాష్ట్రం రెండో స్థానంలో ఉందని ఓవైసీ అన్నారు. మైనార్టీల కోసం కేసీఆర్ ఎంతో కషి చేశారని, మరోసారి కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం



ఉందని పేర్కొన్నారు అసదుద్దీన్ ఓవైసీ. ముస్లింలకు మైనార్టీ స్కాలర్‌షిప్‌లు, శ్మశాన వాటికల కోసం 125 ఎకరాల ల్యాండ్లు, పాతబస్తీలో ఐటీ టవర్, మైనార్టీ లోన్లు ఇవన్నీ తెలంగాణ ముఖ్యమంత్రి మంచి మనసుకు నిదర్శనమని ఓవైసీ అన్నారు. ఒకప్పుడు పాతబస్తీ అంటేనే భయపడేవాళ్లు, ఇక్కడికి ఎవరూ వచ్చేవారు కూడా కాదు.. అలాంటి పాతబస్తీలో అభివద్ధికి కేసీఆర్ ముందుకొచ్చారని చెప్పుకొచ్చారు. ఒక పార్టీలో బ్లాక్‌మెయిలర్‌కు అధికార పగ్గాలు ఇస్తే రాష్ట్రం నాశనం అవుతుందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలంటూ అసదుద్దీన్ హెచ్చరించారు. మరో పార్టీ నేత మతవిద్వేషాలను రెచ్చగొడుతుంటారని, వీరు అధికారంలోకి వస్తే తెలంగాణలో శాంతి భద్రతలు సర్వనాశనం అవుతాయని అసద్ అన్నారు. పాతబస్తీలో జరిగిన ఐటీ టవర్ శంకుస్థాపన కార్యక్రమంలో ఓవైసీ ఈ వ్యాఖ్యలు చేసి తెలంగాణ వ్యాప్తంగా పొలిటికల్ హీట్ పెంచుతూనే రెండు ప్రముఖ పార్టీల అగ్రనేతలకు చురకలు అంటించారు. ఈ వ్యాఖ్యలపై ఇతర పార్టీల నేతలు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

జనరల్
www.manamnews.com
epaper.manamnews.com
బుధవారం | హైదరాబాద్
04 | 10 | 2023
Follow :
@Manamnews
మనం 11

## మేం శంకుస్థాపనలే కాదు.. పూర్తి కూడా చేస్తాం..

• ఇదే మా వర్క్ కల్చర్ : ప్రధాని మోదీ

తెలంగాణ ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు ప్రధాని నరేంద్రమోదీ. అందుకే రామగుండంలో 800 మెగావాట్ల ఎన్టీపీసీని ప్రారంభించుకున్నామని చెప్పారు. త్వరలో టీటీపీపీ రెండో దశ కూడా ప్రారంభించుకుందామని తెలిపారు. నా కుటుంబ సభ్యుల్లారా అంటూ తెలుగులో ప్రసంగించిన మోదీ.. బీజేపీ ప్రభుత్వం శంకుస్థాపనలే కాదు.. వాటిని పూర్తి కూడా చేస్తుందన్నారు. ఇది మా వర్క్ కల్చర్ అంటూ చెప్పుకొచ్చారు. త్వరలో భారతీయ రైల్వే వంద శాతం ఎలక్ట్రిఫికేషన్ పూర్తవుతుందన్నారు ప్రధాని మోదీ. దేశంలో వైద్యపరమైన సమస్యలు అధిగమించేందుకు 9 ఏండ్లుగా పనిచేస్తున్నామని వెల్లడించారు. బీబీనగర్‌లో నిర్మిస్తున్న ఎయిమ్స్ నిర్మాణ పనులు తెలంగాణ ప్రజలు చూస్తున్నారని గుర్తు చేశారు. అటు హాసన్ చర్లపల్లి ఎల్పీజీ పైప్ లైన్ ద్వారా ఖర్చు తగ్గుతుందని చెప్పారు.

# తెలంగాణ బీఆర్ఎస్ జాగీరు కాదు



నిజామాబాద్, అక్టోబర్ 3 (మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చేలా ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా.. రాబోయే శాసనసభ ఎన్నికల్లో బిజెపి పక్షాన నిలిచి, కుటుంబ పాలనను తరిమికొట్టండి.. అంటూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ సొంత జాగీరుగా వ్యవహరిస్తోన్న బిఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. ఎన్డీయేలో చేర్చుకోవాలని కెసిఆర్ ఆరాటపడ్డారని, ఆయన కిలాడీ తనం గుర్తించి తాము పక్కనబెట్టామని, కెటిఆర్‌ను సిఎం చేసేందుకు బిజెపి మద్దతు కోరారని ఆ సమయంలోనూ తాము తిరస్కరించామని మోడీ చెప్పారు. అదే అక్కసుతో అప్పుడు బిజెపి కోసం పరితపించిన కెసిఆర్, కెటిఆర్‌లు ఇప్పుడు బురదజల్లే కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన బహిరంగ సభ ప్రధాని మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల తీరుపై నిప్పులు చెరిగారు. కుటుంబ పాలన రాష్ట్రంతో పాటు యావత్ దేశానికే ప్రమాదకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కుటుంబ దోపిడీ పాలన కొనసాగుతుందని, కెసిఆర్, ఆయన కొడుకు, బిడ్డ, అల్లుడుతో పాటు కుటుంబ సభ్యులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒకే గూటికి చెందిన పక్షులేనని, లోపాయికారి ఒప్పందాల వల్ల కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు పలికిన విషయం బహిర్గతమైందన్నారు. గతంలో ప్రధానమంత్రి చేస్తున్న అభివృద్ధి పనులు చాలా బాగున్నాయనీ, హైదరాబాద్‌తో పాటు ఢిల్లీలో ఘన స్వాగతం పలికిన కెసిఆర్ తన కొడుకును ముఖ్యమంత్రి కావాలనుకున్నారని, దాన్ని తాము తిరస్కరించినందుకు నా కళ్లల్లోకి చూసేందుకు ఆయనలో వణుకు పుడుతోందన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసే ఉద్దేశ్యం బిజెపికి లేనందునే బిఆర్ఎస్ మద్దతును తిరస్కరించినట్లు మోడీ స్పష్టం చేశారు.

తెలంగాణలోని యువతకు ఉద్యోగాల కల్పనలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పరంగా తెలంగాణ పురోగతికి సహకారం అందిస్తూ వస్తున్నామని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదని అసత్య ప్రచారాలు సాగిస్తోందన్నారు. హైదరాబాద్‌ను నిజాం పాలన నుండి విముక్తి కల్పించిన బిడ్డ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయన అడుగుజాడల్లో తెలంగాణ సంక్షేమం కోసం తాను పనిచేస్తున్నట్లు మోడీ ప్రకటించారు. తెలంగాణ ఏర్పాటులో వేలాది మంది ఆత్మ బలిదానం చేసుకున్నా, ప్రతిఫలం మాత్రం ఒక్క కుటుంబం పొందుతోందని, వారి కుటుంబ పాలనకు స్వస్తి పలకాలంటే ఖచ్చితంగా ఒక్కసారి బిజెపికి అధికారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి పేరుతో కుట్రల కూటమి కడుతుందని, ప్రజలు జాగ్రత్త ఉండాలని ఆయన సూచించారు. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ నుండి కూడా ముప్పు పొంచి ఉందనీ, ప్రజలు వారి భరతం పట్టాలంటే ఖచ్చితంగా బిజెపి అధికారం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ విధానాలు దక్షిణ భారత దేశానికి చేటు కలిగించే విధంగా ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రజలంతా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పట్ల అప్రమత్తంగా ఉంటూ, సంక్షేమం, అభివృద్ధితో మిళితమైన పాలనే ధ్యేయంగా ముందుకు సాగుతోన్న బిజెపికి పూర్తి స్థాయిలో మద్ధతు పలకాలని మోడీ పిలుపునిచ్చారు.

## కేసీఆర్ ఫ్యామిలీ అవినీతి మొత్తాన్ని కక్కిస్తా : ఒక్క ఛాన్స్ ఇవ్వాలన్న మోదీ

సీఎం కేసీఆర్ ఫ్యామిలీని టార్గెట్ చేశారు ప్రధాని మోదీ. రెండు సార్లు.. పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్న కేసీఆర్ ఫ్యామిలీ చేసిన అవినీతిని కక్కిస్తానని.. తెలంగాణ ప్రజల కాళ్ల దగ్గర.. కేసీఆర్ అవినీతి సొమ్మును పెడతానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు మోదీ. నిజామాబాద్‌లో జరిగిన బీజేపీ భారీ బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ.. ఈ వ్యాఖ్యలు చేయటం సంచలనంగా మారింది. తెలంగాణ వచ్చింది.. తెచ్చుకున్నది ప్రజల బాగోగుల కోసం అని.. కేసీఆర్ కుటుంబం కోసం కాదంటూ కామెంట్స్ చేశారు మోదీ. బీఆర్ఎస్ పార్టీ దోచుకున్న సొమ్మునంతా లెక్కతీస్తా.. నాపై నమ్మకం ఉంచి తెలంగాణలో బీజేపీకి ఒక్క అవకాశం.. ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ప్రజలను కోరారు మోదీ. ప్రతి విషయంలో తెలంగాణ జనానికి బీజేపీ అండగా ఉంటుందని.. ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం బీజేపీ కట్టుబడి ఉందన్నారు మోదీ. తెలంగాణలో కుటుంబ పాలన నడుస్తుందని.. కేసీఆర్, అతని కొడుకు, బిడ్డ, అల్లుడుతో పాటు రాష్ట్రాన్ని దోచుకోవటానికి ఎవరూ మిగల్లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు మోదీ.

## కేంద్ర నిధులను బీఆర్ఎస్ సర్కార్ లూటీ చేస్తోంది : మోదీ

తెలంగాణ అభివృద్ధి కోసం బీజేపీ కట్టుబడి ఉందన్నారు ప్రధాని మోదీ. రాష్ట్రంలో ఆస్పత్రులు, కొత్త రైల్వే లైన్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఎంతో మంది బలిదానాలతో తెలంగాణ సాకారమైందన్న మోదీ.. రాష్ట్ర ప్రజల సంపదను ఓ కుటుంబం దోచుకుంటోందని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన ప్రతిఫలాన్ని ఒక కుటుంబమే అనుభవిస్తోందని, కేసీఆర్, ఆయన కుమారుడు, కుమార్తె, అల్లుడు మాత్రమే ధనికులయ్యారని ఆరోపించారు. తెలంగాణ యువత కుటుంబ పాలనకు మరో అవకాశం ఇవ్వొద్దని మోదీ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న మోదీ.. ఇందూరు గిరిరాజ్ కళాశాలలో ఏర్పాటు చేసిన బీజేపీ జనగర్జన సభలో ప్రసంగించారు. దేశం మొత్తం కాంగ్రెస్ పార్టీని విస్మరిస్తోందన్నారు మోదీ. బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ చీకటి పొత్తు పెట్టుకుందన్నారు. కేంద్రం ఇచ్చే నిధులను బీఆర్ఎస్ సర్కార్ లూటీ చేస్తోందని ఆరోపించారు. కర్నాటకలో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ నిధులు పంపిందన్నారు. తెలంగాణ ప్రజలను దోచి.. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ కు నిధులు ఇస్తోందని ఆరోపించారు. వందకు వందశాతం నిజం చెప్పడానికే తాను తెలంగాణకు వచ్చానన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని దోపిడి స్వామ్యంగా మార్చారని, ప్రజాస్వామ్యాన్ని కుటుంబ స్వామ్యంగా మర్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం కబ్జా పెట్టిందన్నారు. కుటుంబ పాలనతో యువత నష్టపోతోందన్నారు. తెలంగాణ యువకులకు ఎలాంటి అవకాశం దొరకడం లేదన్నారు. సామాన్యుల గురించి ఆలోచించి పని చేసేది ఒక్క బీజేపీ పార్టీనే అని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓటమి ఖాయం.. పోవడం ఖాయం అన్నారు. బీఆర్ఎస్.. కాంగ్రెస్‌కు బీ టీమ్‌గా మారిందన్నారు మోదీ.

## కుటుంబ సభ్యుల్ని ధనవంతుల్ని చేసుకోవడం తప్ప..

## తెలంగాణకు కేసీఆర్ చేసిందేమీ లేదు : మోదీ

తెలంగాణ బీఆర్ఎస్ పేరుతో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రాష్ట్రంలో ఉన్నత స్థాయి పదవుల నుంచి కింద స్థాయి పదవుల వరకు అన్నీ కేసీఆర్ కుటుంబ సభ్యులు, కొడుకు, కూతురు, బంధువులకు అప్పగించి..తెలంగాణను అన్నీ విధాలుగా దోచుకుంటున్నారని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను లూటీ చేసిందని విమర్శించారు. తెలంగాణ ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన కేసీఆర్.. తన కుటుంబ సభ్యుల్ని ధనవంతుల్ని చేసుకోవడం తప్ప రాష్ట్రాభివృద్ధిని గాలికి వదిలేశారని మోదీ ఆరోపించారు. తెలంగాణ ప్రజల్లో ఎంతో శక్తిసామర్థ్యాలు, తెలివితేటలు ఉన్నాయన్నారు. ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్ అందించిన ఘనత తెలంగాణదే అని మోదీ కొనియాడారు. భారత్ మాతాకీ జై అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ.. రూ.8వేల కోట్లకు పైగా పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశామన్నారు. ఎన్టీపీసీ పవర్ ప్లాంట్ ను ప్రారంభించామని... రామగుండంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్ లో తెలంగాణాకే అధిక విద్యుత్ వాటా దక్కుతుందని చెప్పారు. తాను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును తానే ప్రారంభించానని తెలిపారు. నిజామాబాద్ మహిళలు తనకు అపూర్వ స్వాగతం పలికినందుకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఇండియా కూటమి, కాంగ్రెస్ మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ కాకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. బయట మహిళా బిల్లుకు మద్దతు తెలుపుతాం అంటూ.. లోపల కుట్రలు చేశారని విమర్శించారు. దేశ మహిళలు ఇచ్చిన శక్తి వల్లే మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్ చేయగలిగానన్నారు.





## నెర వేరిన కల.. సిద్దిపేటలో రైలు పరుగులు..

సిద్దిపేట జిల్లా ప్రజల కల నెరవేరింది. ఎన్నో ఏండ్ల నుంచి వస్తుంది వస్తుంది అనుకుంటున్న రైలు ఎట్టకేలకు కూత పెట్టింది. దశాబ్దాల వాంఛ అక్టోబర్ 3వ తేదీన సాకారం అయింది. సిద్దిపేట, సికింద్రాబాద్ మధ్య నడిచే పుష్ పుల్ రైలుకు వర్చువల్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోదీ జెండా ఊపి ప్రారంభించారు.

మార్గం ఇదే.. సికింద్రాబాద్ -మన్మాడ్ వెళ్లే మార్గంలో మెదక్ జిల్లా మనోహరాబాద్ నుంచి రైల్వేలైన్ సిద్దిపేట జిల్లాకు ప్రారంభమవుతుంది. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, సిద్దిపేట మీదుగా సిరిసిల్ల, వేములవాడ, బోయినపల్లి వరకు ఈ మార్గం ఉంటుంది. బోయినపల్లి నుంచి కరీంనగర్ జిల్లాలోని వెదిర మీదుగా పెద్దపల్లి- నిజామాబాద్ వెళ్లే మార్గంలో కొత్తపల్లి దగ్గర ఈ రైల్వే లైన్ కలుస్తుంది.

టైమింగ్స్ ఇవే.. 07483 నెంబర్ గల ప్యాసింజర్ రైలు..సిద్దిపేటలో ఉదయం 6.45 గంటలకు బయలుదేరి 10.15 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది. ఆ తర్వాత సికింద్రాబాద్‌లో 07484 నెంబర్ గల రైలు సికింద్రాబాద్ నుంచి ఉదయం 10.35 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 1.45 గంటలకు సిద్దిపేట చేరుకుంటుంది. తిరిగి సిద్దిపేటలో మధ్యాహ్నం 2.05 గంటలకు బయలుదేరి..సాయంత్రం 5.10గంటలకు సికింద్రాబాద్కు చేరనుంది. సాయంత్రం 5.45 గంటలకు సికింద్రాబాద్లో బయలుదేరనున్న రైలు.. సిద్దిపేటకు రాత్రి 8.40 గంటలకి చేరుకుటుంది.

**ఈ స్టేషన్లలో రైలు ఆగనుంది..**

సికింద్రాద్ నుంచి సిద్దిపేటకు రైలు మార్గం మొత్తం 116 కిలోమీటర్ల మేర ఉండనుంది. సికింద్రాబాద్లో బయలుదేరనున్న ప్యాసింజర్ రైలు.. మల్కాజిగిరి, కెవలరీ బ్యారక్స్, బొల్లారం, గుండ్లపోచంపల్లి, మేడ్చల్, మనోహరాబాద్, నాచారం, బేగంపేట, గజ్వేల్, కొడకండ్ల, లకుడారం, దుద్దెడ, సిద్దిపేట స్టేషన్స్‌లో ఆగనుంది. సికింద్రాబాద్ నుంచి సిద్దిపేట వరకు రైలు ఛార్జీ రూ. 60గా ఉండనున్నట్లు తెలుస్తోంది.

మనోహరాద్ కొత్తపల్లి రైల్వే లైన్ పనులు నాలుగైదు దశల్లో పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధి చేశారు అధికారులు. ఇందులో భాగంగా ఈ రైల్వేలైన్ నిర్మాణం మెదక్ జిల్లాలో 9.30 కి.మీ, సిద్దిపేట జిల్లాలో 83.40 కి.మీ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 37.80 కి.మీ, కరీంనగర్ జిల్లాలో 20.86 కి మీ ఉండనుంది. మొత్తంగా 151.36 కిలోమీటర్ల రైల్వేలైన్ నిర్మాణం చేస్తారు. నాలుగు జిల్లాల్లో మొత్తం 15 రైల్వే స్టేషన్లు నిర్మించనున్నారు.

తొలి దశలో భాగంగా సిద్దిపేట మనోహరాబాద్ రైల్వే లైన్ పూర్తయింది. 116 కిలో మీటర్ల రైల్వే లైన్ పూర్తి కావడంతో రైలు పరుగులు పెట్టింది. ఈ సందర్భంగా దశాబ్దాల సిద్దిపేట ప్రజల కల సాకారమైనందుకు తనకు సంతోషంగా ఉందని ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ తెలిపారు.

### ప్రధాని మోదీ చేసిన ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు

ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 3వ తేదీన మంగళవారం నిజామాబాద్లో పర్యటించారు. మొత్తం రూ.8,021 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

రామగుండంలో 800 మెగావాట్ల ఎన్టీపీసీ రూ. 6,000 కోట్లతో చేపట్టిన పవర్ ప్రాజెక్టు జాతికి అంకితం

రూ. 1,200 కోట్లతో మనోహరాబాద్ -సిద్దిపేట 76 కి.మీ కొత్త రైలు మార్గం ప్రారంభం

రూ. 305 కోట్లతో మన్మాడ్ -ముద్కేడ్ - మహబూబ్నగర్ - డోన్ మధ్య చేపట్టిన రైల్వేలైన్ల విద్యుదీకరణ ప్రాజెక్టు ప్రారంభం:

సిద్దిపేట -సికింద్రాబాద్ మార్గంలో తొలి రైలు సర్వీసు ప్రారంభం

రూ. 1,360 కోట్లతో 496 బస్తీ దవాఖానాల ఏర్పాటు

ఆయుష్మాన్ భారత్ కింద పలు జిల్లా కేంద్రాల్లో 50 పడకలతో నిర్మించబోయే 20 క్రిటికల్ కేర్ విభాగాల పనుల ప్రారంభం

పవర్, హెల్త్, రైల్వే ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన

రూ.1369కోట్లతో హెల్త్ సెంటర్స్కు భూమిపూజ

## కెనడాకు భారత్ అల్టిమేటం

న్యూఢిల్లీ, అక్టోబర్ 3: ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకేసులో భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. భారత్లో వారి దౌత్య కార్యాలయ సిబ్బంది సంఖ్యను తగ్గించుకోవాలని కెనడాకు భారత ప్రభుత్వం అల్టిమేటం జారీ చేసినట్లు తెలుస్తోంది. అక్టోబర్ 10లోగా దాదాపు 40 మంది దౌత్య సిబ్బందిని వెనక్కి పిలిపించుకోవాలని ఒట్టావాకు చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఫైనాన్షియల్ టైమ్స్ కథనం వెల్లడించింది. దౌత్య సిబ్బంది సంఖ్యలో సమానత్వం ఉండాల్సిన అవసరం ఉందని భారత్ గతంలోనూ కెనడాకు సూచించిన విషయం తెలిసిందే. ఇటీవల నిజ్జర్ హత్యపై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన భారత విదేశాంగ శాఖ .. ఢిల్లీలోని కెనడా దౌత్య వేత్తల అంశాన్నికూడా ప్రస్తావించింది. ఒట్టావాలోని భారత దౌత్య సిబ్బంది సంఖ్యతో పోలిస్తే ఢిల్లీలోని కెనడా దౌత్య సిబ్బంది సంఖ్య చాలా ఎక్కువగా ఉందని,దాన్ని సమస్థాయికి తీసుకురావాలని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.ఈ క్రమంలోనే తాజాగా భారత్.. దౌత్య సిబ్బందిని తగ్గించుకోవాలని కెనడాకు డెడ్లైన్ విధించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఢిల్లీలో కెనడాకు చెందిన 62 మంది దౌత్య సిబ్బంది ఉన్నారు. అందులో 41 మందిని ఒట్టావా వెనక్కి పిలిపించుకోవాలని చెప్పినట్లు సమాచారం. అక్టోబర్ 10లోగా ఈ ప్రక్రియ పూర్తి కావాలని ఢిల్లీ స్పష్టం చేసిందట. ఆ తేదీ తర్వాత కూడా అదనంగా ఉన్న సిబ్బందికి దౌత్యపరమైన రక్షణను తొలగిస్తామని భారత్ హెచ్చరించినట్లు ఆ కథనం వెల్లడించింది. అయితే ఈవార్తలపై అటు కెనడా విదేశాంగ శాఖనుంచి కానీ, ఇటు భారత ప్రభుత్వంనుంచి కానీ ఎలాంటి స్పందనా రాలేదు. నిజ్జర్ హత్య కేసులో భారత ఏజంట్ల హస్తముందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలతో ఈ దౌత్యవివాదం రాజుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత రెండు దేశాల మధ్య అనేక కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. అయితే దౌత్యవేత్తల సంఖ్యను తగ్గించుకోవాలని అల్టిమేటం ఇవ్వడం వల్ల ఇరు దేశాల మధ్యదౌత్యపరంగా నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడానికి తోడ్పడకపోగా, వివాదం మరింత సంక్లిష్టం చేస్తుందని విదేశీ వ్యవహారాలు, అంతర్జాతీయ వాణిజ్యంపై కెనడా సెనేట్ కమిటీ ఛైర్మన్ పీటర్ బెహెమ్ వ్యాఖ్యానించినట్లు ఆ పత్రిక పేర్కొంది.

## జర్నలిస్టుల ఇళ్లలో సోదాలు!

• ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు భారీగా స్వాధీనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 3 (మనం న్యూస్): ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ న్యూస్ క్లిక్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ న్యూస్ పోర్టల్‌కు చైనా నుంచి భారీగా నిధులు అందుతున్నాయంటూ ఇటీవలే వచ్చిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. దీనిపై ఈ ఏడాది ఆగస్టు 17న యూఏపీఏలోని యాంటీ టెర్రర్ లా, అన్‌లాఫుల్ యాక్టివిటీస్ చట్టం కింద కేసులు నమోదయ్యాయి. ఈ ఆరోపణలపై తాజాగా ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దీనిలో భాగంగా పలువురు జర్నలిస్టుల ఇళ్లలో సోదాలు జరిపారు. న్యూస్‌క్లిక్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తోన్న పలువురు ఉద్యోగులు, జర్నలిస్టుల ఇళ్లలో మంగళవారం ఉదయం ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ విభాగం అధికారులు సోదాలు చేపట్టారు. అలాగే స్థానికంగా ఉన్న న్యూస్‌క్లిక్ కార్యాలయంతోపాటు ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్ సహా ఏకకాలంలో దాదాపు 100 ప్రదేశాల్లో దాడులు చేశారు. ఈ దాడుల్లోపెద్ద ఎత్తున ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లను ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే హార్డ్ డిస్క్‌లు కూడా పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరెట్ షేర్ చేసిన ఇన్‌పుట్‌ల ఆధారంగా సోదాలు చేశారు.న్యూస్‌క్లిక్‌తో సంబంధం ఉన్న కొంతమంది జర్నలిస్టులను లోధీ రోడ్ స్పెషల్ సెల్ కార్యాలయానికి తీసుకువచ్చారని, అయితే ఇంతవరకూ ఎవరినీ అరెస్ట్ చేయలేదని అధికారులు తెలిపారు. న్యూస్‌క్లిక్‌లోని జర్నలిస్టుల్లో ఒకరైన అభిసార్ శర్మ మాట్లాడుతూ.. ఢిల్లీ పోలీసులు తన ఇంటికి వచ్చి ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ వారు విచారించిన కొంతమంది న్యూస్‌క్లిక్ జర్నలిస్టులను 25 రకాల ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. షాహీన్ బాగ్ నిరసనలు, రైతుల నిరసనలు, ఈశాన్య నిరసనలు, వారి విదేశీ ప్రయాణ వివరాలకు సంబంధించిన ప్రశ్నలు అధికారులు అడిగారు. న్యూస్‌క్లిక్‌కు ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అధికారిక నివాసంలో కూడా ఢిల్లీ పోలీసులు సోదాలు నిర్వహించారు. అలాగే సీపీఎం ఉద్యోగి నారాయణ ఇంటిపై కూడా దాడి జరిగింది. నారాయణ్ కొడుకు న్యూస్ క్లిక్‌లో ఉద్యోగి కావడంతో అతని ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అయితే వారు దేని విషయమై దర్యాప్తు చేస్తున్నారో తమకు తెలియదని, ఇది మీడియా దష్టిని ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నమని, దీని వెనుక ఉన్న కారణాన్ని దేశం తెలుసుకోవాలంటూ సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. కాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మూడేళ్ల దర్యాప్తులో రూ. 38.05 కోట్ల మేరకు విదేశీ నిధులను న్యూస్‌క్లిక్ సేకరించినట్లు వెల్లడైంది. అమెరికన్ మిలియనీర్ నెవిల్లే రాయ్ సింఘమ్ తరపున న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి భారీగా నిధులు అందినట్లు ఈడీ ధర్యాప్తులో బయటపడింది. నెవిల్లే చైనా కమ్యూనిస్ట్ పార్టీతో సంబంధాలు కలిగి ఉన్నారని ఆరోపించారు. దీంతో ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలోనే న్యూస్‌క్లిక్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసి ఈ మేరకు దర్యాప్తు చేపడుతోంది.

## నాందేడ్ ఆస్పత్రిలో మరో ఏడుగురు రోగుల మృతి

ముంబై, అక్టోబర్ 3: మహారాష్ట్ర లోని నాందేడ్ ప్రభుత్వ ఆస్పత్రిలో మృతుల సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తోంది. సోమవారం 24 గంటల వ్యవధిలో 12 మంది శిశువులు, చిన్నారులు సహా 24 మంది రోగులు చనిపోగా, అర్ధరాత్రి మరో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో నలుగురు చిన్నారులున్నారు. దీంతో ఆస్పత్రిలో గడిచిన 48 గంటల వ్యవధిలో మరణించిన వారి సంఖ్య 31 కి చేరింది. ఈ మరణాలపై విచారణ జరిపేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం త్రిసభ్య కమిటీని వేసింది. మంగళవారం మధ్యాహ్నానికి ఈ కమిటీ తమ నివేదిక ను ప్రభుత్వానికి సమర్పించనుంది. ఈ అంశంపై విపక్షాలు మహారాష్ట్ర సర్కారు తీరును తప్పు పట్టాయి. మరణాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. మరోవైపు రోగుల్లో కొందరు పాముకాటు కారణంగా ప్రాణాలు కోల్పోయినట్టు ఆస్పత్రి డీన్ శంకర్రావు చవాన్ తెలిపారు. పలువురు సిబ్బందిని బదిలీ చేయడంతో రోగులకు సేవలందించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు చెప్పారు. అలాగే మందుల కొరతతో రోగులు మరణించినట్టు వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. చాలా మంది రోగులు దూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తారని, దీనికి తోడు వైద్యం అందడంలో జాప్యం ఫలితంగా చికిత్సకు స్పందించే పరిస్థితి దాటిపోవడంతో మరికొంతమంది చనిపోయారని తెలిపారు. సోమవారం మృతి చెందిన 12 మంది శిశువుల్లో కొందరు వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల నుంచి వచ్చిన వారున్నారు. మిగిలిన వారు పలు కారణాలతో మరణించారని మహారాష్ట్ర వైద్య విద్య పరిశోధన విభాగం సంచాలకుడు దిలీప్ మైశేఖర్ వెల్లడించారు.

## నేపాల్లో తీవ్ర భూకంపం

ఖాట్మండు/న్యూఢిల్లీ, అక్టోబర్ 3: నేపాల్లో మంగళవారం గంట వ్యవధిలో నాలుగు సార్లు తీవ్రస్థాయిలో భూమి కంపించింది. దీని ప్రభావం ఢిల్లీ సహా ఉత్తర భారతంలో కూడా కనిపించింది. మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఢిల్లీఎన్సిఆర్ పరిసర ప్రాంతాల్లో కొద్ది సేపు భూమి బలంగా కంపించింది. ప్రకంపనలు రావడంతో జనం తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.ఇళ్లు, కార్యాలయాలనుంచి బయటికి పరుగులు తీశారు. ఉత్తర భారతంలోని పలు ప్రాంతాల్లో కూడా ఈ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఉత్తరప్రదేశ్లోని లక్నో, హాపూర్, అమ్రోహా, ఉత్తరాఖండ్లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. నేపాల్లో మధ్యాహ్నం 2.40 గంటల సమయంలో తొలిసారి భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ గుర్తించింది. దాని తీవ్ర 5.3గా ఉన్నట్లు, భూమిలోపలపది కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉన్నట్లు ఎన్సిఎస్ గుర్తించింది. ఇది గుర్తించిన అరగంట లోపే 3.06 గంటలకు 6.3 తీవ్రతతో మరోసారి భూమి కంపించింది. ఇది భూమికి ఐదు కిలోమీటర్ల లోతులో కేంద్రీకృతమై ఉన్నట్లు ఎన్సిఎస్ గుర్తించింది.దీని కేంద్రం బఝుంగ్ జిల్లాలో ఉన్నట్లు గుర్తించింది. ఆ తర్వాత 3.13 గంటలు, 3.45గంటలు, 4.28 గంటలకు మరో మూడు సార్లు స్వల్పంగా భూమి కంపించింది. ఈ భూకంపం కారణంగా ఒక విద్యార్థి సహా ఇద్దరు గాయపడగా, పలు ఇళ్లు దెబ్బతిన్నట్లు ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. విద్యార్థి భయంతో రెండతస్తుల భవనంపైనుంచి దూకడంతో గాయపడినట్లు అధికార వర్గాలు తెలిపాయి. బఝుంగ్లో జిల్లా పోలీసు కార్యాలయ భవనంతో పాటుగా పలు భవనాలకు పగుళ్లు వచ్చాయి. ఖాట్మండుతో పాటుగా అచమ్, దోతి, బజుర, బైతడి జిల్లాల్లో భూకంప ప్రభావం కనిపించింది. నేపాల్లో రెండోసారి భూకంపం సంభవించిన తర్వాత ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ప్రకంపనటు చోటు చేసుకున్నాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ఇళ్లు, ఆఫీసుల్లో లైట్లు, ఫ్యాన్లు ఊగిపోయాయి. దీంతో ప్రజలు భయాందోళనలతో బైటికి పరుగులు తీశారు.ఈ ప్రకంపనలపై ఢిల్లీ పోలీసులు సోషల్ మీడియాలో స్పందించారు. ప్రజలెవరూ భయపడవద్దని, సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు.



# స్టైలిష్ లుక్‌లో ధోనీ భాయ్..



న్యూఢిల్లీ: టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ న్యూలుక్ అభిమానులను వీపరితంగా ఆకట్టుకుంటోంది. కుర్ర హీరోను తలపిస్తున్న ధోనీ ఆహార్యానికి అందరూ ఫిదా అవుతున్నారు. ఐపీఎల్ 2023 సీజన్ సంద ర్భంగా మోకాలి గాయంతో ఇబ్బంది పడిన ధోనీ.. టోర్నీ ముగిసిన వెంటనే ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. అనంతరం కొన్నాళ్లు విశ్రాంతి తీసుకున్న మహీ.. కుటుంబంతో కలిసి విదేశాల్లో పర్యటించాడు. యూఎస్ ఓపెన్ 2023 టోర్నీ మ్యాచ్లకు హాజర య్యాడు. ఈ సమయంలో గుబురు గడ్డంతో కనిపించిన ధోనీ.. ఆ తర్వాత పిలకతో దర్శనమిచ్చాడు. తాజాగా లూజ్ హెయిర్తో బ్లాక్ స్పెడ్స్ పెట్టుకుని అచ్చం కుర్ర హీరోలా ఫోజుచ్చి అందర్నీ షాక్‌కు గురి చేశాడు. ఈ ఫొటోలో ధోనీ లవర్ బాయ్లా ఉన్నాడు. ప్రస్తుతం ఈ పిక్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. ఫ్యాన్స్ పలు రకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. సడెన్‌గా చూస్తే టాలీవుడ్ సూపర్‌స్టార్ ప్రిన్స్ మహేశ్ బాబులా ఉన్నావని కొందరు అంటే.. హాలీవుడ్ హీరోలా ఉన్నావని మరికొందరు అభిప్రాయ పడ్డారు. 43 ఏళ్ల వయసులో కూడా ఇంత హ్యాండ్సమ్‌గా ఉన్నావ్.. ఏం తింటున్నావ్ సామీ.. అంటూ ప్రశ్నించారు. అమ్మాయిలు అయితే ధోనీ న్యూ లుక్‌కు పడి చచ్చిపోతున్నారు. మూడేళ్ల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ.. కేవలం ఐపీఎల్లో మాత్రమే కొనసాగుతు న్నాడు. ఐపీఎల్ 2023 సీజన్లో సారథిగా చెన్నైని మరోసారి ఛాంపియన్‌గా నిలబెట్టాడు. ఐపీఎల్‌కు కూడా వీడ్కోలు పలుకుతాడని ప్రచారం జరిగినా.. మరో సీజన్ ఆడుతానని ధోనీ స్పష్టం చేశాడు. ఐపీఎల్ 2024 సీజన్లో మరోసారి ధోనీ అభిమానులను అలరించే అవకాశం ఉంది. ధోనీ సారథ్యంలో టీమిండియా 2007 టీ20 ప్రపంచకప్తో పాటు 2011 వన్డే ప్రపంచకప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచింది. అప్పటి నుంచి మళ్లీ భారత్ ఒక్క ఐసీసీ టైటిల్ కూడా అందుకోలేక పోయింది. అక్టోబర్ 5 నుంచి 2023 వన్డే ప్రపంచకప్ ప్రారంభం కానుండగా.. రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా హాట్ ఫేవరేట్గా బరిలోకి దిగుతోంది. 12 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై మెగా టోర్నీ జరుగుతుండటంతో టీమిండియా విజయం సాధిస్తుందని ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ధోనీ వారసుడిగా రోహిత్ విశ్వకప్ అందుకుంటాడని అభి ప్రాయపడుతున్నారు.

## ఆసియా క్రీడల్లో చరిత్ర సృష్టించిన పారుల్..

### 5 కి.మీ పరుగు పందెంలో గోల్డ్ మెడల్





చైనా వేదికగా జరుగుతున్న 19వ ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ పారుల్ చౌదరి చరిత్ర సృష్టించింది. మంగళవారం సాయంత్రం జరిగిన 5000 మీటర్ల పరుగును కేవలం 15 నిమిషాల 14.75 సెకన్లలో పూర్తి చేయడం ద్వారా అగ్ర స్థానంలో నిలిచి బంగారు పతకం గెలుచుకుంది. దాంతో ఆసియాడ్లో ఐదు కిలోమీటర్ల రేసులో గోల్డ్ మెడల్ సాధించిన తొలి భారత మహిళగా 28 ఏళ్ల పారుల్ రికార్డుల్లోకి ఎక్కింది. జపాన్‌కు చెందిన హిరోనికా రిరికా 15 నిమిషాల 15.34 సెకన్ల టైమింగ్‌తో రేసును పూర్తి చేసి రెండో స్థానంలో నిలిచి రజతం దక్కించుకుంది. కజకిస్థాన్ అథ్లెట్ కిప్కిరుయ్ కరోలిన్ చెప్కోయిచ్ 15 నిమిషాల 23.12 సెకన్ల టైమింగ్‌తో రేసును పూర్తి చేసి మూడో స్థానంలో నిలువడం ద్వారా కాంస్యం నెగ్గింది. కాగా, పారుల్ చౌదరికి ఈ ఆసియాడ్లో ఇది రెండో పతకం. సోమవారం జరిగిన 3000 మీటర్ల స్టీపుల్ చేజ్‌లో కూడా పారుల్ చౌదరి రెండో స్థానంలో నిలిచి రజత పతకం గెలుచుకుంది. ఐదు కిలోమీటర్ల పరుగులో పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. పారుల్ నెగ్గిన పసిడితో కలిసి ఈ ఆసియా క్రీడల్లో భారత్ గెలిచిన గోల్ మెడల్స్ సంఖ్య 14కు చేరింది. మొత్తం పతకాల సంఖ్య 60 దాటింది.

## నెదర్లాండ్‌తో ఇండియా వార్మప్ మ్యాచ్ రద్దు

తిరువనంతపురం: వన్డే వరల్డ్‌కప్ కోసం ఇవాళ జరగాల్సిన ఇండియా వర్సెస్ నెదర్లాండ్స్ వార్మప్ మ్యాచ్ రద్దు అయ్యింది. వర్షం కారణంగా ఆ మ్యాచ్న రద్దు చేశారు. కేరళలోని తిరువనంత పురంలో ఏకధాటిగా వర్షం పడడంతో మ్యాచ్న మొదలుపెట్టలేకపోయారు. సాయంత్రం నాలుగు గంటలకు పిచ్న పరిశీలించిన తర్వాత మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. గ్రీన్‌ఫీల్ ఇంటర్నేషనల్ స్టేడియం చిత్తడిగా మారింది. సూపర్ సోపర్లకు పనిపెట్టినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది అడపాదడపా జల్లులు పడడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. వార్మప్ స్టేజ్‌లో ఇండియాకు బ్యాడ్ లక్ మిగిలింది. గౌహతిలో ఇంగ్లాండ్‌తో జరగాల్సిన వార్మప్ మ్యాచ్ కూడా వర్షం వల్ల రద్దు అయిన విషయం తెలిసిందే. దీంతో ఎటువంటి ప్రాక్టీసు మ్యాచ్ లేకుండానే ఇండియా వరల్డ్‌కప్ మ్యాచ్ ఆడనున్నది.

## మహిళల బాక్సింగ్ 75 కేజీల ఫైనల్‌లోకి లవ్లీనా..

### పారిస్ ఒలింపిక్స్ బెర్త్ ఖాయం



చైనాలో జరుగుతున్న ఆసియా క్రీడల బాక్సింగ్ విభాగంలో భారత్‌కు ఇప్పటికే రెండు పతకాలు దక్కగా మరో పతకం ఖాయమైంది. మహిళల 75 కేజీల విభాగంలో ఇండియన్ బాక్సర్ లవ్లీనా బొర్గొహైన్ ఫైనల్లో అడుపెట్టింది. ఆసియా క్రీడల్లో ఫైనల్‌కు చేరడం ద్వారా ఆమె 2024లో జరుగనున్న పారిస్ ఒలింపిక్స్ బెర్తును కూడా ఖాయం చేసుకున్నట్లయ్యింది. బాక్సింగ్లో ఒలింపిక్స్ పతక విజేత, ప్రపంచ చాంపియన్ అయిన లవ్లీనా మంగళవారం జరిగిన సెమీ ఫైనల్లో థాయ్లాండ్ బాక్సర్ బాయ్సన్ మనీకోన్ విజయం సాధించి బుధవారం జరగనున్న ఫైనల్సుకు చేరింది. ఇక 19 ఏళ్ల ప్రీతి పవార్ కూడా జరిగిన 54 కేజీల బాక్సింగ్ సెమీస్లో ఓడి కాంస్యం అందుకుంది. సెమీస్‌కు చేరడం ద్వారా పారిస్ ఒలింపిక్స్ బెర్తును కూడా ఖాయం చేసుకుంది.

## పూజా హెగ్డేతో విభేదాలు.. అసలు వాస్తవం ఇదే..!

సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకుడు త్రివిక్రమ్‌ల క్రేజీ ప్రాజెక్ట్ 'గుంటూరు కారం'. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలు. ఐతే ఈ చిత్రంలో మొదట హీరోయిన్‌గా పూజా హెగ్డేని తీసుకున్నారు. కానీ ఏవో కారణాల వలన ఆమె ప్రాజెక్ట్ నుంచి బయటికివచ్చారు. పూజాకి చిత్ర యూనిట్ మధ్య ఏవో విబేదాలు వచ్చాయని, అందుకే ఆమెని తప్పించారని కొన్ని రూమర్స్ వినిపించాయి. ఐతే ఇప్పుడీ విషయంలో పూర్తిగా క్లారిటీ ఇచ్చారు నిర్మాత నాగవంశీ. ''మొదట ఈ చిత్రాన్ని ఆగస్టులో విడుదల చేద్దామని అనుకున్నాం. తర్వాత 2024 పండక్కి మార్చాం. దీంతో మాకు మరింత సమయం దొరికింది. తొందర లేకుండా నెమ్మదిగా షూటింగ్ చేయాలనుకున్నాం. ఐతే అదే సమ యంలో పూజా హెగ్డే మరో హిందీ మూవీలో నటించాల్సి వచ్చింది. డేట్స్ అడ్జెస్ట్ కాకపోవడంతో ఆమెను రీప్లేస్ చేశాం. అంతేగానీ ఇందులో ఎలాంటి సమస్యలు లేవు అని చెప్పుకొచ్చారు నాగవంశీ. ఇదే సమయంలో గుంటూ రు కారం రిలీజ్ డేట్‌పై కూడా క్లారిటీ ఇచ్చారు. సంక్రాంతికి పక్కా ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం. అందులో ఎలాంటి సందేహం లేదు' అన్నారు. అతడు', 'ఖలేజా' తర్వాత మహేశ్ బాబు- త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు వున్నాయి.




## కొత్త ఫ్రెండ్‌తో రామ్‌చరణ్ స్టిల్



మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన కొత్త హార్స్ బ్లేజ్‌తో సందడి చేస్తున్నాడు. స్టార్ హీరో తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్లో కొత్త చిత్రాన్ని పోస్ట్ చేసి, బ్లేజ్, నా కొత్త ఫ్రెండ్ అని క్యాప్షన్ ఇచ్చాడు. చరణ్‌కి గుర్రాల పట్ల ఉన్న ప్రేమ అందరికీ తెలిసిందే. హీరో షేర్ చేసిన కొత్త చిత్రంతో అభిమానులు చాలా సంతోషంగా ఉన్నారు. రామ్ చరణ్ చాలా చిత్రాలలో కనీసం ఒక గుర్రపు స్వారీ సీక్వెన్స్ అయినా ఉంటుంది. చరణ్ ఖచ్చితంగా తెలుగు పరిశ్రమలో అత్యుత్తమ గుర్రపు స్వారీ చేసేవారిలో ఒకరు. ప్రస్తుతం రామ్ చరణ్, శంకర్ దర్శకత్వం వహిస్తున్న పొలిటికల్ యాక్షన్ డ్రామా గేమ్ ఛేంజర్లో నెక్స్ట్ కనిపించనున్నారు. శంకర్ ఓ తెలుగు హీరోతో సినిమా చేయడం ఇదే తొలిసారి. ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

మనం సినిమా




## తలైవర్ 170లో రానా దగ్గుబాటి!

సూపర్ స్టార్ రజనీకాంత్ ఇటీవల రిలీజైన జైలర్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ సాధించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద 600 కోట్ల రూపాయలకి పైగా వసూళ్లు రాబట్టి, సెన్సేషన్ క్రియేట్ చేయడం జరిగింది. ఇప్పుడు అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం తలైవర్ 170. టీజే జ్ఞానవేల్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఇండస్ట్రీలో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. ఇప్పటికే రితికా సింగ్, దుషారా విజయన్, మంజు వారియర్‌ను మేకర్స్ సెలెక్ట్ చేసుకున్నారు. అయితే ఈ సినిమాలో రానా దగ్గుపాటి కూడా కీలక పాత్రలో నటించనున్నారు అంటూ వార్తలు వచ్చాయి. అయితే నేడు అదే విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. రానా దగ్గుబాటి ఇందులో నటిస్తున్నట్లు పేర్కొన్నారు. అనిరుద్ రవి చందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ పతాకంపై భారీగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.